A - 200385

Vol. V

9th September, 1985
Monday
18 Bhadra, 1907 S.E.

Book. 1

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Point of Information : re : Boycot of Press on their Demands. | .... 1 |
| 2. | Oral Answers To Questions. | .... 4 |
| 3. | Short Notice Questions And Answers. | .... 26 |
| 4. | Previlige Motion against Sub-Inspector and Circle-Inspector of Police, Banaganapalli - given notice of by Sri K. Rambhoopal Reddy, M.L.A. (Referred to Privileges Committee). | .... 36 |
| 5. | Notice of Adjournment motion given notice of by Dr.Y. S. Rajasekhara Reddy and other M.L.As., (disallowed). | .... 36 |
| 6. | Ruling from the Chair. | .... 44 |
| 7. | Business of the House. | .... 46 |
| 8. | Calling Attention Matters : | |
| | re : Irregularities committed by the Principal, S. S. & N. College, Narasaraopet. | .... 47 |
| | re : Establishment of Filaria Control Units in Guntur and Srikakulam Districts | .... 57 |

[Continued on 3rd Cover]

Printed at Haranath Printing Works, for N.P.A., Nellore.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Nineteenth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday the 9th September, 1985

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

## POINT OF INFORMATION

### Re : Boycot of Press on their Demands

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :— అధ్యక్షా, యిక్కడ ప్రెస్ గ్యాలరీ ఖాళీగా వుంది. ప్రెస్ వారు బాయ్కాట్ చేసినారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— ప్రెస్‌వారు బాయ్‌కాట్ చేసినారు. వారికి కొన్ని సమస్యలు వున్నాయి. వారు సభ బాయ్‌కాట్ చేస్తామని నోటీసు కూడా యిచ్చి వున్నారు. దానిని గురించి ట్రైపార్టయిట్ కమిటీ ఒకటి ఫారమ్ చేయాలని చెప్పినారు. అదే విధంగా వారికి హౌస్ సైట్స్; బస్ పాసెస్ యిస్తామని ముఖ్య మంత్రిగారు చెప్పినాకాని వారికి యివ్వలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇప్పుడు వర్కింగ్ జర్నలిస్టులు 10 డిమాండ్స్‌తో ప్రభుత్వం ముందుకు వచ్చినారు. ఈ 10 డిమాండ్స్‌లో 8 డిమాండ్స్ మన స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించినవి. ఈ 8 లో 6 డిమాండ్స్ మన గవర్నమెంట్ గవర్నర్ ముందే అంగీకరించింది. ఈ అంగీకరించిన యీ డిమాండ్స్‌ను యింత వరకు అమలు జరపలేదు. అందులో పాలేకర్ అవార్డ్‌ను అమలు జరపాలని, తర్వాత సెటింగ్ ఆఫ్ పర్మనెంట్ కమిటీ విత్ ది రిప్రజంటేటివ్. .

మిస్టర్ స్పీకర్ :— ఓంకార్‌గారూ, క్వశ్చన్ అవర్ తర్వాత....

శ్రీ ఎం. ఓంకార్ :— ఇక్కడ పత్రికా విలేఖరులు లేకపోతే మనము యేమి చేస్తాము. ఇది తీవ్రమైన సమస్య.

---

*An asterisk before the name indicates confirmation by the member.

Mr Speaker — After question hour please I will not allow any thing in the question hour

(ఇంటరప్షన్స్)

శ్రీ [illegible] రెడ్డి (నగరి) — ప్రెస్ [illegible] ఉంది

శ్రీ ఎం ఓంకార్ — ఈ క్వశ్చన్ అవర్ వారు లేకుండా ప్రారంభించింది లాభం లేదు ఆ సమస్యలను [illegible] వారిని [illegible] నా పార్టీ తరఫున తెలుపుకుంటూ యీ క్వశ్చన్ అవర్‌ను వాకౌట్ చేస్తున్నాము

(వాకౌట్ చేసినారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి — ప్రెస్ వారి [illegible] ఉంది

శ్రీ ఎన్ రాఘవరెడ్డి ([illegible]) — [illegible] మంత్రిగారి చేత స్టేట్‌మెంట్ యిప్పించండి.

(INTERRUPTIONS)

Mr Speaker — I will not allow any thing in the Question Hour. Please sit down క్వశ్చన్ అవర్‌లో ఇవ్వను కాదు.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వనివ్వండి. వారు సమస్యలు పరిష్కరిస్తామని అంటే వారు వస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— పత్రికల వారికి స్వేచ్ఛ లేకుండా యెట్లా?

మిస్టర్ స్పీకర్ :— నేను చెప్పేది వినండి. యేంగ్జైటీ అందరికీ వుంది. ప్రెస్ వారు లేరని నాకు తెలుసు మీకు తెలుసు నేను చెబుతాను అందరూ కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. వెంకటరామ జోగయ్య (నరసాపూర్) :— ఇక్కడ ప్రెస్‌వారు లేకుండా యీ హౌస్ నడపడం అంత బాగుండదు. ప్రెస్ వారు బాయికాట్ చేసినారు. కనుక ముఖ్యమంత్రిగారు యీ విషయం ఆలోచించి వారి రిప్రజంటేటివ్స్ ఎవరైనా వుంటే వారితో మాట్లాడితే బాగుంటుందేమో, దానిని గురించి ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు) — ఇదివరకే యీ ప్రెస్ వారి సంక్షేమం విషయం వారు నన్ను ఆహ్వానించిన మీదట, నేను ఆ సమావేశానికి వెళ్ళి

నష్టపు వారి సంక్షేమ కార్యక్రమాలు, పెన్షన్ వగైరాలు, యింకా యేమైనా బాధపడు తున్నటువంటి జర్నలిస్టులకు సహాయం చేసుకుంటే, అవన్నీ వారు యేర్పాటు చేసుకోవ డానికి యీ నాడు ప్రభుత్వం రూ. 2 లక్షలు నిధిని యేర్పాటు చేస్తుందని అది ఫిక్సెడ్ డిపాజిట్‌లో పెట్టుకుని దాని మీద వచ్చే వడ్డీ మీరు ఉపయోగించుకోవచ్చునని నేను మనవి చేయడం జరిగింది. రెండవది, బస్ పాస్ విషయంలో జర్నలిస్టులు, వారు యిప్పుడున్న ప్రస్తుత పరిస్థితులలో డిస్ట్రిక్టులో వెళ్ళడానికి మాత్రమే వీలు వుంది. వారు రాష్ట్ర వ్యాప్తంగా యిమ్మన్నారు దాని విషయంలో కూడా యేమి అభ్యంతరం లేదని చెబుతున్నాను. ఈ రెండు విషయాలలో ప్రభుత్వం పూర్తి అంగీకారం వ్యక్తం చేస్తున్నది. ఇక మిగిలిన పాలేకర్ అవార్డు విషయం పరిశీలించి చెప్పాలి. కాని ఈ నాడు దానిని వెంటనే చెప్పడానికి తగిన వ్యవధి లేకపోవడం వల్ల ఆ విషయం పరిశీ లిస్తామని ప్రభుత్వ పరంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :— ప్రెస్ వారు మొత్తం బాయ్ కాట్ చేసినారు. వారి డిమాండ్స్ ప్రజలకు తెలియాలి కదా.

మిస్టర్ స్పీకర్ :— ప్రెస్ వారి డిమాండ్స్ అండర్‌మైన్ చేయడం లేదు. వారికి మంచి చేకూర్చాలంటే దానికి కూడా ఒక పద్ధతి వుంది. మనము క్వశ్చన్ అవర్ పాడుచేయకూడదు

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :— వారందరూ బాయ్‌కాట్ చేసినారు. కాబట్టి యిక్కడ మనము యేమి మాట్లాడినా ప్రజలకు తెలిసే అవకాశం లేదు.

Mr. Speaker :— We are not going to Boycot.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :— ముఖ్యమంత్రిగారు వారి డిమాండ్స్ పరిశీ లించబోతున్నారు. వారిని పిలిచి యీ రాష్ట్ర ప్రభుత్వం వల్ల జరిగే పనులు చేస్తామని, కనీసం వారిని పాల్గొనేటట్లు చేయమనండి. ఆ రకంగా మన సభకు యెక్కువ వుప యోగకరంగా చేయమనండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— పాలేకర్ అవార్డులోని ప్రతి విష యం ముఖ్యమంత్రి ముందుకు వచ్చింది. జర్నలిస్టుల సమస్యల గురించి త్రైపార్టయిట్ కమిటీని యెప్పుడు ఏర్పాటు చేస్తారు? దానిని గురించి తప్పకుండా ఆలోచిస్తారా? వారి సమస్యల గురించి ఒక సమావేశం కూడా యేర్పాటు చేయవలసి వుంటుంది. ఆ విధంగా చేస్తామని చెప్పాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— నాకు వారు వ్యక్తిగతంగా యీ విధంగా డిమాండ్స్ వున్నాయని చెప్పడం జరగలేదని మనవి చేస్తున్నాను. నాకు వారు ముందుగా

తెలిపి వుంటే యింతవరకు వచ్చేది కాదు. నిన్న వారు ప్రొసెషన్‌గా వస్తారని, ముఖ్య మంత్రికి విజ్ఞాపన పత్రం యిస్తారని అనుకున్నాను. ఏ విధంగా వారు రావుందా వుంటారని నాకు తెలియదు. నాకు వారు ముందు చెప్పలేదని మనవిచేస్తూ యీ సభలో చేసినటువంటి నా నిర్ణయాల ప్రకారంగా వాటిని అమలుచేయడం జరుగుతుంది. మిగిలిన పాలేకర్ అవార్డు విషయంలో యెంతవరకు అమలు జరిగాయి, యెంతవరకు అమలు జరుపలేదో దాని విషయం పూర్తిగా పరిశీలించి ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Sri Mohd. Jani (Guntur-I) :— Postpone the Question Hour, Sir, atleast

Mr. Speaker :— No. I am not postponing.

Sri Mohd. Jani :— You have to postpone the entire business.

Mr. Speaker :— No. I do not allow you to speak. Please resume your seat.

Sri Mohd. Jani :— There is nobody in the Press. You have to postpone.

Mr. Speaker :— I do not allow you to speak. I do not allow anybody to speak about this in the Question Hour.

(INTERRUPTIONS)

Sri Mohd. Jani :— As a protest, I am staging a walk out.

(Sri Mohd. Jani staged a walk out)

Sri A. Narendra (Himayath Nagar) :— Please postpone, Sir.

Mr. Speaker :— No. I am not going to postpone the business.

(INTERRUPTIONS)

## ORAL ANSWERS TO QUESTIONS

### Economy Committee.

181—

*1077—Q.— Sri Md. Rajab Ali (Sujatha Nagar) :— Will the Minister for Finance and Power be pleased to state :

(a) Whether the Government have appointed an 'Economy Committee' under the Chairmanship of Sri T.L. Sankar : and

(b) If so, the terms of reference of the Committee?

ఆర్థిక శాఖ, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి : శ్రీ పి. మహేంద్రనాథ్:—

ఎ) లేదండి.

బి) ఉత్పన్నం కాదండి.

## Special Schemes For Dairy Industry

182—

*759—Q.— Sri R. Chenga Reddy :— Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) Whether the Government have prepared special schemes for the development of Dairy Industry in the State :

(b) If so, the details of the said scheme : and

(c) Whether the Government have represented to the Chairman, National Dairy Development Board and Indian Dairy Development Corporation for assistance?

వ్యవసాయ, పశుసంపద్ధ శాఖామాద్యులు తరఫున చిన్నతరహా పరిశ్రమల మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

ఎ) అవునండి, ఆనంద్‌లో అమలుజరుగుతున్న పద్ధతిలోనే మన రాష్ట్రంలో కూడా పాడి పరిశ్రమాభివృద్ధి కోసం పాలవెల్లువ-2 కార్యక్రమాన్ని అమలు చేయాలని 1980 డిసెంబరులో సూత్ర ప్రాయంగా నిర్ణయించడం జరిగింది.

బి) సహకార పద్ధతిలో పాడి పరిశ్రమాభివృద్ధి కోసం ఉద్దేశించిన ఈ పాల వెల్లువ-2 కార్యక్రమాన్ని అమలు చేయడానికి గాను గ్రామ స్థాయిలో ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు, జిల్లా స్థాయిలో సహకార యూనియన్‌లను, రాష్ట్ర స్థాయిలో సమాఖ్యను యేర్పాటు చేసే పథకాలను తయారు చేయడం జరిగింది. ఆ పథకం ముఖ్యోద్దేశాలు :—

1. పాడి సహకార సంఘాల ద్వారా పాల సేకరణ చేయడం.

2. గ్రామాలలో పాల ఉత్పత్తిని పెంపొందింప జేయడానికి అవసరమైన పశు ఆరోగ్య రక్షణ, కృత్రిమ గర్భోత్పత్తి, పశు గ్రాసం పెంపుదల మొదలైన సాంకేతిక సదుపాయాలను యేర్పాటు చేయడం.

3. రాష్ట్రంలో ఎక్కువ పరిమాణంలో పాలను ప్రాసెస్ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం.

శ్రీ యం. బాగారెడ్డి :— సభ్యులు నర్సిరెడ్డిగారు చెప్పినట్లు-తెలంగాణాలో గత రెండున్నర సంవత్సరాలుగా రెండు చిల్లింగు సెంటర్లు క్లోజు చేశారు. వాటికి సుమారు, నాలుగు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఐడియల్‌గా వున్నాయి. పైగా ట్రైబుల్స్ ఎక్కువగా వున్నటువంటి ఏరియాలలో ఈ చిల్లింగు సెంటర్సు మూసివేయడం వలన వారి పాలు కొనేవారు లేక ట్రైబుల్స్‌కు ఎక్కువగా నష్టము జరుగుతున్నది. ఈ విధంగా అవి మూసి పెట్టి ఉంచడం వలన వారికి అన్యాయం చేసినట్లు అవుతుంది. రెండవది, కమిటి వారు స్టడి చేశారు, బాగా తెలుసు. మన రాష్ట్రములో డెయిరీ డెవలప్‌మెంట్ చేయటానికి చాలా అవకాశాలున్నాయి. సంబంధించిన మంత్రిగారు మహారాష్ట్రకు గాని, గుజరాతుకు గాని పోయి, అక్కడున్న పద్ధతులను స్టడి చేసి, ఇంప్లిమెంట్ చేస్తే, కన్స్యూమర్‌కు ధర తగ్గుతుంది, ప్రొడ్యూసర్ ఎక్కువ ధరకు అమ్మటానికి వీలుంటుంది. ఈ రాష్ట్రములో ఎవరయినా గేదెలు గాని, బర్రెలు గాని, ఆవులు గానీ పెట్టుకొని, వారు పాల ఉత్పత్తి చేయాలంటే అన్‌రెమ్యునరేటివ్‌గా ఈ ప్రొఫెషన్ తయారైంది. ఇది ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సంబంధిత మంత్రిగారు విదేశాల నుండి వచ్చిన తరువాత, అవసరమయితే కావలసిన సాంకేతిక పరిజ్ఞానం వున్న వ్యక్తులతో, రైతులను సమీకరించి, వారిని మహారాష్ట్రకు గాని, గుజరాతుకు గాని పంపడానికి, మనకున్న పరిశ్రమలను, సంస్థలను పటిష్టవంతంగా పని చేయటానికి, మనం నేర్చుకోవలసింది, చేర్చుకోవలసింది వుంటే, ఏ విధమైన ఆక్షేపణ లేదు. తెలంగాణా ప్రాంతంలో, మరికొన్ని ప్రాంతాలలో మూత వేయబడిన వాటిని గురించి చదివారు. కొన్నిటిని ఈపాటికే ప్రారంభించాము. కొన్ని అన్‌ఎకనామికల్ యూనిట్స్‌గా వున్నాయి. అలాంటివి ప్రారంభించాలంటే కొంచెము నష్టంతో పాటు కొంత సమస్య. దాన్ని కూడా ప్రభుత్వము పరిశీలన చేస్తుంది.

శ్రీ నర్సిరెడ్డి :— ఖర్చు పెట్టారు, ఇన్వెస్ట్‌మెంట్ వుంది. అక్కడ రైతులకు, కార్పొరేషన్‌కు లాభం లేదు. ఎపుడు తెరుస్తారు నెలలోనా? రెండు నెలల్లోనా? మూడు నెలల్లోనా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అన్‌ఎకనామికల్ యూనిట్స్ కొన్ని వున్నాయి. వాటిని భర్తీ చేయటానికి వయబుల్ యూనిట్స్‌గా డిక్లేర్ చేయటానికి అవకాశముందో లేదో సాంకేతికంగా ఆలోచన చేసి, వీలుంటే సాధ్యమైనంత త్వరలో తెరుస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఫీడ్ మిక్సింగ్ ప్లాంటులో, చిల్లింగ్ ప్లాంటులో కావలసినంత దుర్వినియోగం జరుగుచున్నది. దానివల్లనే నష్టము వస్తున్నది. ఇది అన్‌ఎకనామికల్, అని చెప్పి, పాల ఉత్పత్తిని ఆపుచేస్తే ఎట్లా? ఈ దుర్వినియోగాన్ని ఎఫెక్టివ్‌గా అరికట్టితే అన్‌ఎకనామిక్ ప్రశ్న రానే రాదు. ప్రజల నుండి కొన్నదానికి

వీరు మధ్యలో కొంకా తక్కువ ఫ్యాట్ చూపి, ఇటు కార్పొరేషన్‌కు, అటు ప్రజలను మోసము చేస్తున్నారు. ఇవి చాలా చోట్ల జరుగుచున్నవి. దీన్ని ఎలా అరికట్టుతారు? భువనగిరిని గురించి నేను వ్రాస్తే ఏమి చర్యలు తీసుకోలేదు. ఎన్నోసారులు నేను సూచనము చేశాను. దాని చర్య తీసుకోలేదు. కారణం ఏమి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అలిగేషన్ వచ్చిన సందర్భంలో విచారణ చేయడం కొరకు, సంబంధిత అధికారులను పంపడం జరుగుచున్నది. నేరం చేశారని ఋజువు అయిన సందర్భంలో శిక్షించడం జరుగుచున్నది. కొన్ని పూర్తి దర్యాప్తులో వున్నాయి. నియువ చేసుకొనే కెపాసిటీ, ట్రాన్స్‌పోర్టు వాటివల్ల ఎంత ఖర్చు చేయాలి, ఎన్ని పాలు వస్తున్నాయి, ఇవన్నీ చూచిన పిమ్మట వయబుల్ అయ్యే సందర్భంలో - ఇదివరకే కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి స్థాపించిన పరిశ్రమలను స్థంభింప జేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. పాల ఉత్పత్తిని పెంచి, కొనుగోలు చేసే విషయంలో మధ్యలో ట్రాన్స్‌పోర్టులో జరిగే అవకతవకలు మున్నగు వాటిని శ్రద్ధాభక్తులతో పరిష్కరించి, మీరు చెప్పిన వాటిని విచారించి, సాధ్యమైనంత వరకు త్వరలో ప్రారంభించడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుచున్నాయి.

శ్రీ కె. అప్పలనాయుడు (పరవాడ) :— అన్ని విధాల వెనుకబడిన విజయనగరం జిల్లాలో పాడి పరిశ్రమ చాలా అవసరమైంది. జిల్లా కేంద్రమైన విజయనగరంలో చిల్లింగ్ సెంటరును ఏర్పాటు చేస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— మొదట జిల్లా వారీ ఎం. ఎల్. ఏ. లతో సమావేశమైనపుడు, కరీంనగరు జిల్లా, జగిత్యాలలో చిల్లింగు ప్లాంటు ఓపెన్ చేయవలసి వుండే, అది మూత బడింది. అదిలాబాదు జిల్లా, లక్సెట్టిపేటలో చిల్లింగు సెంటరు ఓపెన్ చేసివుండె. ఈ రెండింటిని ప్రారంభిస్తారని ఎన్నోసార్లు ప్రామిస్ చేశారు. సంబంధించిన అధికారులు కూడా వ్రాత మూలకంగా ప్రామిస్ చేశారు. సాంకేతిక పరమైన ఎక్విప్‌మెంట్, పరిజ్ఞానం అన్నీ వున్నాయి? ఎందుకు డిలే చేస్తున్నారు? తక్షణమే వాటిని ఓపెన్ చేయటానికి నిర్ణయం చేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సాంకేతికంగా కావలసిన ఎక్విప్‌మెంటు, పాల ఉత్పత్తి, రవాణా సౌకర్యాలు వుండి యేవయినా అవరోధాలు వచ్చివుంటే ఆటువంటి వాటిని సాధ్యమైనంత త్వరలో ప్రారంభిస్తాము. పాల వెల్లువ రెండవ ప్రోగ్రాము క్రింద ఇదివరలో వున్న జిల్లాలు కాకుండా, మిగిలిన జిల్లాలకు కూడా స్టేట్ ప్లాన్ స్కీము క్రింద 1.5 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ ప్రోగ్రాము కవర్ కాని జిల్లాలుంటే, అక్కడ కూడా సహకార సంఘాలను స్థాపించడం - ఒరిజినల్ ప్రోగ్రాం క్రింద ఇప్పటికే 5,041 సహకార సంఘాలను స్థాపించి వుండాలి. 2,700 మాత్రమే స్థాపించాము. మిగిలిన వాటిని స్థాపించి, అన్నిటిని రివైవ్ చేయటానికి కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— వయబుల్, ఎకనామిక్, రెమ్యూనరేటివ్ ఇవన్నీ ఎకనామికల్ టెర్మినాలజీ వాడారు. రామచంద్రారెడ్డిగారు ఇప్పుడే చెప్పారు. వయబుల్, ఎకనామికల్, రెమ్యూనరేటివ్ ఇవన్నీ కావడానికి వేరే కారణాలు కూడా వున్నాయి. ఇది ఒకటే కాదు. డెయిరీ కార్పొరేషన్ బిజినెస్ ఎన్సూర్డ్ కాదు. సర్వీసు మోటో దీనిలో వుంది. దివాలా తీయాలని నేను అనటం లేదు. దుర్వినియోగాన్ని ప్రివెన్ చేసి, బాగుచేసే దానికి బదులుగా, నష్టము వస్తున్నదని 5–6 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము మేము మూస్తాము అంటే సమంజసం కాదు. ఎప్పుడు తెరుస్తారో ఖచ్చితంగా తేదీ చెప్పండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— గ్రామీణ ప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచాలి, సహకార పరిధిలోకి ప్రతి ఒక్కరిని తీసుకొని రావాలి అనే ఉద్దేశముతో మనం చేస్తున్న ఆర్థిక సహాయంలో 30 శాతం గ్రాంటుగా వుంది. ఈ సేవా కార్యక్రమంలో ఆలోచన చేసినపుడు, మొదలు అసలుకే మోసం జరిగిన సందర్భాలలోనే స్థంభింప జేయడం జరుగుచున్నది. వాటిని ఎకనామిక్‌గా గాని, వయబుల్‌గా గాని దృష్టిలో వుంచుకొని, దానికి తోడు సేవా కార్యక్రమాన్ని కూడా దృష్టిలో వుంచుకొని సాధ్యమైనంత త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

## Death of A Person in Police Station

183—

*879— Q.— Sri C. Vittal Reddy (Narasapur) :— Will the Minister for Home be pleased to state :

Whether it is a fact that Sri Pan Anmantu s/o Mallaiah, Andugulapalli was detained illegally in the police station of Ellurti, Medak district on 15-4-85 and was beaten severely with the result that he died on 17-4-85 and if so, the action taken against the persons responsible?

హోం మరియు శాసన నిర్మాణముల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు):- మెదక్ జిల్లాలో 16వ తేదీన తుక్‌నూరు బస్సు స్టాండువద్ద, పరారిలో వున్న హనుమంతు గారిని అరెస్టు చేసిన మాట వాస్తవము. 17వ తేదీ ఉదయం ఆయన పోలీసు స్టేషనులో చనిపోయినట్లు కనుగొని, వెంటనే డాక్టరు దగ్గరకు పంపించడం జరిగింది. అపుడు బహిర్గతంగా గాని, అంతర్గతంగా గాని దెబ్బలు కనబడటం లేదని డాక్టరు చెప్పి, తిరిగి ఫోరెన్‌సిక్ లాబొరేటరీకి, ఇతర డిపార్టుమెంటులకు దాన్ని పరిశీలన కొరకు పంపాము. హనుమంతు ఇతరులు కలిసి అందుగులపల్లిలో 29–3–1985 న అక్కడున్న హరిజనుల గుడిసెలను తగులపెట్టారు. దానిపైన 15 మంది ముద్దాయిలుంటే అందులో ఆరుగురిని అరెస్టు చేయడం, ప్రధాన నిందితుడైన హనుమంతుని గాలిస్తున్నపుడు, ఆయన 16వ తేదీన దొరకడం, వెంటనే హెడ్ కానిస్టేబుల్ రాత్రి 11 గంటలకు పోలీసు స్టేషన్‌కు

తీసుకొని రావడం, అదే రోజు డ్యూటీలో వున్న సెంట్రీ ఉదయం 2-55 గంటలకు అంటే తెల్లవారితే 17వ తేదీన ఆయన బ్రతికి వుండడం, వెంటనే బాలన్న కానిస్టేబుల్ 3 గంటలకు డ్యూటీకి జాయిన్ అయినపుడు ఆయన వున్నారు. కాని ఉదయం 6-30 గంటలకు సెంట్రీ నిద్రనుండి లేపాలని లేపినపుడు, లేవకపోవడంతో ఆయన చనిపోయినట్లు తేలింది. డాక్టర్లు న్యాచురల్ డెత్ అని, ఆవిధంగా చనిపోవడానికి అవకాశముందని చెప్పారు. ఫోరెన్సిక్ లాబొరేటరీ నుండి ఇంకనూ రిపోర్టు రాలేదు. మెదక్ జిల్లా కలెక్టరు ఆర్.డి.ఓ. ద్వారా మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అందుగులపల్లిలో జరిగిన హరిజనుల ఇండ్లు తగులబడిన సందర్భంలో హోం మినిస్టరుగారు దానిపై సమగ్రమైన దర్యాప్తు చేయడం జరుగుతుంది అని అన్నారు. ముద్దాయిని 16వ తేదీన అరెస్టు చేశారని చెప్పారు. ఇది వేరే విధంగా స్టోరీ ఉన్నది. 6-4-1985 నాడు ఈ హనుమంతుతోపాటు, ఇంతో 7, 8 మందిని అరెస్టుచేసి ఎద్దుట్టి పోలీసు స్టేషనులో నిర్బంధించారు. ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వాళ్ళను వెంటనే ఎం.ఎం. కోర్టులో ప్రొడ్యూసు చేశారు. ఇతడు పైసలు ఇవ్వడానికి నిరాకరించి నందుకు 6వ తారీకు నుండి చనిపోయే వరకు 17వ తారీకు వరకు నిర్బంధంలో వుంచిన సంగతి వాస్తవమేనా? ఆయనతోబాటు తీసుకుపోయి పోలీసు స్టేషనులో పెట్టిన వారిని ఎప్పుడు ఎం.ఎం. కోర్టులో ప్రొడ్యూసు చేశారు? వాళ్ళ వివరాలు చెప్పగలుగుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇప్పుడు యీ కేసు మెజిస్టీరియల్ దర్యాప్తులో వుంది. అక్కడ రివెన్యూ డివిజనల్ ఆఫీసరుగారు దర్యాప్తు చేస్తున్నారు. ఆ పరిస్థితిలో కేసు మెరిట్సులోనికి ఇప్పుడు పోవడం అంత సమంజసమని నేను అనుకోను. 9-00 a.m

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— నేను మెరిట్సు లోనికి పోవడంలేదు. ఒక క్లారిఫికేషన్ అనుకోండి. ప్రశ్న అనుకోండి. ఈ హనుమంతుతోబాటు యింకా 7, 8 మందిని 6-4-1985 నాడు పోలీసు స్టేషనులో నిర్బంధించారు. ఈయన లంచము ఈయని పర్యవసానంగా ఈయన ఒక్కడిని వుంచి మిగతావారిని ఎం.ఎం. కోర్టులో ప్రొడ్యూసు చేశారు. వాళ్ళ పేర్లు చెప్పగలరా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 6-4-1985వ తేదీన 8 మందిని అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి పంపించారు, ఆ రోజున హనుమంతుగారు అరెస్టు కాలేదు. కనుక వారిని పంపించలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మేము మొదటినుంచి మొత్తుకుంటున్నది ఏమిటంటే-పోలీసులు అరెస్టు చేసిన వారినందరిని అరెస్టు చేసినట్లుగా చూపించరు. వాళ్ళు డబ్బులు ఇచ్చిన ఆయనిని అరెస్టుచేసి పంపిస్తారు. లేకపోతే వాళ్ళని 10 రోజులు అయినా 15 రోజులు అయినా అక్కడ వుంచుతారు. చచ్చిపోయినవల్లా నేచురల్ డెత్ అనే. అసలు

దానిని పోస్టు మార్టమ్ చేయించారా? చేయిస్తే డాక్టరు సర్టిఫికేట్ ఏమని వుంది. ఎందువల్ల చనిపోయాడు అని వుంది? అనేది ఒకటి. రెండవది ఇప్పుడు మీరు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది అన్నారు. 6వ తేదీనుంచి అతను అరెస్టు అయినట్లుగా చూసిన వాళ్ళ దాఖలాలు వున్నాయి. దయచేసి కనీసం ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసరు చేతనయినా ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 6వ తేదీన 8 మందిని అరెస్టు చేసిన మాట వాస్తవం. పేద హరిజనుల ఇళ్ళను తగలబెట్టిన నేరస్థుల కొరకు తీవ్రంగా గాలిస్తున్న మాట వాస్తవం. ఇది ఏమి సగటు దమ్ము దొంగతనం కాదు పేద హరిజనుల ఇళ్ళు తగలబెట్టిన నేరము. హరిజనుల గుడిశలు తగలబెట్టారు కనుక ఆ హరిజనులు చెప్పినటువంటి నిందితులను 15 మందిని అరెస్టు చేయడం కోసం అక్కడ పోలీసు ఎంక్వయిరీ జరిపిస్తూ వుంది. 6వ తారీఖున 8 మంది దొరికారు. ఆ 8 మందిని జుడీషియల్ కస్టడీకి పంపించాము. అదే విధంగా 16వ తేదీన ఆయన కూడా కుసూరు బస్సు స్టాండు దగ్గర దొరికాడు; రాత్రి 11 గంటలకు. అంతేగాని జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా 6వ తేదీ నుంచి 16వ తేదీ దాకా యీ హనుమంతుగారిని పోలీసు లాకప్‌లో వుంచినటువంటి సమాచారం నా దగ్గర లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పేద హరిజనుల ఇళ్ళను తగులబెట్టిన దాంట్లో ఇతను ముద్దాయి అయితే కావచ్చు, పేద హరిజనుల ఇళ్ళను తగులబెట్టాడు కనుక ఏమైనా చేయవచ్చు అనుకుంటే ఎట్లా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఏమైనా చేయవచ్చు అనుకుంటే ఇంతకుముందు 8 మందిని మేము కస్టడీలోనికి పంపించాము కదా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పోలీసు వారు చేస్తున్నటువంటి హింసలను ముఖ్యంగా మీ దృష్టికి తేవడానికే ఈ ప్రశ్న వేశాము. ఆనాడే అతను అరెస్టు అయినాడు. తప్పనిసరిగా అతనిని హింసలు పెట్టడంవల్ల అతను డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడం వల్ల ఇది జరిగింది. అతను ఆత్మహత్య చేసుకున్నాడో దెబ్బల వల్ల చచ్చిపోయాడో ఎంక్వయిరీలో బయట పడుతుంది. ఎవరో పోలీసులను షీల్డు చేయవలసిన ఉద్దేశం కాదు. నిజంగా అరెస్టయినపుడు అన్ని రోజులు పోలీసు కస్టడీలో ఉంచడానికి కారణం ఏమీ? 16 నాడు అరెస్టు అయితే 17 నాడు చనిపోయాడు అనడం కొంత అనుమానంగా వుంది. 16న బస్ స్టాండులో దొరికినవాడు 17న చనిపోయాడు. అంటే ఆశ్చర్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వం దీనిని వెంటనే ఇంకా ఉన్నతాధికారితో సి.బి.సి.ఐ.డి. ద్వారా అయినా ఎంక్వయిరీ చేయించి నిజానిజాలు బయట పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? హింసలకు గురికావడం వల్ల చనిపోయాడు అని బలమైన అనుమానం వుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేసిన తరువాత ఇవి అన్నీ సమంజసం కావు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— పోలీసు లాకప్‌లో చచ్చిపోయాడా లేదా? పోలీసు లాకప్‌లో చచ్చిపోతే పోలీసువారి దెబ్బలవల్ల చనిపోయాడని, పోస్టు మార్టమ్ రిపోర్టులో ఏమని వుంది? నేచురల్ డెత్ అని వుందా? లేకపోతే ఏమైనా వైలెన్సు అని వుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 17వ తారీకు ఉదయం అక్కడ తాసీల్‌దార్‌గారి ముందు ఆ గ్రామస్థులు ముగ్గురు పెద్దమనుషుల ముందు శవ పంచాయతీ చేయడం జరిగింది. అందులో డాక్టరుగారు చెప్పారు. బహిర్గతంగా గాని అంతర్గతంగా గాని దెబ్బలు లేవు; పోస్టు మార్టమ్‌లో కూడా ఎక్కడా దెబ్బలు లేవు అని డాక్టరుగారు చెప్పారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :— ఆర్.డి.ఓ. ఎంక్వయిరీ జరిగింది. ఆ రిపోర్టు ప్రభుత్వానికి ఏమైనా వచ్చిందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— జరుగుతోంది. ప్రోసెస్‌లో వుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— ఇలాంటి కేసుల పైన రిపోర్టు వచ్చిన వాటి మీద ఏమి చర్యలు తీసుకున్నారు. అలాంటి రిపోర్టులు ఎన్ని పెండింగులో ఉన్నాయి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అది వేరే ప్రశ్న.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— ఆయన ఇంటిలో కూతురుకి,కుమారునికి వివాహం.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— పోస్టు మార్టమ్ రిపోర్టులో హార్టు ఫెయిల్యూర్‌వల్ల చనిపోయాడు అని వుందా? ఏ విధంగా చనిపోయాడు. రిపోర్టు వచ్చిందా? ఒకవేళ రిపోర్టు వస్తే అది సభ ముందుంచుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కెమికల్ ఎగ్జామినేషన్ కోసం పంపాము. అది రావాలి. అది రాగానే సభకు చెబుతాను. ఇప్పటి వరకు డాక్టరుగారు ఇచ్చిన సర్టిఫికేటులో బయటగాని లోపల గాని గాయాలు తగిలినట్టు కనబడడంలేదు అని సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది, స్పష్టంగా. తరువాత కూడా కలెక్టరుగారు, ఎస్.పి. గారు దీనిని కెమికల్ ఎగ్జామినేషనుకి పంపించాలనే నిర్ణయం తీసుకుని పంపించారు. కెమికల్ ఎగ్జామినర్ నుండి ఇంకా రిపోర్టు రాలేదు. అది అందిన వెంటనే నేను సభా సమక్షంలో ఉంచుతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పోలీసు స్టేషనులో విషం ఏమీ తీసుకోలేదు. ఆనేదే కదా కెమికల్ ఎగ్జామినేషన్‌లో ఇచ్చేది. నేచురల్ డెత్ అని డాక్టరు సర్టిఫికేట్ ఇచ్చాడు అని అంటున్నారు. అసలు డాక్టరు ఏమి సర్టిఫికేట్ ఇచ్చాడు? పోయిజన్ తీసుకున్న

చచ్చిపోయాడు అని అంటే అది పోయిజన్ వల్లనా కాదా అనేది ఇస్తారు. పోస్టు మార్టమ్ రిపోర్టు ఏమిటో దయచేసి సభ ముందు పెడతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆయన ఎందుకు చనిపోయాడో తెలియదుగాని చెట్టుకున్నట్లు మాత్రం ఎరిపోలేదు అని ఆయన చెప్పారు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— విషయాలు చాలా తెలుసుకోండి. అసలు ఏమి టంటే ఆయన ఇంటిలో మూడవ కుమారుని వివాహం 12వ తేదీన వుంది. నా దగ్గరికి వారి మిత్రులు వచ్చారు. ఎనిమిది వారిని ఎం.ఎం కోర్టుకు అయినా ప్రొడ్యూసు చేయండి వారు బెయిల్ పైన రిలీజు అవుతారు అని నేను సి.ఐ.కి డి.ఎస్.పి. గారికి దీర్ఘమైన లెటరు వ్రాశాను. నాన్ బెయిలబుల్ సెక్షన్సు వున్నాయి కనుక మేము ఏమీ చేయము అని ఆ డి.ఎస్.పి. గారు సి.ఐ. గారు నాకు టెలిఫోన్ చెప్పడం జరిగింది.

నేను అప్పుడే, 10వ తారీఖు నాడు నా వెహికల్ సెషన్ ఎప్పుడు వుంటుందో, వారు వెంటనే ప్రొడ్యూస్ చేయండని స్వయంగా నేను నా కుమారుని పంపించాను. వారు అంగీకరించారు. 6వ తారీఖు నుండి 17వ తారీఖు దాకా పోలీసు స్టేషన్‌లో నిర్బంధంలో వున్నారు. 17వ తారీఖు నాడు ఆయన మరణించిన సంగతి వాస్తవం. తరువాత సి.ఐ.గారు అందరి దగ్గర విపరీతంగా, రూ. 10 వేలు వసూలు చేశారు. నేను ఆ సందర్భంలో చీఫ్ మినిస్టరుగారికి, హోం మినిస్టరుగారికి సుదీర్ఘమైన లెటర్ వ్రాశాను. ఆ లెటర్సు మీద యిప్పటికైనా ఏమి చర్య తీసుకున్నారు? మీరు ఉన్నతాధి కారులతో, లంచాలు తిన్న సి.ఐ.కి వ్యతిరేకంగా సాక్ష్యం తీసుకొని, వెంటనే ఆయనను అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేసి వెంటనే చర్య తీసుకోవడానికి పూనుకుంటారా?

Mr. Speaker :— There must be serious allegations. Personally, Sri Vittal Reddy knows the facts and when he represented the matter and when he brought the matter to the notice of the higher officials; including sending his son, it seems, no action has been taken. With all this background, it requires some necessary action.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, నేను అదే నోట్ చేసుకుంటున్నాను. ఈ విషయం పైన ఐ.జి. లా అండ్ ఆర్డర్ గారిని వెళ్ళి వెంటనే యిన్‌వెస్టిగేషన్ చేయండని

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, దయచేసి చెప్పాలి. అసలు సమస్య యేమిటంటే నేను 10 వ తారీకు నాడు లెటర్ వ్రాశాను. నా కుమారుని స్వయంగా పంపించాను. వారు డి.ఐ.జి. గారితో.....

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఐ.జి. లా అండ్ ఆర్డర్ గారిని పంపిస్తాను, ఎంక్వయిరీ చేయిస్తాను. రెండవ పోర్షనుకు సంబంధించి న్యాయ విచారణ జరుగు తుంది. ఐ.జి. లా అండ్ ఆర్డర్ గారిని కలిస్తే కొన్ని వివరాలు తెలుస్తాయి. దాని ఆధారంగా కూడా చర్య తీసుకోబడుతుంది.

Short Supply of "Pilorin" Eye Drops

184—

*600—Q.— Sarvasri N. Raghava Reddy, P. Venkatapathy (Sathenapalli) and R. Chenga Reddy :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) Whether the Government are aware that the eye drops "PILORIN" and "PILOKAR" required for curing "GLUCOMA" eye diseease is in short supply : and

(b) If so, the action taken by the Government to procure the said medicine?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి : (డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు) :—

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నేరు రావు లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రశ్నకు సమాధానం లేదు. లేదనేది వాస్తవం కాదు. మందు లేదన్నది.......

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ఈ మందుకు గత మార్చి,ఏప్రిల్, మే, జూన్ మాసాలలో కొరత వున్న మాట వాస్తవం. ప్రస్తుతం కొరత లేదు కనుక లేదని చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది ఆసుపత్రులలో చాలా కీలకమైన మందు. ఆసుపత్రులలో ఒక్కొక్కసారి కళ్ళ మందు వుండదు. గుండెకు సంబంధించిన మందు వుండదు. ఇ.సి.టి. కాగితం వుండదు. ఇవి పెద్ద హాస్పిటల్స్ అనే వుద్దేశ్యంతో ఎక్కడెక్కడ నుండో పేషెంట్స్ వస్తారు. నేను చూశాను. మార్చి, ఏప్రిల్‌లలో ఈ మందు లేదని వ్రాస్తే ఈ ప్రశ్నే లేదని చెబుతున్నారు. ఏ కారణాల వల్ల ఈ మందు అప్పుడు లేదు. అయిపోక ముందే మందు తెప్పించే సాంప్రదాయం ఆసుపత్రులలో లేదా? లేదనే సమస్య ఎందుకు వచ్చింది? మంత్రిగారు సెలవివ్వాలి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, దీనికి సంబంధించిన రా మెటీరియల్ కాస్ట్ పెరగడంవల్ల యింపోర్టు లేనందువల్ల మార్చి నుండి జూన్ వరకు ఈ మందుకు మన రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా కొరత వచ్చింది. తరువాత జూలై నుంచి దేశ వ్యాప్తంగా దొరుకుతోంది. అయితే రా మెటీరియల్ కాస్ట్ పెరగడం వల్ల మందు రేటు పెరిగింది. కేవలం ఈ మందే కాకుండా దీనికి సబ్‌స్టిట్యూట్స్ వున్నాయి. ఇవి లేని సమయంలో సబ్‌స్టిట్యూట్ మందులు మాత్రం దేశం అంతటా అందుబాటులో వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎన్నో అన్నిటికంటే ముఖ్యమైన భాగం మన శరీరంలో. అటువంటి వాటికి మందు రా మెటీరియల్ దొరకనందున మందు ధర పెంచామంటే? ఇది రాష్ట్రంలో వున్న ఎంతో ముఖ్యమైన అవసరానికి వర్తిస్తుంది.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— దేశం మన రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా విదేశాల నుండి రా మెటీరియల్ ఇంపోర్టు చేస్తారు. అయితే యీ మందు లేనప్పుడు రిసర్పైన్ అనీ, ఎమోటిన్ అనీ ఇతర మందులు అందుబాటులో వున్నాయి.

శ్రీ ఎ. వెంకటపతి :— దేశం మొత్తం మీద ఎదుర్కొంటున్న ఇబ్బందిని గురించి చెప్పారు. దేశం సంగతి అడిగితే రాష్ట్రం సంగతి చెప్పారు అని చెప్పి తప్పించుకుంటున్నది. అందువలన ఈ యీ విషయాలలో ప్రత్యేకంగా మందుల ఉత్పత్తిని మొదలుపెట్టవలసిన అవసరం వుందని ప్రభుత్వం గుర్తించాలని మనవి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ఇతర రాష్ట్రంలో దొరికి మన రాష్ట్రంలో దొరకకపోతే, దానికి మన రాష్ట్రంలో కొరత వుందని చెప్పవచ్చు. దేశంలోనే రా మెటీరియల్ యింపోర్టు చేసిన మన రాష్ట్రంలో దొరకడం లేదు అనుకోవడం ...

శ్రీ ఆర్. రంగారెడ్డి :— అధ్యక్షా, ఇంపోర్టు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదా? రాష్ట్ర ప్రభుత్వానిదా? మంత్రిగారు రా మెటీరియల్ ఇంపోర్టు చేసే లైసెన్సు లేక యిబ్బంది యేర్పడిందని చెప్పారు. ఇప్పుడు రా మెటీరియల్ దొరుకుతున్నదని అన్నారు. రా మెటీరియల్ దొరకడంవల్ల రేటు పెరిగిపోతున్నారు. మొత్తం మీద రాష్ట్రంలో చాలా మందికి కంటి జబ్బులు వచ్చి కొంత మందికి కళ్ళు పోవడం జరిగింది. రా మెటీరియల్ ధర పెరగడం వల్ల దాన్ని సబ్సిడైజ్ చేయడానికి ప్రభుత్వం ఏమయినా ఆలోచన చేస్తుందా? ఎందుకంటే యింతకుముందు రేటు కొంత తగ్గితే ఎక్కువ రేటు పెట్టారు. దాన్ని యిప్పుడయినా సబ్సిడైజ్ చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? యే కంపెనీ యెక్కడికి రా మెటీరియల్ తెచ్చి దాన్ని మందుగా తయారుచేసి హాస్పిటల్స్‌కు, మెడికల్ షాపులకు పంపిస్తున్నారు? దయచేసి తెలియ చేయాలి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, రా మెటీరియల్ ధర పెరిగిన కారణంగా రేటు కాంట్రాక్టు ధర పెరిగింది. పెరిగిన ధరకే తెప్పించుకొంటున్నాము. సన్‌వే కంపెనీ మరియు ఫెయిర్‌డీల్ కంపెనీ అనే కంపెనీలు కూడా యీ మందును తయారు చేస్తున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మందుల ధరను పెంచడానికి యింపోర్టు రాలేదు, యేవో కారణాలు చెబుతున్నారు. ఇటువంటి వాటిని ప్రభుత్వరంగంలో మన రాష్ట్రంలో ఎందుకు పెట్టకూడదు? ఇది చాలా అరుదయిన మందు. వీటిని తయారు చేయడానికి ఒక పరిశ్రమను యెందుకు పెట్టకూడదు?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ఈ విషయం ప్రభుత్వం కూడా గుర్తించడం జరిగింది. ప్రభుత్వ రంగంలో ఒక మందులు తయారుచేసే కర్మాగారం నెలకొల్పడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. త్వరలో ఆ కర్మాగారం ప్రొడక్షన్ కూడా మొదలు పెడుతుంది.

శ్రీ ఆర్. చంగారెడ్డి :— అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ప్రభుత్వం సబ్సిడైజ్ చేస్తుందా? చాలా మందికి సంబంధించిన విషయం, సమాధానం చెప్పాలి. రేట్లు పెరగడం వల్ల పేద వారు యిబ్బంది పడుతున్నారు. అందువల్ల ప్రభుత్వం సబ్సిడైజ్ చేస్తుందా?

Mr. Speaker :— Your supplementary does not arise out of this question.

శ్రీ ఆర్ చంగారెడ్డి :— గవర్నమెంటు హాస్పిటల్సుకు ఇవ్వడానికి అధ్యక్షా,

Mr. Speaker :— No. The supplementary question does not arise.

"Isomiozid IP" Drug

185—

*1022—Q.— Sarvasri Ch. Vidyasagar Rao and A. Narendra:- Will the Minister for Health and Medical be pleased to state :

(a) Whether it is a fact that the production of Life Saving Drug "ISOMIOZID IP" used for the treatment of Tubercolosis is not available for want of industrial alchohol : and

(b) If so, the alternate steps taken in this regard?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు) :—

(ఎ);(బి) క్షయ వ్యాధి చికిత్సకు అవసరమైన ఐసోమియోజిడ్ (ఐ.ఎన్.హెచ్.) ఐసోమియోజిడ్+థియోఅసిటజోన్ కాంబినేషన్ (ఐ. ఎన్. హెచ్.+టి. జడ్. ఎన్.) మందులకు 1984 జూన్ నుండి కొరత యేర్పడింది. ముడి సరుకు ధర పెరగటం, పారిశ్రామిక ఆల్కహాలు కొరత అందుకు కారణాలు, అయితే మెస్సర్స్ హిందూస్థాన్ యాంటీబయాటిక్సు, మెస్సర్స్ వార్నర్ హిందూస్థాన్ కంపెనీలు రేటు కాంట్రాక్టు ధరల కంటె ఎక్కువ ధరకు ఆ మందును సరఫరా చేస్తున్నాయి. 50 శాతం కేంద్ర సహాయం క్రింద ఐ.ఎన్.హెచ్. తదితర క్షయ వ్యాధి నిరోధక మందులను కేంద్ర ప్రభుత్వం కూడా సరఫరా చేసింది. ఈ మందు కొరతను తీర్చటానికిగాను ఆ మందులను ఉపయోగించటం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— అధ్యక్షా, ఈ ఆల్కహాలు కొరత వలన ఈ మందు తయారు కావడం లేదని మంత్రిగారు ఒప్పుకున్నారు. అయితే ఎక్కువ

మొత్తంలో ఆల్కహాలును అరక్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగిస్తున్నది. లైఫ్ సేవింగ్ డ్రగ్స్ అయిన స్ట్రెప్టోమైసిన్, – ఈ స్ట్రెప్టోమైసిన్‌ను ట్యూబర్‌క్యులోసిస్‌లో వాడతారు. ఇది చాలా విలువ అయిన మందు. బజారులో లేదు. అటువంటప్పుడు ఈ లైఫ్ సేవింగ్ డ్రగ్ అయిన ఐసోదెంటిదాస్‌కు ప్రత్యామ్నాయంగా ఏమి చర్యలు తీసుకుంటారు? ఎంత ఆల్కహాలును రాష్ట్ర ప్రభుత్వం దీనికి కేటాయించబోతున్నది? ప్రయివేట్ కంపెనీలు ఎక్కువ ధరకు అమ్మవచ్చు. ఎక్కువ ఎక్స్‌ప్లాయిట్ చేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి ఎంత ఆల్కహాలును కేటాయించబోతున్నదనే విషయం స్పెసిఫిక్‌గా చెప్పాలి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— స్ట్రెప్టోమైసిన్‌కు కొరత లేదు. అడిగిన దానికన్నా ఎక్కువ సప్లయి వస్తోంది. రా మెటీరియల్‌కి సంబంధించి ఇబ్బంది వచ్చినందువల్ల ఐసోనియాజిడ్ సప్లయి తగ్గింది. ప్రస్తుతం మాత్రం ఐసోనియాజిడ్ థియోఅసిటజోన్ కాంబినేషన్‌కు యిబ్బంది లేదు. రా మెటీరియలు కాస్ట్ పెరిగినందువల్ల మందు రేటు పెరిగింది. రేట్ కాంట్రాక్టులో వున్న పాత రేటుకు యివ్వలేమని చెప్పి ఎక్కువ రేటుకు మందులు యిస్తున్నారు. ఇండస్ట్రియలు ఆల్కహాలు ఎంత కేటాయిస్తున్నారనేది నాకు సంబంధించినది కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— ఇండస్ట్రియలు ఆల్కహాలు ఎంత పర్సంటేజ్ కావాలనేది చెప్పాలి. ఈ మందు తయారు చేయడానికి ఎంత ఇండస్ట్రియలు ఆల్కహాలు కోరుతున్నారు? ప్రభుత్వం యిచ్చింది ఎంత?

డా॥యం.యస్.యస్. కోటేశ్వరరావు :— దాని సప్లయి నాకు సంబంధించింది కాదు.

శ్రీ ఎ. నరేంద్ర :— క్షయ నివారణకు ఫ్రీగా మందులు సప్లయి చేసే ఏర్పాటు వుంది. రా మెటీరియలు కాస్ట్ పెరిగిందని ఎక్కువ ధరకు యివ్వకుండా చౌకగా ఇవ్వడానికి యేర్పాటు చేస్తారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— పెరిగిన రేటుకు ప్రభుత్వం ఒప్పుకొన్నది. ఈ కాంబినేషన్ డ్రగ్స్ సప్లయి ఇప్పుడు బాగానే వుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— రేటు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— సబ్సిడైజ్ చేసే ప్రశ్న రాదు. మొత్తం మందునే ఉచితంగా యిస్తున్నాం. పెరిగిన రేటు ప్రభుత్వం భరిస్తుంది కాని రోగి యిచ్చే ప్రశ్నరాదు.

గౌరవ సభ్యుడు :— దీనిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యెంతెంత భరిస్తున్నాయో చెబుతారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— కేంద్రం 50 శాతం భరిస్తుంది. స్పాన్సర్డ్ స్కీము ఐతే నిర్వహణ ఖర్చు రాష్ట్రప్రభుత్వమే భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వము రు. 50 లక్షలు యిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి రు. 2 కోట్ల 60 లక్షలు ఖర్చు అయింది.

## Crocodile Breeding Centre At Korangi

186—

*1344-J—Q.— Sri T.S.L. Naicker (Sampara) :— Will the Minister for Forests be pleased to state :

(a) Whether it is a fact that a crocodile breeding centre is established in Korangi area, Kakinada taluq :

(b) The number of the crocodiles in the said centre and their conditions :

(c) Whether it is a fact that the fishermen of that area are getting pertub.d with fear that the crocodiles will cause hinderance : and

(d) Whether there is any proposal before the Government to shift the said Crocodile centre from that place?

అటవీ శాఖ మంత్రి తరపున రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—

ఎ) ఈ ప్రాంతంలో 1978 సంవత్సరంలో వన్య ప్రాణుల కోసం ఒక అభయారణ్యాన్ని మాత్రమే యేర్పాటు చేశారు.

బి) మొసళ్ళు లేవండీ

సి) లేదండీ.

డి) ఈ ప్రశ్నలకు తావు లేదు.

శ్రీ టి.యస్.యల్. నాయకర్ :— మొసళ్ళ పెంపక కేంద్రంలో యెన్ని మొసళ్ళు వున్నవి? అక్కడ చాలా మత్స్యకారుల గ్రామాలు వున్నాయి. 2 మైళ్ళు ఫిషింగ్‌కు వాడకూడదని ఆంక్ష విధించారు. ఈ కేంద్రంలో యెన్ని మొసళ్ళు వేశారు?

శ్రీ కె. జానారెడ్డి :— అసలు మొసళ్ళ బ్రీడింగ్ సెంటరు లేదని చెబితే ఎన్ని వున్నాయనే ప్రసక్తి రాదు.

శ్రీ టి.యస్.యల్. నాయకర్ :— మొసళ్ళు వేశారు. మంత్రిగారు తప్పు సమాచారం యిస్తున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— బ్రీడింగు సెంటరు అక్కడ లేదు. అభయారణ్యాన్ని యేర్పాటు చేసే దానికన్న ముందు 1977లో ఎక్స్‌పెరిమెంటలు బేసిస్ మీద ఆ ప్రాంత

ములో 2, 3 మొసళ్ళను వదలడం జరిగింది. ఇప్పుడు అవి కన్పించకుండా పోయినవి. 1978లో వన్య ప్రాణుల శాంక్చుయరీ యేర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి మొసళ్ళను పెంచడం లేదు. ఫిషర్‌మెన్‌కు ఎటువంటి యిబ్బంది లేదు. 2/3 ఏరియాలో ఫిషర్‌మెన్ ఫిషింగ్ చేస్తున్నారు. 1/3 కోర్ ఏరియా వుంది. అక్కడికు రావడానికి పర్మిషన్ యివ్వడం లేదు

శ్రీ టి యస్.యల్. నాయుడు :— ఫిషింగుకు వున్న రెస్ట్రిక్షన్స్ తీసివేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— ప్రస్తుతం అక్కడ మొసళ్ళు వేయలేదు. అక్కడ మొసళ్ళు వుండి, ఫిషర్‌మెన్‌కు యిబ్బంది వుంటే అక్కడ నుండి వాటిని పారద్రోలడానికి యేర్పాటు చేస్తాం.

శ్రీ ఎ. బాల్‌రెడ్డి (కార్వాన్) :— 1/3 కోర్ ఏరియా అన్నారు. ఆ 1/3 ఏరియాలోకి ముందుకు వెళ్ళనివ్వడం లేదు. ఒక వేళ మొసళ్ళు వుంటే వాటిని పారద్రోలే ఉద్దేశ్యం వుందా?

శ్రీ కె. జానారెడ్డి :— పెంచటం లేదు. మొసళ్ళు లేవు. ఒక వేళ మొసళ్ళు వుంటే అక్కడ నుండి పారద్రోలుతాము. శాంక్చుయరీ అంటే వేరే వారిని అనుమతించకూడదని ఉద్దేశ్యం. 1/3 కోర్ ఏరియాలో వన్య ప్రాణులు వుండాలి కాబట్టి ఫిషింగుకి యిబ్బంది అవుతుంది. అందుకని ఆ యేర్పాటు జరుగుతున్నది.

## No. of Cases Pending In Tenali Court.

187—

*519—Q.— Sri Gangineni Venkateswara Rao (Vinukonda):— Will the Minister for Law and Courts be pleased to state .

(a) The number of pending civil and criminal cases in the Principal District Munsiff Court and the First Additional Munsiff Magistrate Court in Tenali in Guntur District till the end of March, 1985 and

(b) Whether it is a fact that for the last two years only a single Judicial Officer is managing the three courts functioning there?

న్యాయ, న్యాయస్థానాల శాఖ మంత్రి (శ్రీ జి. రాజేశంగౌడ్) :—

ఎ) సివిల్ కేసులు 1,843, క్రిమినల్ కేసులు 1,629.

బి) అవునండీ.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— అక్కడున్న 3 మున్సిఫ్ కోర్టులే కాకుండా రైల్వే కోర్టు వుంది, పొన్నూరులో మున్సిఫ్ కోర్టు వుంది. 5 కోర్టులకు ఒక్కడే జుడీషియల్ ఆఫీసరు అవడం వల్ల వీటికి వచ్చే కేసులు పరిష్కారం కావడం లేదు.

పోలీసులు పేరలల్ కోర్టులను ఆర్గనైజ్ చేస్తున్నారు. గేంబ్లింగు క్లబ్స్ వున్నాయి. వారు కోర్టు పెట్టుకొని మేనేజ్ చేస్తున్నారు. వారు ఆర్గనైజ్ చేస్తున్న కోర్టులలో ఈ కేసులకు సంబంధించిన వారు ఆహుతి అయిపోతున్నారు. న్యాయ వ్యవస్థ పని చేయడం లేదు. పేరలల్ వ్యవస్థ పని చేస్తున్నది. కాబట్టి న్యాయ వ్యవస్థను పునరుద్ధరించ డానికి ప్రయత్నం చేస్తారా? 1983 మార్చి నుంచి ఈ విధంగా జరుగుతోంది. ఎప్పటికి న్యాయ వ్యవస్థను పునరుద్ధరిస్తారు? పేరలల్ వ్యవస్థను ఎప్పటికి అరికట్టగలరు?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— రైల్వే కోర్టుకు మేజిస్ట్రేట్ వేరే వుంటారు. 1983లో రిటైర్‌మెంట్ వయస్సును 58 నుంచి 55 సంవత్సరాలకు తగ్గించుట వల్ల మేజిస్ట్రేట్ పోస్ట్స్ ఖాళీ అయినవి. 101 మేజిస్ట్రేట్స్ నియామకానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వారికి ఈ నెల 15 నుంచి ట్రెయినింగు. ట్రెయినింగు అయి వీరు అక్కడకు వెడితే ఖాళీలు లేగ్గుతాయి. తెనాలి కోర్టులో పెండింగులో వున్నవి పి.సీస్ 13, సి.సీస్ 107, ఎస్.సీస్ 35.

శ్రీ టి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):— శ్రీకాకుళంలో మేజిస్ట్రేట్ లేరు. చాలా కేసులు పెండింగులో వున్నాయి. శ్రీకాకుళంలో మేజిస్ట్రేట్‌ని పోస్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. రాజేశంగౌడ్:— ఆగస్టులో 101 మేజిస్ట్రేట్స్ నియామకానికి ఆదేశాలు యిచ్చాము. హైకోర్టు వారు 15 వ తేదీ నుంచి ట్రెయినింగు యిస్తున్నారు. వారు ఛార్జి తీసుకొన్న తరువాత కేసులను పరిష్కరిస్తారు. 6 టెంపరరీ పోస్టుల నియామ కానికి హైకోర్టు వారు ప్రతిపాదనలు పంపించారు. త్వరలోనే ప్రభుత్వం పరిశీలన చేసి వాటిని పరిష్కారం చేస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు :— లా అండ్ ఆర్డర్ లేకుండా పోయింది. కనీసం ఎగ్జి క్యూటివ్ మేజిస్ట్రేట్స్‌ని అయినా వేస్తారా?

శ్రీ ఎ. సత్యనారాయణ (తెనాలి) :— 1984 మార్చిలో ఒక మెమొరాండం మంత్రిగారికి యిచ్చాం. తెనాలి కోర్టులో 3వ మేజిస్ట్రేట్ లేనందువల్ల యిబ్బందిగా వుందని మంత్రిగారికి మార్చి 20, 1985న మెమొరాండం యిచ్చాము. దానిపైన ఏమీ చర్య తీసుకొన లేదు. వెంటనే పోస్టు చేస్తారా?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— సర్వీస్ కమీషన్ రిక్రూట్‌మెంట్‌లో ఆలస్యం జరి గింది. 101 మందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ట్రెయినింగు అయిన తరువాత ఛార్జి తీసుకొంటారు. టెంపరరీగా 6మందిని అప్పాయింట్ చేస్తామని హైకోర్టు వారు ప్రతిపాదనలు పంపారు. దాని విషయంలో ప్రభుత్వం త్వరలో ఆదేశాలు జారీ చేసు ంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— రాష్ట్రములోని అనేక కోర్టులలో మేజిస్ట్రేట్స్ నియామకానికి ఆలస్యం జరుగుతోందని గుర్తించారా? సర్వీస్ కమీషన్ ద్వారా సెలెక్టు అయిన పిదవాటి కూడా వెంటనే నియమించనందువల్ల ఆలస్యము జరుగుతోంది. వెంటనే ఫిల్ చేయుటకు చర్యలు తీసుకొంటారా?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— ఇంకా 126 పోస్టులు ఖాళీ వున్నాయని పి.ఎస్.సి.కి వ్రాయడం జరిగింది. త్వరలోనే పి.ఎస్.సి. వారు పేరాఫ్ చేస్తారు. గతములో 101 నియామకాలు జరిగాయి. ఆగస్టులో ఆర్డర్స్ యిచ్చాము. 15 నుంచి ట్రెయినింగు జరుగుతున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— ఇంకా 2 న్యాయ స్థానాలు ప్రారంభించడానికి ఎప్పుడు చర్యలు తీసుకొంటారు?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— ఈ 15 నుంచి ట్రెయినింగు అయిన పిదవాత తెనాలిలో పోస్టు చేయడం జరుగుతుంది. హైకోర్టు వారు అడిగిన 6 టెంపరరీ పోస్టులలో ఒక్కరిని అక్కడ పోస్టు చేయాలని హైకోర్టు వారిని కోరుతున్నాము.

Mr. Speaker :— Qn. No. 188 is postponed.

## Nucleus Districts

189—

*861—Q.— Sri M. Baga Reddy and K. Prabhakar Rao (Amalapuram):— Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that Andhra Pradesh Government has declared three Districts in each region i.e., Medak in Telangana region, Anantapur in Rayalaseema region and Srikakulam in Circar districts as nucleus districts for establishing industries : and

(b) Whether it is also a fact that a Task Force Committee under the Chairmanship of Dr. Ram K. Vepa, IAS (Retd) has visited these districts during 1981 and submitted a report to the Government for stating industries in the district?

ముఖ్యమంత్రిగారి తరపున చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి
(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

ఎ) కీలకమైన పారిశ్రామిక సముదాయాలను స్థాపించడం ద్వారా అభివృద్ధి సాధించే కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద మెదక్, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలను గుర్తించారు.

బి) ఈ దిగువ తెలిపిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఆ యా జిల్లాలలో పర్యటించిన టాస్క్‌ఫోర్స్ బృందాలకు నాయకత్వం వహించారు.

1) మెదక్ — డా. రామ్ కె. వేపా, ఐ.ఎ.ఎస్., కేంద్ర లఘు పరిశ్రమల శాఖ అభివృద్ధి కమీషనరు.

2) అనంతపురం — శ్రీ ఆర్. శ్రీనివాసన్, కేంద్ర పారిశ్రామికాభి వృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి.

3) శ్రీకాకుళం — శ్రీ ఎస్.ఎస్. వర్మ, కేంద్ర లఘు పరిశ్రమల శాఖ అభివృద్ధి కమీషనరు

ఆ బృందాల వారు 1981-82లో ఆ యా జిల్లాలను సందర్శించి తమ నివేదికలను సమర్పించారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— రిప్లయిస్ సరిగా వుంటే సప్లిమెంటరీస్ అడగవలసిన అవసరం వుండదు. రిప్లయిస్ సరిగా రావడం లేదు కాబట్టి అడుగుతున్నాం. మంత్రి గారు శలవిచ్చినట్లు రామ్‌కే వేపా కమిటీ 1981-82లో టూర్ చేసి రిపోర్టు ఇచ్చారు. ఇంతవరకు ఏమి జరిగినది మంత్రిగారు చెప్పలేదు. మెదక్ జిల్లాలో కార్పొరేషన్ వారు లాండ్ అక్వైర్ చేశారు. ఆఫీసరును అప్పాయింట్ చేశారు. కాని గత సంవత్సరం గవర్నమెంటు ప్లైనునుంచి మెదక్‌ను డిలీట్ చేశారని వార్త వచ్చింది. అది ఎంతవరకు నిజము? డిలీట్ చేయడానికి గల కారణం ఏమిటి? కొందరు లైసెన్సు తీసుకొన్న తరువాత, లాండ్ అక్వైర్ చేసిన తరువాత, ఆఫీసరును అప్పాయింట్ చేసిన తరువాత, ఇంత ఖర్చు పెట్టిన తరువాత మెదక్‌ను డిలీట్ చేయడానికి గల కారణం ఏమిటి? 1981 నుంచి ఇంత వరకు జరిగిన ప్రోగ్రెస్ ఏమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఎక్స్‌పర్ట్ కమిటి 3 జిల్లాలలో పర్యటన చేసి మెదక్ జిల్లాలో 25 పరిశ్రమలు, అనంతపురంలో 24, శ్రీకాకుళంలో 24 పరిశ్రమలు స్థాపించడానికి వీలుందని అక్కడ లభ్యమయ్యే వనరులనుబట్టి చేయడానికి వీలుందని ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో 9 కోట్ల పెట్టుబడితో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద వుంది. దానికి కావలసిన నిధులు లేకపోవడంవల్ల ఈ జిల్లాల్లో స్థాపించబోయే పరిశ్రమలకు ఏ రకమైన రాయితీలు ఇవ్వవలసివుంటుందనేది కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు జరుగుతున్నాయి. ఏ రాయితీలు ప్రకటించడానికి వీలుంటుందనేది తెల్పాలని కోరాము. ఎక్స్‌పర్ట్స్ కమిటీ ప్రతిపాదించిన వాటిలో కొన్ని మెదక్ జిల్లాలో స్థాపించారు. ఇప్పటికి దాదాపు 65 కోట్ల పెట్టుబడితో మెదక్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు ప్రకారం మెదక్‌లో రు. 109 కోట్లు, రు. 165 కోట్లు శ్రీకాకుళంలోను, రు. 178 కోట్లు అనంతపురంలోను పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించాలి. ఇప్పటికి మెదక్‌లో కొన్నిస్థాపించారు. కొన్ని స్థాపించబోతున్నారు. అనంతపూర్‌లో రు. 70, 75 కోట్లతో స్థాపించడానికి అనుమతిపొంది, ప్రారంభదశలో నిర్మాణ కార్యక్రమంవుంటుంది.

శ్రీకాకుళంలో 24 పరిశ్రమలు, కొన్ని పరిశ్రమలు స్థాపించడం కొరకు రు. 50 కోట్లు వున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు 50 శాతం సెంట్రల్ గవర్నమెంటు, 50 శాతం స్టేటు గవర్నమెంటు ఇవ్వాలనే ఆలోచన కూడా వుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంత వరకు కూడా ఖచ్చితమైన ఆధారాలు రాలేదు. మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడానికి 50 శాతము ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. ఎప్పుడు ఎడ్జస్టు చేస్తారనే విషయం కూడా పూర్తి పరిశీలనలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు ప్రభుత్వ పరంగా గాని, ప్రైవేటు పరంగా గాని స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇంతకంటే ముఖ్యమైన ప్రశ్న, న్యూక్లియస్- 36 వేల మందికి ఉద్యోగాలు దొరికే అవకాశం వున్న పరిశ్రమ ..

మిస్టర్ స్పీకర్ :— అది మీరు చెప్పండి . .

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు సమాధానం చెపితే జస్టిసు జరుగుతుందని నా వ్యక్తిగత అభిప్రాయం. ఎందుకంటే, దౌర్భాగ్యం అంటే, అన్‌పార్లమెంటరీ అంటారు ఏమో, కేంద్రం నుంచి యిన్ని కోట్ల రూపాయలు వచ్చే దానికి మరి 7 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అనంతపూర్, శ్రీకాకుళం లాంటి బ్యాకు వర్డు ఏరియా గాని, ఏ జిల్లా అయినా రాష్ట్రంలో అభివృద్ధి కావాలనే ఉద్దేశంలో మేము అంటున్నాము కాని మా దగ్గర వనరులు లేవంటే— యీ వనరులు ఎట్లాగైనా చేయాలి. కేంద్రం నుంచి డబ్బు వస్తుంది. ఖర్చు పెట్టండి అంతకంటే ఎక్కువ వస్తుంది. ఐడిబి, వారు యిస్తారు. వరల్డు బ్యాంకు, కేంద్రం యిస్తున్నది. అటువంటప్పుడు దీంట్లో పెట్టకుంటే మన దౌర్భాగ్యమేఅవుతుంది.

L. A. Q, Postponed From 30-8-1985 For Further Supplementaries

126—

Properties of Guntur Zilla Parishad

*838— Q.— Sri Gangineni Venkateswara Rao :— Will the Minister for Panchayat Raj be pleased to state :

a) Whether it is a fact that the Guntur Zilla Parishad is having property worth one crore rupees in various places;

b) Whether the list containing the particulars of the properties will be placed on the Table of the House;

c) Whether it is a fact that the annual income being derived from those properties is only nominal; and

d) if so, the steps taken by the Government to earn reasonable income?

పంచాయితి రాజ్ శాఖ మంత్రి : (శ్రీ కరణం రామచంద్రరావు) :—

ఎ) గుంటూరు జిల్లా పరిషత్‌లో చెరువులు, కుంటలు, పాఠశాల భవనాలు, స్మశాన వాటికలు, రోడ్లు ఖాళీస్థలాలు వంటి స్థిరాస్థులున్నాయి. ఆ ఖాళీ స్థలాలు 129.14 ఎకరాల మెట్టభూమి, 21.19 ఎకరాలు మాగాణి భూమి వున్నది. స్థిరాస్థులు లెక్క పెట్టాల్సి వుంటుంది.

బి) గుంటూరు జిల్లా పరిషత్‌కు చెందివున్న స్థిరాస్తుల వివరాలు సభా సమక్షమందు వుంచదమైనది.

సి) అవునండి.

డి) లస్థులపై వచ్చే ఆదాయం పెంపొందించేందుకు అవసరమైన అదనపు సర్వేయరును, పర్యవేక్షణ సిబ్బందికోసం జిల్లా పరిషత్తునుంచి ఇటీవల ప్రతిపాదనలు అందాయి.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— ఆ రోజు వాయిదావేసిన ప్రశ్నకు ఇపుడు వీరు చెప్పిన జవాబులో లేదు. ప్రార్థనా మందిరం, దైవకార్యాలకు గాని మీరు ఏమైనా అందులో స్థలాన్ని ఇచ్చారా అంటే సమాధానం లేదు అన్నారు. ఆ సమాధానం కొరకు మనం పోస్టుపోన్ చేశాము. దానికి ఇక్కడ సమాధానం ఏమి లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :— ఆ వివరాలు నా దగ్గర వున్నాయి అధ్యక్షా. తెప్పించడం జరిగింది. 1975లో 2-1-75న ఒక చర్చికి జిల్లా పరిషత్తు స్థలం ఇవ్వడం జరిగింది. యితర మిగతావి, రెవెన్యూ ల్యాండ్‌లో వున్నాయి తప్ప జిల్లా పరిషత్తు ఆస్థి కాదు. రెండు గజాలు ఎంక్రోచ్‌మెంట్ వున్నట్లు వివరాలు అందాయి. పోతే, యీ చర్చికి మాత్రం 1975లో ఆనాడు రెజల్యూషన్ వ్రాసి ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— సాయిబాబా మందిరం షుమారు రెండు వందల చదరపు గజాలు ఆక్రమించి వుంది. జిల్లా పరిషత్తు స్థలంలోనే దానికి సర్వే గాని రక్షణ గాని లేకుండా వుంది. పబ్లిక్కుగా కార్యాలయం ముందు వుంది. రెండవ సారి వాయిదా వేసినా సమాధానం లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :— సాయిబాబా మందిరమునకు గవర్నమెంటు పోర్షంబోకు ల్యాండ్ యివ్వడం జరిగింది. జిల్లా పరిషత్తు ఆస్థి కాదు. చర్చికి మాత్రం 1975లో కొంత భూమి రెజల్యూషన్ ద్వారా ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— మంత్రిగారు చెప్పిన సమాధానం వాస్తవం కాదు సాయిబాబా మందిరం సగభాగం లేదా కనీసం మూడవ వంతు భాగం జిల్లా పరిషత్ స్థలాలలో ఖచ్చితంగా నిర్మించబడింది.

శ్రీ కరణం రామచంద్రరావు :— ఎంక్రోచ్‌మెంట్ వున్న మాట వాస్తవం. రెండు గజాలు – ఎంక్రోచ్‌మెంట్ వివరాలు వున్నాయి. ఇది కూడా ఎప్పుడో 1975వ సంవత్సరం ప్రాంతంలో జరిగిన అగ్రిమెంటు అధ్యక్షా.

శ్రీ పి. వెంకటపతి :— తొలగించడానికి ప్రయత్నం చేస్తారా? మిగతా ప్రజల వారిని అక్వయి చేసుకుంటారా?

శ్రీ కె. రామచంద్రరావు :— తొలగించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ కె. వీరయ్య (వేమూరు) :— ఆ జిల్లా పరిషత్తు ఆస్తుల వివరాలు తెలియ చేయడంలో పొరపాట్లు వున్నాయని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఎకరం విలువ రు. 30 వేలు వున్న ప్రాంతంలో 700, 100 మాత్రమే ఆ రిపోర్టులో వున్నాయి. ఎకరం మీద వచ్చే ఆదాయం వెయ్యి, 1500 వుంటే, ఒకటిన్నర రూపాయి, రెండు రూపాయలు వచ్చినట్లు రిపోర్టులో వున్నది. ఆ విషయం గురించి మేము అడిగామంటే, తగిన సమాధానం అంపలేదు. ఆస్తులు ఎంత వున్నాయి? జిల్లా పరిషత్తుకు లెక్క తెలియదు అంటే కరెక్టు కాదు. ఏ వూరిలో వున్నాయని లెక్క చెప్పే పరిస్థితిలో లేదు. చాలా ఆస్తులు గిఫ్టెడ్ అన్నారు. ఎవరికి యిచ్చారంటే, స్కూలుకు వగైరా యిచ్చారన్నారు. పేర్లు మెన్షన్ చేయకుండా గిఫ్టెడ్ చాలా వున్నాయి. ఇతరులకు యిచ్చారు వాటికైనా స్వాధీనం చేశారా? వివరాలు రాలేదా?

శ్రీ కరణం రామచంద్రరావు :— అధ్యక్షా, జిల్లా పరిషత్తుకు మొత్తం ఆస్తిలో వెట్ ల్యాండ్స్ 21.19 ఎకరాలు, డ్రైల్యాండ్ 129.11 ఎకరాలు, హ్యాబీల్యాండ్ 136.46 ఎకరాలు యీ విధంగా స్థిరాస్తులున్నాయి. దీంట్లో 67-83 వరకు దాదాపుగా కొన్ని ఆస్తులను, కొన్ని రెజల్యూషన్స్ ద్వారా, ట్రాన్స్‌ఫర్, గిఫ్టుల ద్వారా ఇవ్వడం జరిగింది. ఇక ముందు అటువంటివి జరుగకుండా తగిన చర్యలు తీసుకోవడం కోసం యేర్పాటు చేయడం జరిగింది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

190—A.

### Taking Bribes By The Officers Of Agricultural Development Bank, Mummidivaram.

S.N. Q 1358—W: Sri S. Venugopalachari (Nirmal) :— Will the Minister for Co-operation be pleased to state :

(a) Whether it is a fact that some of the Officers of the Agricultural Development Bank, Mummidivaram are taking bribes of Rs. 100/- towards Mamullu and Rs. 500/- towards the registration

f documents, Rs. 75/- for income tax clearance certificate and Rs. 00/- for signatures from the ryots :

(b) If so, the action taken against those officers : and

(c) Whether it is also a fact that the Agricultural Development Bank Officials are indifferent towards the ryots in sanctioning the loans?

సహకార శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

(ఎ) (బి) మమ్మిడివరం వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులోని కొంత మంది అధికార్లు అవినీతికి పాల్పడుచున్నట్లు ఋణాలు తీసుకొనే వారి నుండి గాని దరఖాస్తు దారుల నుండి గాని ప్రభుత్వానికి లేదా ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు మేనేజింగు డైరెక్టరుకు యెట్టి ఫిర్యాదులు అందలేదు.

సి) బ్యాంకు అధికార్లు రైతుల విషయంలో శ్రద్ధ చూపడంలేదన్న సంఘటనలు గురించి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు మేనేజింగు డైరెక్టరుకు ఎవరు తెలియ చేయలేదు.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి :— ఈ విధంగా రైతులను కొందరు బ్యాంకు అధికారులు కావాలని మోసం చేస్తున్నారు. ముఖ్యంగా బ్యాంకు డైరెక్టర్లు - జార్జిగారు యీ విషయాన్ని ప్రస్తావిస్తూ పత్రికలకు ఎక్కినంత మాత్రాన పని అవుతుందా? ఏదో వంక పెట్టి దరఖాస్తులు పెట్టి ఆశపెడుతున్నట్లు, అధ్యక్షా, అధికారులపై ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలు ఏమిటో, మంత్రిగారు దయచేసి చెబుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, యిది ఉదయం పేపరులో వచ్చిన ప్రకారముగా అక్కడ వుందే, డి.సి.ఓ. వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. అయితే, నేను చెప్పిన ప్రకారంగా గవర్నమెంటుకు ఏ విధమైన ఇన్‌ఫర్మేషన్ రాలేదు. అక్కడ జిల్లాలలో వున్న అధికారులు ఏక్షన్ తీసుకోవడం జరిగింది. అక్కడి సూపర్‌వైజర్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. తరువాత యిక్కడ హైదరాబాదు ఎం.డి.గారు ఆయనను సస్పెండు చేయవలసిందిగా డైరెక్షన్స్ యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :— బ్యాంకుకు, ప్రభుత్వం ఎపెక్సు బ్యాంకు చెల్లించవలసిన నిధులు చెల్లించక, స్కీమ్స్ మంజూరు చేయడం లేదని చెప్పి యీ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంకు సిబ్బంది చెపుతున్నారు వాస్తవమా? యీ స్కీమ్స్ ఎక్కడ యెప్పుడు మంజూరు చేస్తారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగా వుంటుంది. ఆ క్వశ్చన్ కూడా ఇంపార్టెంట్ అయినది. డీటేల్‌గా ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తే బాగుంటుంది.

190—B.

## Collection Of Loan Instalments From Agriculturists Against Government Instructions.

S.N. Q. 1359—I : Sarvasri Y. S. Rajasekhar Reddy (Pulivendla), G. Atchutha Kumar (Kondapi) and V. Rambhupal Choudary (Kurnool) :— Will the Minister for Corporation be pleased to state :

(a) Whether it is a fact that the officials of Agricultural Development Banks and Co-operative Central Bank, are pressurising the agriculturists throughout the State, to pay the loans instalment through the Government have issued instructions to defer the collections :

(b) Is it also a fact that this practice is very much prevelent in Pulivendla taluk, Cuddapah district : and

(c) If so, the reasons therefor?

సహకార శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

ఎ) రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు యేర్పడి వున్నందువల్ల 1984-85 సంవత్సరంలో సహకార ఋణాల బకాయిలను వాయిదా వేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, 1984 డిసెంబరు వరకు వాటిని వసూలు చేయరాదని నిర్ణయించింది. సహకార ఋణాలను 1984 డిసెంబరు వరకు వసూలు చేయకుండ చూడవలసిందిగా, ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగు డైరెక్టరును ఆదేశించింది. అందువేత, బ్యాంకు అధికారులు ఆ ఋణాల వాయిదాలను చెల్లించవలసిందిగా రైతులను వత్తిడి చేస్తున్నారనడం నిజంకాదు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువులు 1984 డిసెంబరు వరకు మాత్రమే అమలులో వున్నాయి. కాబట్టి ఈ గడువు తరువాత బకాయీల వసూళ్ళకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆ యా బ్యాంకులదే.

(బి) (సి) పులివెందల తాలూకాలో, సహకార కేంద్ర బ్యాంకు, రూ. 66 లక్షలకుగాను 1984-85లో రూ. 13 లక్షలు మాత్రం వసూలు చేయగలిగింది. కాగా ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బ్యాంకు రూ. 81 లక్షలకుగాను, రూ. 13 లక్షలను మాత్రమే వసూలు చేసింది.

దీనిని బట్టి కడప సహకార కేంద్ర బ్యాంకు అధికారులు ఋణాలు వసూలు చేసే విషయంలో రైతులను బలవంతం చేయలేదన్న విషయం స్పష్టమవుతున్నది.

డా॥ వై. యస్. రాజశేఖర్‌రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు అన్నారు, 1984 డిసెంబరు వరకు వీళ్ళను బలవంతం చేయవద్దు, వారి నుండి వసూలు చేయవద్దని

అన్నాపుని. అంటే 1984 డిసెంబరు క్రాప్ 1985 జనవరి లేక ఫిబ్రవరిలో రైతుల చేతికి వస్తుంది. అంలో, ఇంతో క్రాప్ పండినా కూడా జనవరి లేదా ఫిబ్రవరి నెలలలో ఈ వ్యాంకులకు సంబంధించిన అధికారులు రైతుల వద్దకు వెళ్ళి వసూలు చేయాలనే కార్యక్రమం ఏదయినా చేపట్టి వుంటే అంతో, ఇంతో వసూలై వుండేది. అలా చేయక పోవడానికి కారణం యేమిటంటే ఆ రోజుల్లో వాళ్ళు స్ట్రైయిక్‌లో వున్నారు. వారి స్ట్రయిక్ అయిపొయ్యేనాటికి జూన్, జూలై మాసాలు అయిపోయాయి. ఆ లోపల రైతులు వ్యవసాయం ద్వారానైతేనేమి, యితరత్రా అయితేనేమి సంపాదించినదంతా ఖర్చు అయింది ఈ రెజు వాళ్ళ మీద పడి, ఒత్తిడి చేసి ధాన్యం, పశువులు బైటకు తీసుకువస్తున్న విషయం వాస్తవమా? రెవెన్యూ రూల్స్ ప్రకారం మొత్తాన్ని జప్తు చేయడానికి ప్రయత్నం చేస్తున్న విషయం వాస్తవమా? కాదా? ఏవయినా పన్నులుకానీ, డ్యూస్ కానీ వసూలు చేసేది జూన్ నుండి మార్చి వరకునా లేక సంవత్సరం అంతా కంటిన్యూ చేయడం జరుగుతుందా? అలా సంవత్సరం అంతా కంటిన్యూ చేస్తే రైతులకు యిబ్బందికరం అవునా, కాదా? ప్రభుత్వానికి ఈ విషయం తెలుసా? లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, నేను చెప్పిన ప్రకారం డిసెంబరు, 1984 వరకు ఆదేశాలు యివ్వడం జరిగింది. శ్రీ రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా మే, జూన్ వరకు ఎంప్లాయీస్ అంతా స్ట్రైయిక్‌లో వుండడంవల్ల, జూన్, జూలై మాసాలలో కొంత ఒత్తిడిగా వసూలు చేయడం జరిగింది. అంతేకాకుండా కొన్ని చోట్ల కోయర్సివ్ స్టెప్స్ తీసుకుంటున్నట్లు తెలిసిన చోట్ల ప్రభుత్వం నుండి ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్ పంపించాము "రైతులను యిబ్బంది పెట్టి వసూలు చేయవద్దు" అని. అదే విధంగా ప్రభుత్వము ఈ సంవత్సరం అరియర్స్ కట్టవలసి వున్న దానికి బదులుగా 46 కోట్ల రూపాయల మేరకు కన్‌వర్షన్ యివ్వడం జరిగింది. సీజనాలిటీ అఛీవ్ కావాలనే ఉద్దేశంతో ఈ కన్‌వర్షన్స్ చేయడం జరిగింది. ఎక్కడయినా కోయర్సివ్ స్టెప్స్ తీసుకుంటున్నారని మాకు ఇన్ఫర్మేషన్ వచ్చినప్పుడు నేను అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. బహుశా కడప జిల్లాకు సంబంధించి నంతవరకు ఆ రోజుల్లో సమాచారం నాకు అందలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) :— అధ్యక్షా, మంత్రిగారు 24, డిసెంబరు వరకు వసూలు చేయిలేదు అంటున్నారు. మేము వసూలు చేశారు అంటున్నాము. ఈ ప్రాంతంలో వారు జీప్స్ తీసుకొని, ఇల్లు ఇల్లు తిరిగి బలవంతంగా ధాన్యపు గింజలు కూడా తీసుకువచ్చిన సందర్భాలు వున్నాయి. మంత్రివర్యులు పేపర్స్‌లో స్టేట్‌మెంట్ యివ్వడం తప్ప స్పెసిఫిక్‌గా ఆర్డర్స్ రాలేదు. అందువల్ల ఇలా చేస్తున్నారంటున్నాము. నిదర్శనం కావాలంటే వాళ్ళ లెడ్జర్సు, పుస్తకాలు చూడండి, జీప్స్ బాడుగకు తీసుకున్నదీ, లేనిదీ తెలుస్తుంది. జీప్స్ బాడుగకు తీసుకుంటే వసూలు చేసినట్టే ప్రభుత్వం భావించాలని మనవి చేస్తున్నాను. దాని విషయం స్పెసిఫిక్‌గా చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ కరెంట్ ఎరియర్స్‌కు సంబంధించినంత వరకే యిస్తాము. పాత డ్యూస్, ఓవర్ డ్యూస్ వుంటే కట్టవలసిన బాధ్యత వుంది. ఐతే గత సంవత్సరం దురదృష్టవశాత్తు డ్రౌట్ రావడం జరిగింది. ఓవర్ డ్యూస్ ఎక్కువగా కలెక్టు చేయవద్దని కూడా చెప్పటం జరిగింది. వాలంటరీగా కట్టినట్లయితే తీసుకోండని అన్నాము. ఆనాడు రికవరీ చేయడాన్ని బట్టి రేపు లోన్ ఆధారపడి వుంటుంది. రేపు లోన్ కావాలంటూ రైతుల ఒత్తిడి ఎక్కువ అవుతుందనే అభిప్రాయంతో కొంతవరకు రికవరీ చేయనట్లయితే, నాబార్డ్ రూల్స్ ప్రకారం, ఆర్.బి.ఐ. రూల్స్ ప్రకారం వాళ్ళు లోన్ యిచ్చే పద్ధతిని రద్దు చేయడానికి ముందుకు వస్తారు. అందువల్ల కొంతవరకు రికవరీ – సీజనాలిటీ అఛీవ్ అయ్యే వరకు – మాత్రం ఇన్‌సిస్ట్ చేయడంగాని లేదా కొంతమంది ఎవరైతే పెద్ద రైతులు వుంటారో, వారి మీద ఒత్తిడి చేసి తీసుకురావడం జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :— మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో కాంట్రవర్సీ వుంది. వారు వసూలు చేశారు అంటున్నారు, వసూలు చేయలేదు అంటున్నారు. రెండు మాటలు చెబుతున్నారు. దయచేసి క్లారిఫై చేయండి.

శ్రీ పి. రాంగోపాల్ చౌదరి :— 1981 డిసెంబరు వరకు వసూలు చేయవద్దని ఆదేశించామని చెప్పారు. 1985లో కూడా అప్పుడే డ్రౌట్ వచ్చింది అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా, ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో వచ్చింది. వసూలు చేయకుండా వుండడానికి ఇప్పుడయినా ఆ బ్యాంకులు ఆదేశాలు యిస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను సమాధానంలోనే చెప్పాను, డ్రౌట్ వచ్చిన కారణంగా 1984 డిసెంబరు వరకు వసూలు చేయకూడదని చెప్పడం జరిగింది. నేను క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. కరెంట్ అరియర్స్ ఒక వైపు, అదే విధంగా ఓవర్ డ్యూస్ ఒక వైపు వున్నాయి. కరెంటు అరియర్స్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు గవర్నమెంట్ కన్‌సెషన్స్ ఇవ్వడం, ఆ అరియర్స్‌ను షార్టు టర్మ్, మీడియం టర్మ్ లోన్స్‌గా కన్వర్టు చేయడం జరుగుతుంది. డ్రౌట్ వచ్చిన 1984-85 సంవత్సరంలో దాదాపు 46 కోట్ల రూపాయల మేరకు కన్‌వర్షన్స్ చేయడం జరిగింది. ఓవర్ డ్యూస్‌కు సంబంధించినంత వరకు ఎవరైతే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఉన్నారో వారిపై ఒత్తిడి చేయకుండా చూడమని చెప్పడం జరిగింది. వాలంటరీగా యిచ్చేవారి దగ్గర సీజనాలిటీ అఛీవ్ అయ్యే వరకూ కలెక్షన్ చేయండని చెప్పడం జరిగింది. అయితే ప్రభుత్వం దృష్టికి యిబ్బంది పడుతున్నారని వస్తే ప్రత్యేకంగా జిల్లా అధికారులకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. నాకు మెదక్, నల్గొండ మొదలగు జిల్లాల నుండి ఇన్ఫర్మేషన్ వచ్చింది. వెంటనే ఆ జిల్లా అధికారులకు చెప్పడం జరిగింది. ఏవయినా కేసులు వుంటే నాకు చెబితే చర్యలు తీసుకుంటాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో రైతాంగంపట్ల, ముఖ్యంగా పేద రైతాంగంపట్ల అనేక సంవత్సరాలుగా, దశాబ్దాలుగా అనుసరిస్తున్న పాత విధానమే పునశ్చరణ అవుతోంది తప్ప క్రొత్తగా ఏమి తృప్తి కలగడం లేదు. వారు సమాధానం చెప్పారు "అనావృష్టి ఫలితంగా డిసెంబరు వరకు కో-ఆపరేటివ్ రుణాలు వసూలు చేయవద్దు" అని అన్నారని. డిసెంబరు తరువాత ఏమి పంటలు పండుతాయి? జనవరి నుండి మార్చి వరకు కో-ఆపరేటివ్ రుణాలు వసూలు చేయలేదు. తరువాత చేశారు. ఒకసారి వర్షాకాలంలో వర్షాలు లేకపోవడం వల్ల చెరువులో నీరు లేకపోతే డ్రై పంటలు కూడా పూర్తిగా ఎండిపోతే ఆ సంవత్సరం వసూలు చేస్తే న్యాయం ఎక్కడ నుండి వస్తుంది? ఆ సంవత్సరం కన్వర్ట్ చేశారు కానీ పాత బకాయిలు వసూలు చేయండని అన్నారు. ఆ సంవత్సరం పంటలు నష్టపోతే బకాయిలు చెల్లిస్తాడా సామాన్య రైతు? పాత పంట నుండి పాత బకాయిల కోసం బ్యాంక్‌లో దాచుకున్నాడు రైతు! రైతు వ్యవసాయంలో ఆ సంవత్సరం పండితేనే పాత బకాయిలు తీర్చగలడు. కాబట్టి పాలసీ పూర్తిగా రైతుకు వ్యతిరేకంగా అస్తవ్యస్తంగా వుంది. పేద వారిని నిర్బంధ పెట్టకుండా పెద్ద రైతుల నుండి వసూలు చేయండని మనవి. కానీ జరిగేది ఏమిటంటే పేదవాళ్ళను నిర్బంధం చేస్తున్నారు. పెద్దవాళ్ళ ఆస్తులను జప్తు చేసింది లేదు, పెద్దవాళ్ళ మీద నిర్బంధం లేదు. అన్ని జిల్లాలను తీసుకోండి. ఉదాహరణకు కరీంనగర్. అన్ని జిల్లాలలోను అధికారులు జీప్ తీసుకువెళ్ళి పేదవారి సామాను, ముంత, చెంబు జప్తు చేయడం ద్వారాలు పీక్కుపోవడం చేస్తున్నారు. కనుక ప్రభుత్వం రైతుల రుణాలపట్ల తీసుకోవలసిన సరికొత్త దృక్పధం ఖచ్చితంగా తీసుకోవడం ఎప్పుడు ప్రారంభిస్తుంది? ఏది ఏమైనా ఈ రుణాలు మాఫీ చేయడానికి, వసూలు నిర్ణయించడానికి ఏమయినా ఖచ్చితమైన నిర్ణయాలు చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇక్కడ నేను చెప్పిన ప్రకారం బకాయిలు అంటే విల్‌ఫుల్ డిఫాల్టర్స్ వస్తారు. రెండు, మూడు, నాలుగు సంవత్సరాలుగా యీ లోన్స్ అడగకపోవడం వల్ల విల్‌ఫుల్ డిఫాల్టర్స్‌గా పరిగణించబడుతున్నారు. విల్‌ఫుల్ డిఫాల్టర్స్ ఎవరయితే వుంటారో........

డా॥ వై. యస్. రాజశేఖర్‌రెడ్డి :— అధ్యక్షా, మూడు, నాలుగు సంవత్సరాలుగా ఖచ్చితంగా, కంటిన్యుయస్‌గా డ్రౌట్ వుంది. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా? మూడు నాలుగు సంవత్సరాల నుంచి పాత బకాయిలను కొత్త బకాయిలుగా మారుస్తున్నామంటే ఎట్లా? కరువు వచ్చినప్పుడు ప్రభుత్వం రైతులకు చేస్తున్న సహాయం నిజంగా చాలా తక్కువ. మూడు, నాలుగు సంవత్సరాలుగా కంటిన్యుయస్‌గా కరువు వున్నప్పుడు, యీ రోజు ఏ విధంగా తెచ్చి కడతారు? కో-ఆపరేటివ్ రుణాలను ప్రత్యేకంగా మాఫీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. పాత రుణాల విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్ష, రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చిన సూచనను ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీనికి సంబంధించినంత వరకు నాబార్డ్‌ను ఎన్‌సల్ట్ చేయవలసి వుంది. పూర్తిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్ష, మంత్రిగారు డిసెంబరు వరకు కలెక్ట్ చేయ వద్దని ఆర్డర్స్ ఇచ్చామని చెప్పారు. ఆ ఆర్డర్స్ యెక్కడికి పోతున్నవో తెలియదు

10-00 a m. కానీ, కలెక్షన్స్ చేయడం మాత్రం ఖచ్చితంగా జరిగింది. లాస్ట్ ఇయర్ అక్టోబరు, నవంబరు మాసాలలో జరిగాయి. ఈ సంవత్సరం వర్షం లేక ఆధారపడినటువంటి పంటలు ఎక్కువ ప్రాంతాలలో పూర్తిగా నాశనం అయిన పరిస్థితి ఎవరికి తెలియనిది కాదు? అందరికీ తెలిసినదే. త్రాగడానికి నీళ్ళులేని గ్రామాలు కూడా చాలా ఉన్నాయి. ఎస్యూర్డు వాటర్ సప్లయి ఉన్నటువంటి చోట పంటలు పండి వుండవచ్చును. పంటలు పండని ప్రాంతాలలో చిన్నరైతులను ఇబ్బందిపెట్టి కో-ఆపరేటివ్ సొసైటీలవారు కాని బ్యాంకులవారు కాని ఆక్షన్సు పెట్టి లోన్సును కలెక్టు చేయడం జరుగుతున్నది. అందు చేత మంత్రిగారు ఈ హౌసులో ఈ సంవత్సరం అటువంటి అప్పులు వసూలు చేయడం లేదని ఎస్యూరెన్సు ఇస్తే అది అమలు జరుగుతుంది. మంత్రిగారు దానికి ఆర్డర్సు ఇస్తా నని ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :— The issue is about the present arrears and the old arrears and during the last four years, there was drought but still they were collecting. That is the main contents of the Short Notite Question. Now he is answering.

శ్రీ వై. రామకృష్ణుడు :— జూన్ నెలాఖరుతో కో-ఆపరేటీవ్స్ రికవరి సీజను అయిపోతుంది. ఇప్పుడు ప్రత్యేకంగా లోనింగు ప్రోగ్రాం వుంది కాని రికవరి ప్రోగ్రాము లేదు. ఇప్పుడు యీ రికవరీస్ జరగడం లేదు. అటువంటి స్పెసిఫిక్ ఇన్సిడెంట్సు వుంటే నా దృష్టికి తీసుకొని వస్తే నేను ఆదేశాలు ఇస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ సందర్భంలో స్పెసిఫిక్ ఇన్సిడెంట్సు చెప్పవలసిన పనిలేదు. ఇది సర్వసామాన్యంగా జరుగుతున్నటువంటి వ్యవహారమే. అప్పుల వసూళ్ల వాయిదాకు ఇచ్చిన ఆదేశాలు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులకు వర్తించవని మా జిల్లా అధికారులు నాకు స్వయంగా చెప్పారు. దీనికి రిజర్వు బ్యాంకు లింక్సు వున్నా యని చెప్పారు. పేదవారినుంచి పాడిపశువులు, తలుపులు, మోటార్లు మొదలైనవన్నీ జప్తు చేస్తున్నారు అందుచేత మీరు పంపించిన ఆదేశాల కాపీలను మాకు ఇస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ ఇనస్ట్రక్షన్సు లాంగ్ టరం లోన్సుకు అప్లయి కావు. అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకుల లాంగ్ టరం లోన్సుకు వర్తించవు. షార్టు టరం లోన్సు వరకు ప్రభుత్వం కన్‌సెషన్సు ఇస్తున్నది. గౌరవసభ్యులు చెప్పి నట్లు లాంగు టరంకు కన్‌సెషన్సు లేవు. ఇనస్ట్రక్షన్సు కాపీ కావాలని అంటే ఆ గౌరవసభ్యులకు నేను అందజేస్తాను.

శ్రీ జి. అచ్యుతకుమార్ :— రైతులు వేరే బ్యాంకులలో లోను తీసుకోవాలని అంటే సొసైటీ నుంచి నో డ్యూ సర్టిఫికేట్ కావాలి. ఆ నో డ్యూ సర్టిఫికేట్సు కొంత మంది వెయిట్ సెక్రటరీస్, వి.డి.ఓస్ ఇస్తున్నారు, కొంతమంది ఇవ్వడం లేదు. అందుచేత దానిమీద ఎటువంటి చర్య తీసుకుంటారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— దానికి సంబంధించి నాకు వివరాలు ఇస్తే నేను అధి కారులను అడుగులాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అప్పు వసూలు చేసేప్పుడు ఆయిల్ ఇంజన్సు, ఎడ్లు, వ్యవసాయానికి ఉపయోగించే పరికరాలను జప్తు చేయకూడదని ఇదివరకు ఆదేశం ఉంది. ఈనాడు దానికి విరుద్ధంగా ఆయిల్ ఇంజన్సు, ఎడ్లు వ్యవసాయ పరికరాలను జప్తు చేస్తు న్నారు. దానివల్ల రైతులు మళ్ళీ వ్యవసాయం చేసుకునే అవకాశం లేకుండా పోతున్నది. అందుచేత వారు ఆ విధంగా వ్యవసాయ పరికరాలను జప్తు చేయకుండా ప్రభుత్వం గట్టి ఏర్పాట్లు చేస్తుందా? గత 3, 4 సంవత్సరాల నుంచి కరువును ఎదుర్కొంటున్నాము. ఈ సంవత్సరం యీ కరువు బాధ ఇంకా ఎక్కువ అయింది. అందుచేత చిన్నకారు, సన్నకారు రైతులు కట్టవలసిన అప్పులను మొత్తం మాఫీ చేస్తారా? మహారాష్ట్ర, తమిళనాడులలో మాఫీ చేశారు. ఈ ప్రభుత్వం ఆ రకంగా యెందుకు ఆలోచన చేయడం లేదు?

శ్రీ వై. రామకృష్ణుడు :— వ్యవసాయ పరికరాలకు సంబంధించి సభ్యులు చేసిన సూచన బాగున్నది. వాటి విషయంలో ముందుకు వెళ్ళవద్దని ఇనస్ట్రక్షన్సు ఇస్తాను. మహారాష్ట్రలో వున్న పద్ధతిని చూసిన తరువాత ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయల్పాడు) :— దీర్ఘకాలిక అప్పులు ఇచ్చే అగ్రి కల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులలో కన్‌వర్షన్సు లేవని అన్నారు. లాంగ్ టరం లోన్సును షార్టు టరం లోన్సుగా కన్‌వర్షన్స్‌ను చేయవచ్చు. లాంగు టరం లోన్సు అగ్రికల్చర్ డెవప్‌మెంటు బ్యాంకు ఇచ్చి దానిని రీపేస్ చేయడంవల్ల రిజర్వు బ్యాంకు అభ్యంతరం లేదు. అందుచేత రిఫేజ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? 10 కంతులు ఉంటే 12 కంతులుచేసి చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— శ్రీ అమరనాథరెడ్డిగారు చెప్పినదాని గురించి నేను సమాధానం చెప్పాను. ప్రభుత్వం ఏవిధంగా చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. నాబార్డు వాళ్ళను కన్‌సల్టుచేసి చేస్తాము. దీనిని ఎగ్జామిన్ చేస్తున్నాము. రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. సత్యనారాయణ :— 1966 నుంచి 1971 వరకు అగ్రికల్చర్ డెవలప్ మెంటు బ్యాంకు అధ్యక్షులు బినామీ పేర్లతో లోన్సు ఇచ్చినట్లు వ్రాసి తీసుకున్నారు. తరువాత జపులు చేసారు.

Mr. Speaker : This question does not arise.

శ్రీ వి. శ్రీరాములు (సిద్ధన్నపేట) :— వరంగల్ జిల్లాలో రైతులయొక్క ఇంప్లి మెంట్సునుజప్తు చేసారు. రైతులు రకరకాలుగా కరువుకు గురిఅవుతున్నారు. అందుచేత ప్రభుత్వాధికార్లకు రైతుల ఇంప్లిమెంట్సు జోలికి పోవద్దని రిటన్ ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా?

(జవాబు లేదు)

శ్రీ ఓ. చిన్నసుబ్బయ్య (ఇందుర్తి) :— తెలంగాణా ఏరియాలో స్మాల్ ఫార్మ ర్సుకు లోన్సు ఇవ్వడం జరిగింది. దానికి అసలు కన్నా మిత్తి ఎక్కువ అయింది. అందుచేత ఆ మిత్తిని మాఫీచేసి అసలును ఇన్‌స్టాల్‌మెంట్సులో వసూలు చేస్తారా? కనీసం ఒక ఎస్.సి., ఎస్.టి.లకు అయినా ఇంప్లిమెంటు ఇవ్వటాన్ని చూస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను స్పష్టంగా చెప్పాను, ఆనాడు వచ్చిన సమస్య. మూడు సంవత్సరాలు నుండీ వాయిదాల కింద కొన్ని వసూలు చేయవలసినవి సీజనాలి టీలో కొంచెం వసూలు చేశారు. లాంగ్ టరమ్ లోన్సు ఎలా చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది

డా॥ యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— మూడు సంవత్సరాల నుంచి కరువు ఉన్నందువల్ల వడ్డీ చేసే విషయం ఆలోచన చేయాలని అన్నారు. ఇప్పుడు లోనింగ్ జరుగుతున్నది. కాబట్టి అప్పటి లోన్ యీ సంవత్సరం లోనింగ్ క్రింద మార్పు చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— కన్వర్షన్ ఆల్ రెడీ చేయడం జరిగింది. ఈ సంవ త్సరం యిప్పటికే లోన్ రు. 100 కోట్ల వరకు యివ్వడం జరిగింది. రు. 140 కోట్లు టార్గెట్ అయితే రు. 100 కోట్ల వరకు యివ్వడం జరిగింది.

190—C

Spent of Welfare Fund by A.P. Paper Mills, Rajahmundry

SNQ. 1358-L :Sri M.V.V. Rama Rao (Ramachandrapuram): Will the Minister for Labour be pleased to state :

a) Whether it is a fact that the Andhra Pradesh Paper Mills, which is under private management at Rajahmundry has to incur nearly Rs. 30,00,000/- per annum for the Welfare Fund for various Welfare programmes in that area;

b) If so, the amount spent by them for the above purpose; and

c) whether detailed particulars will be furnished?

కార్మికశాఖా మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :

ఎ) రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లువారు తమకు ప్రత్యేక సంక్షేమనిధి ఏదీలేదని తెలియజేశారు.

వి) క్యాంటీనులో సరఫరా చేసే తినుబండారాలపై సబ్సిడీ, యూనిఫారం, బూట్లు, రిక్రియేషన్ సదుపాయాలు మొదలగు వాటికోసం 30-6-1984తో అంతమైన ఆర్థిక సంవత్సరంలో రూ. 25.89 లక్షలు ఖర్చు అయింది. గ్రూపు ఇన్సూరెన్సు, ఐ ఎస్ ఐ., గ్రాట్యుయిటీ, సూపరాన్యుయేషన్ నిధికి చెల్లించే విరాళాలమీద 40.92 లక్షల రూపాయల మొత్తాన్ని కూడా వెచ్చించడం జరిగింది.

శ్రీ యం వి.వి. రామారావు :— యాజమాన్యం పక్షపాతంతో తమ రాష్ట్రం రాజస్థాన్ కు ఈ వెల్ఫేర్ ఫండ్ తరలించిన మాట వాస్తవమా? ఆ నిధిలో మన ప్రతినిధులు వున్నారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— దానికి సంబంధించిన సమాచారం అదనంగా ప్రశ్న వేస్తే తెప్పించటం జరుగుతుంది. ఇన్సూరెన్స్ ఫండ్ గురించి ఇక్కడ అడగడం జరిగింది - దానికి సమాధానం చెప్పాను. దాని సంక్షేమ నిధిలో రాష్ట్ర ప్రతినిధులు ఎవరూ లేరు.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్ రావు :— ఈ పేపర్ మిల్స్ వారు లక్షలాది రూపాయలు లాభాలు గడిస్తున్నారు కాబట్టి వారు పనివారి సంక్షేమానికి ఖర్చు పెట్టవలసి వుంటుంది. ప్రభుత్వానికి ఈ ప్రయివేట్ సంస్థ మీద అదుపు లేదు. వారు విశృంఖలంగా చేస్తున్నారు. వారు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న అన్ క్వాలిఫైడ్ వారిని ఉద్యోగాలలోనికి తీసుకుంటున్నారు ఇక్కడి క్వాలిఫైడ్ వారిని కాదని. పని చేసే కార్మికుల పిల్లలకు స్కూలుకు కూడా ఖర్చు పెట్టడం లేదు. రాజమండ్రిలో రోడ్లకు కూడా ఖర్చు పెట్టడం లేదు. అటువంటి కార్యక్రమాలకు ఈ కంపెనీ ఖర్చుపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఎంప్లాయ్ మెంట్ విషయంలో చాలా లోటుపాట్లు జరుగుతున్నాయి- సవరించాలి. వచ్చే లాభాలు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీనిపై సరైన అదుపు వుండే విధంగా చర్య తీసుకోవాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అక్కడ స్థానికంగా సంక్షేమ కార్యక్రమాలు యజమానులు చేపట్టాలని సూచించడం జరిగింది. ప్రభుత్వ పరంగా దర్యాప్తు చేసి, నివేదిక తెప్పించి, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— మంత్రి సమాధానంలో సంక్షేమ నిధి యేమీ లేదు అని వారు తెలిపారు అని అంటున్నారు. వారు నిధి నెలకొల్పారు - అందులో నుంచి కార్మికులకు ఖర్చు చేస్తున్నది యేమీ లేదు. రాజమండ్రిలో వారు చేసే కార్యక్రమాలు యేమీ లేవు. వారు నడుపుతున్న వాహనాలవల్ల చెడిపోతున్న రోడ్లను కూడా వారు మరమ్మత్తు చేయడం లేదు. కార్మికుల పిల్లలకు స్కూలు బస్సు కూడా వేయడం లేదు. మంచినీరుకు కూడా వారు టాక్స్ వసూలు చేస్తున్నారు. ఈ సంక్షేమ నిధి ఇతర రాష్ట్రాలకు తరలించి ఖర్చు పెడుతున్నారు. నిధి లేదు అనడం అవాస్తవం. పేపర్లలో కూడా యీ విషయం వచ్చింది. బోర్డులో 30 శాతానికి ఎక్కువ ప్రభుత్వ

వాటా వుంది. ప్రభుత్వం చర్య తీసుకోకపోతే - ఉద్యోగుల విషయంలో ఈ నిధి విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అక్కడ స్థానికంగా ప్రభుత్వ పరంగా రోజు వారీ జరుగుతున్న కార్యక్రమాలలో వారిని నియమించాలని సూచించారు. సంక్షేమ నిధులు పెరే రాష్ట్రానికి లించారు అని చెప్పారు. ప్రభుత్వం చర్య తీసుకుని - సంక్షేమ కార్యక్రమాలు జరిగేటట్లు - ఉద్యోగులకు న్యాయం జరిగేటట్లు - ప్రభుత్వం చర్య తీసు కుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— రు. 30 లక్షల రూపాయలు సంక్షేమ నిధి పేరులో వున్న డబ్బు దుర్వినియోగం జరిగినట్లు ప్రశ్నలో వుంది - అది వాస్తవం కాదు అంటు న్నారు మంత్రి. వాస్తవం కాదు అనేటంటే దాని పైన దర్యాప్తు చేసి సభ ముందు వుంచుతారా? ఆ యాజమాన్యం అనేక విధాల ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. రు. 400 జీతం ఇచ్చి రు. 2000 అని వ్రాయించుకోవడం, గ్రాడ్యుయేట్స్‌కు కూడా రు. 200, 300 జీతం ఇవ్వడం జరుగుతున్నది. ఎంక్వయిరీ చేసి, ఆ ఎంక్వయిరీ రిపోర్టు టేబుల్ మీద వుంచుతారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— వారు సూచించినట్లు - స్థానికులకు ఉద్యోగాల విష యములో అవకతవకలు జరుగుతున్నాయి అని చెప్పారు. ప్రభుత్వ ప్రతినిధిని పంపి, దర్యాప్తు చేసి, ఆ నివేదిక ప్రకారం తగిన చర్య తీసుకుంటాము.

Privilege Motion against Sub-Inspector and Circle-Inspector of Police, Banaganapalli - given notice of by Sri K. Rambhoopal Reddy, M.L.A.

Mr. Speaker :— The notice of privilege motion given notice of by Sri Rambhoopal Reddy, M.L.A., against the Circle-Inspector of Police and Sub-Inspector of Police, Banaganapalle. The member has stated that on 5-8-1985, the Circle-Inspector of Police and the Sub-Inspector of Police, Banaganapalle who were in a drunken state tresspassed into his residence at Banaganapalle and abused him with derogatory language.

"నీవు ఎం.ఎల్.ఏ. అయితే నాకేమి భయం? నిన్ను వారెంట్ లేకుండా అరెస్ట్ చేస్తాను. మీ అసెంబ్లీ వారు యేమీ పీక్కోరు" అన్నాడు. Now, this has been referred to the privileges committee.

Notice of Adjournment motion given notice of by Dr.Y.S. Rajasekhara Reddy and other M.L.As.

Mr. Speaker :— Now, the notice of adjournment motion given notice of by Dr. Y. S. Rajasekhara Reddy, M. L. A., and

others. It is stated that the Government is trying to supersede some municipalities which are not politically aligned........ Such things are taking place in case of Tadipatri and Zaheerabad municipalities. It is in the nature of expressing misapprehensions. Nothing has occured and does not refer to anything that has happened recently. The matter can be raised during discussion on Demands for Grants. As such, the notice is disallowed.

శ్రీ సి. విఠల్ రెడ్డి :— 329 క్రింద అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చినాము. సమన్వయం కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో మన తీవ్రవాదులు మన బస్సులను ధ్వంసం చేస్తున్నారు రైళ్ళను ఆపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— అది మీరు సెక్షన్‌లో తెలుసుకోండి? మీకు అసెంబ్లీ సెక్రటరీ ద్వారా సమాచారం వస్తుంది? ఇక్కడ దానిని రెయిజ్ చేస్తే యెట్లా?

శ్రీ సి. విఠల్ రెడ్డి :— తమకు యిచ్చినాము.

మిస్టర్ స్పీకర్ :— నాకు యిస్తే అక్కడకు పంపించి వుండవచ్చును. అక్కడ యేమి అయిందో తెలుసుకోండి. మీకేమైనా అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి జవాబు వచ్చిందా?

శ్రీ సి. విఠల్ రెడ్డి :— రాలేదు. తీవ్రవాదులు మన బస్సులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసు వారి చర్యలు యేమీ లేవు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— నేను, జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగారి పైన ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ద్వారా అప్పాయింట్‌మెంట్స్ జరగడం గురించి ఒక ప్రివిలైజ్ మోషన్ యిచ్చినాము. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తూ డైరెక్టు అప్పాయింట్ హైకోర్టులో స్టే వుంటే, గవర్నమెంట్ ఆ స్టే వెకేట్ చేసిందని, యిక మీద ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ద్వారానే ఎంప్లాయిమెంట్ జరుగుతుందని చెప్పినారు. అప్పటికి స్టే వెకేట్ కాలేదు. కాబట్టి దీనిని బ్రీచ్ ఆఫ్ ప్రివెలేజ్ క్రింద నోటీసు యిచ్చి వున్నాము. ఇంకొకటి యేమిటంటే ముఖ్యమంత్రిగారు బయట ప్రకటన చేసిన దానిని కూడా 329 క్రింద నోటీసు యిచ్చినాము. అది కూడా పరిశీలించి వీటిని వెంటనే టేకప్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య :— జర్నలిస్టులు తమ డిమాండ్స్ గురించి నగర వీధులలో ప్రదర్శనలు జరుపుతున్నారు. అది అర్జంట్ మేటర్ కాబట్టి దీనికి 329 క్రింద నోటీసు యిచ్చి వున్నాను. దీనిని టేకప్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఎస్.

శ్రీ కె. వీరయ్య :— మేము కూడా 329 క్రింద నోటీసు యిచ్చి వున్నాము.

మిస్టర్ స్పీకర్ :— ఐ విల్ టేక్.

Dr. Y.S. Rajasekhara Reddy :— On this adjournment Motion the Speaker was pleased to observe that this is not a matter of urgent public importance right now. మేము యిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మొదటి పేరా వరకు చదివినారు. రెండవ పేరా చదవలేదు. ఇప్పుడు అర్జంట్ పబ్లిక్ ఇంపార్టెన్స్ అనడానికి– Under rule 72 of the Andhra Pradesh municipalities Act, the Municipal Council when it passes a unanimous resolution to shift a particular officer, to transfer a particular officer, the Government has got no other go. The Government is statutorily bound to oblige the municipal council. Unfortunately, here in Tadipatri మున్సిపాలిటీలో యేమి జరుగుతున్నదంటే తాడిపత్రి మునిసిపాలిటీ మున్సిపల్ కమీషనర్‌ను మార్చమని పోయిన నెల 7వ తేదీన పంపిన ఏకగ్రీవ రిజల్యూషన్‌ను యీనాడు డి.ఎస్. ఫైల్ మీద సంతకం పెట్టినారు. అట్లాగే సెక్రటరీ దిస్ హేజ్ టు బి డన్ అని ఫైల్ మీద సంతకం చేయడం జరిగింది. మరి మినిస్టరు గారు దానిని దగ్గర పెట్టుకొని యేదో విధంగా దీనిని కాలయాపన చేయాలనే ఉద్దేశంతో ఆపి వుంచినారు. ఇన్ని రోజులు ఆ మున్సిపల్ కమీషనరును వాడుకొని అక్కడ ఏదో ఒక ఇరెగ్యులారిటీ జరగనిది జరిగిందని చూపించి ఆ మున్సిపాలిటీని సూపర్‌సీడ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా పొలిటికల్ మోటివ్‌తో జరుగుతున్న పరిస్థితి యిది అని చెబుతున్నాను. ఇది ఆర్డర్‌లో లేదని చెప్పడానికి వీలు లేదు. ఇది ఆర్డర్‌లో లేదని చెబితే, మీరు మమ్ములను 30 మందిని లేచి నిలబడమని అడిగితే మేము 30 మంది లేచి యీ అడ్జర్న్‌మెంట్ మోషన్ కోసం లేచి నిలబడగలిగితే దీనికి లీవ్ గ్రాంట్ చేయవలసిన అవసరం వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వీరయ్య :— అధ్యక్షా, తమ రూలింగ్ ఇచ్చిన తర్వాత దీని మీద మరల డిస్కషన్‌కు వీలు లేదు. 30 మంది అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద లేచి నిలబడే ప్రసక్తి లేదు.

శ్రీ వి. శ్రీరాములు :— బంజారాహిల్స్‌లో జరిగిన సంఘటన గురించి 329 క్రింద నోటీసు యిచ్చి వున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— Please do not intervene like this.... I will read out the provisions of the rules. Rules 67 states: 'The Speaker if he gives consent under rule 63 and holds that the motion proposed to be

discussed is in order shall after the questions and before the list of business is entered upon call the member concerned who shall rise in his place and ask for leave to move the adjournment of the House". You have been referring to 30 members. Please read out, I would like to be benefited by your reading. Under what provision you say that........

Dr. Y. S. Rajasekhara Reddy :—Rule 64 : Notice of an adjournment motion in triplicate addressed to the Speaker, the Minister concerned and to the Secretary shall be given to the Secretary one hour before the commencement of the sitting on the day on which the motion is proposed to be made. Rule 67 says : "The Speaker if he gives consent under rule 63 and holds that the motion proposed to be discussed is in order shall after the questions. జీరో అవర్‌లో అడితీసుకోవాలని. Provided further that where the Speaker has refused his consent Under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may if he thinks it necessary read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order. If objection to leave being granted is taken the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places and if not less than one tenth of the total membership of the Assembly rise accordingly the Speaker shall intimate that leave is granted. If less than one-tenth of total membership of the Assembly rise the Speaker shall inform the member that he has not the leave of the House. కనుక మాకు లీవ్ రావాలని అంటే మీరు మమ్ములను 30 మందిని లేచి నిలబడమని అడిగితే మేము 30 మంది లేచి నిలబడగలిగితే the leave is to be granted.

Mr. Speaker :— As you have read rule 64, you please read 65 (iii). The motion shall be restricted to a specific matter of recent occurrence." No occurrence has taken place.

Dr. Y.S. Rajasekhara Reddy :— I beg to differ. It is a specific matter of recent occurrence which is occurring.......

Mr. Speaker :— I am coming to that. You can again place all those facts. See also 65 (iv). The motion shall not anticipate a matter which has been previously posted for consideration. Now, when once I permit you to move the motion, somebody objects: it is only when I permit your motion to be taken up, if objection of leave being granted is taken up, then the question of 30 members or whatever it is comes. Not before that. Suppose, on account of your

adjournment motion, if I am satisfied that there is a case and I permit you to raise the question then the members will rise........

Dr. Y.S Rajasekhara Reddy :— This is not of recent occurrence అని అన్నారు. This is of recent occurrence and as it is ...... గో ఆన్ గోయింగ్ పరిస్థితి యిది. దీనిని గురించి ఏంటిసిపేషన్‌గా మేము అంటున్నామని అనుకోవలసిన పని లేదు. ఈ రెజొల్యూషన్ కూడా నేను ప్రెజెంట్ చేస్తున్నాను. ఈ యునానిమస్ రెజొల్యూషన్ తాడిపత్రి మున్సిపాలిటీ వారు ప్రెజెంట్ చేసినప్పుడు అది రీసెంట్ అక్యురెన్స్ అవునా? కాదా అనేది దీనిలో గుర్తించవలసిన అవసరం వుంటుంది. అటువంటప్పుడు లీవ్ గ్రాంట్ చేయవలసిన అవసరం వుంది. గ్రాంటు చేయకుండా పోవడానికి అవకాశం లేదు. డెమొక్రటిక్ పద్ధతిలో ఎలెక్టు అయినటువంటి వాటిని ప్రభుత్వము డౌన్ అప్ చేయడానికి ఆర్బిట్రరీగా ప్రయత్నం చేసేటప్పుడు Do you genuinely feel that there is no public importance to this issue Sir? దీనిని తప్పకుండా అడ్మిట్ చేయవలసిన అవసరము వుంది. దీని మీద ఎవరైనా అబ్జక్షన్ రైజ్ చేస్తే మేము చెప్పడానికి సిద్ధముగా వున్నాము.

10-30 a.m. శ్రీ యం. బాగారెడ్డి :— మునిసిపల్ ఎట్టులో - మునిసిపల్ కౌన్సిల్‌లో మెజారిటీ పార్టీ రిజల్యూషన్ పాస్ చేసినప్పుడు కమీషనరును అచ్చట నుండి బదిలీ చేయమని వారు రిజల్యూషను పాస్ చేస్తే ఆ విధంగా వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని మేండేటరీగా ప్రొవిజను వుంది. తాడిపత్రి మునిసిపాలిటీలో మునిసిపల్ కౌన్సిల్ మునిసిపల్ కమీషనరును ట్రాన్స్‌ఫర్ చేయమని కౌన్సిల్ రిజల్యూషన్ పాస్ చేసినప్పుడు ఆ విధముగా ట్రాన్స్‌ఫర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. ఆ విధంగా ప్రభుత్వము బాధ్యత వుంది. యాక్టు ప్రకారము దీనిని ప్రభుత్వము పాటించకపోతే మనం సవరించుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వము దీనిని పాటించి తీరవలసిందే. మూడు నెలలు అయినా దీని మీద చర్యలు తీసుకొనకపోతే నిరాశచెంది గౌరవ సభ్యులు ఇక్కడ అడ్జర్న్‌మెంట్ మోషను తీసుకురావలసి వచ్చింది. ఈ విధముగా తాడిపత్రి విషయములోనే కాదు, మా మునిసిపాలిటీ విషయములో కూడా ఈ విధముగానే వ్యవహరించారు. ఆ విధముగా ట్రాన్స్‌ఫర్ చేయకపోవడం చాలా విచారకరం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, దీనికి ఒక సూత్రము ముడిపడి వుంది. మునిసిపల్ కార్పొరేషన్స్‌లో యేదయినా రిజల్యూషన్స్ పాస్ చేసినప్పుడు- అధ్యక్షులు తమ పార్టీకి సంబంధించిన వారు లేరని అటువంటి మునిసిపాలిటీలను రద్దు చేయడం వంటి నిర్ణయాలు నిర్వహించుకునిపోతూ ఆ విధముగా తమ పార్టీ సంఖ్యా బలాన్ని పెంచుకోవడం మొదలైన విషయాలు - ప్రజాస్వామ్య పద్ధతులలో యెన్నికై ప్రజాస్వామ్య పద్ధతులలో పరిపాలన సాగిస్తున్నటువంటి మునిసిపాలిటీలను అప్రజా

స్వామిక పద్ధతులలో యేదో ఒక నెపముతో రద్దు చేయడం ఇదివరలో జరిగింది. కాని యేదైనా ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసే పద్ధతులలో జరగాలి. తీవ్రమైన దుర్వినియోగం జరిగి ప్రజలకు విరుద్ధంగా చేస్తే, ప్రజావసరాలకు కావలసినటువంటి అవకాశాలు సరిచేయకపోతే అటువంటివి యేవైనా ఒకటి, రెండు, మూడు చేసినట్లయితే అర్థము వుంది కాని ప్రజాస్వామ్య పద్ధతులలో యెన్నికొని ప్రజాస్వామిక పద్ధతులతో నడుస్తున్నటువంటి మునిసిపాలిటీలను తమ పార్టీ స్వార్థము కోసము ఆ విధముగా మునిసిపాలిటీలను రద్దు చేసుకుంటూపోతే అది అప్రజాస్వామికమే అవుతుంది. ప్రజాస్వామిక పద్ధతులలో యెన్నుకొన్న తరువాత వాటి జీవన ప్రమాణము పూర్తికాక మునుపే వాటిని రద్దు చేయడం వంటి చర్యలు తీసుకోరాదు. అటువంటి దురుద్దేశ్యపూరిత చర్యలను పూనుకోరాదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పురపాలక శాఖా మాత్యులను మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— రాదిపత్రి మునిసిపాలిటీ నా కాన్‌స్టిట్యూయన్సీ క్రిందకు వస్తుంది. అక్కడ మునిసిపల్ కమీషనరు యే మాత్రము కౌన్సిల్‌తో సహకరించడం లేదు. వారికి వ్యతిరేకంగా రిజల్యూషన్ పాస్ చేశారనే ఉద్దేశ్యంతో పాకీపని వారికి జీత భత్యాలు యివ్వకుండా, చార్జ్ హాండ్ ఓవర్ చేయకుండా, లీవ్‌లో పోవడం ఇట్లాంటి అవకతవకలు చేస్తున్నారు. నేను మునిసిపల్ మినిస్టరు గారిని రెండు, మూడు సార్లు కలిసి యీ విషయం చెప్పాను. మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తే వారు టైము కావాలని అంటున్నారు. డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, జాయింట్ సెక్రటరీ, సెక్రటరీగారు కూడా రికమెండ్ చేశారు. కాబట్టి ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సభ్యులు ఇక్కడ చర్చించేందుకు అవకాశం కలుగచేయాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— అధ్యక్షా, మునిసిపాలిటీలలో మన పార్టీ ప్రాబల్యం లేదనే నెపముతో డెమొక్రటిక్ పద్ధతిలో యెన్నికైన మునిసిపాలిటీలను ఈ విధముగా రద్దు చేసుకుంటూపోతే మనం యెక్కడకు పోతున్నామో, మన ప్రజాస్వామ్యం యెక్కడకు పోతున్నదో ఆలోచించాలి. కేంద్రము కూడా రాష్ట్రంలో మన పార్టీ లేదని ఈ ప్రభుత్వాన్ని రద్దు చేయడం కోసము దారి తీయవచ్చు. ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమైన చర్యలకు దిగకుండా ప్రజలు యెన్నుకున్న మునిసిపాలిటీలను, ప్రజలకు స్వేచ్ఛ యిచ్చి యెన్నుకున్న మునిసిపాలిటీలను— రాజేశ్వరరావు గారు ఇందాక చెప్పినట్లు — ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే ప్రజలకు భిన్నంగా ప్రవర్తించినట్లయితే అది ప్రజాస్వామిక పద్ధతి అనిపించుకోదు. ఏది యేమైనా నోటీసు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి గాని మా పార్టీ

అక్కడ రూలింగ్‌లో లేదు కాబట్టి యేదో నెపము పెట్టి రద్దు చేయడం అనేది అప్రజాస్వామికమే అవుతుంది.

డా॥ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి :— యాక్టులో వున్న ప్రొవిజను ప్రకారం The Government is under statutory obligation to transfer the Officer. కాని అట్లాగ చేయడం లేదు. The Government has flouted the rules.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన దానిలో యేకీభవిస్తున్నాను. ఇట్లాంటి సంఘటనే మా ఒంగోలు మునిసిపాలిటీలో జరిగితే యీ రోజు వరకు ఆ కమిషనరును ట్రాన్స్‌ఫర్ చేయకపోవడం అన్నది జరుగుతున్నది. తప్పకుండా ఈ మోషను ఎలౌ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :— అధ్యక్షా, విజయవాడ మునిసిపాలిటీ విషయంలో ఇట్లాగే జరిగింది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషను స్పెషల్ ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేయకుండా చాలా అవస్థలు పెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో జరిగిన లోపాలు ఈ ప్రభుత్వములో జరగాలని ఎవరూ అనుకోరు. అనుకోకూడదు. ఎన్నుకొన్న మునిసిపల్ కౌన్సిలు మునిసిపల్ కమిషనరును ట్రాన్స్‌ఫర్ చేయమని రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపితే చట్టపరంగా ప్రభుత్వం డిస్‌క్రిషన్ ఉపయోగించి ఎన్నుకొన్న సంస్థకు గౌరవము యివ్వడం మంచిది. క్రొత్త సమస్యలు తీసుకు రావడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :— ఇందులో రెండు ఇస్యూస్ వున్నాయి. ఒకటి Government is trying to supersede the municipal council. It is a mere apprehension. గవర్నమెంటు యివ్వడానికి వీలు వుంటుంది. రెండవ ఏస్పెక్టు యేమిటంటే It should be a recent occurence. ఇక్కడున్న రెండు ఏస్పెక్ట్సు యేమిటంటే ఒకటి మునిసిపాలిటీ రెజొల్యూషన్ పాస్ చేసింది. దానిని గురించి ప్రభుత్వము చర్య తీసుకోలేదు అనేది రెండవది. చర్య తీసుకొన్న తరువాత ఆర్గ్యుమెంటుకు అవకాశముంది. ఇక్కడ డిలే అయిందనే ఉద్దేశంగా అంటున్నారు. ఇపుడు డిమాండ్స్ వస్తున్నాయి కాబట్టి, దాని మీద క్షుణ్ణంగా డిస్కస్ చేయండి. There cannot be any adjournment motion on this count.

డా॥ వై.యస్. రాజశేఖరరెడ్డి :— ఈ రెజొల్యూషన్ లాస్ట్ మంత్ 7వ తేదీన పాసయింది. ఇంకా యెన్ని నెలలు పడుతుంది ప్రభుత్వానికి. స్టాట్యూటరీ రూల్సు ప్రకారం వారం రోజులలో వారు ఒబరైజ్ చేయాలి. ఇంతవరకు యేమీ చేయలేదు. సూపర్‌సెషన్ చేసుకోడానికి వాళ్ళు వాళ్ళ కార్యక్రమాలు చేసుకొంటున్నారని అంటే, ఇది కూడా ముఖ్యమైనది కాదని అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :— నేను రూలింగు యివ్వాలా? లేదా అనేది తప్పితే- మంత్రి గారు చెప్పడం లేదు. లేదా వారు చర్చలో పాల్గొనడానికి అది స్పీచ్ కాదు. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలా చేయాలా? వద్దా? ఇంకొకటి యేమిటంటే ఇంపార్టెన్స్ ఆఫ్ అడ్జర్న్‌మెంట్ మోషన్ - చాలా విషయాలు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు వచ్చేది యెందుకు! అప్పుడు క్యాబినెట్‌లో ఎవరూ బాధ్యులు కాకపోయేది. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత యెప్పుడయితే ప్రభుత్వము సక్రమంగా పని చేయలేదో, ప్రతిపక్ష పార్టీ వాళ్ళు "నో కాన్ఫిడెన్స్ మోషన్" మూవ్ చేస్తారు. అయితే ప్రస్తుతమున్న సమస్య దీనిలో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలా చేసే స్కోపు లేదు. దీన్ని ఆలోచించి, పూర్ణంగా విచారించి, నేను డిస్ఎలౌ చేయడం జరిగింది.

Sri K. Venkateswara Rao (Kollapur) :— The requirement to meet the demand of the member - In rule 65 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, it is clearly said -"The motion shall not anticipate a matter which has been........"

మిస్టర్ స్పీకర్ :— ఇటువంటి సమయాలు వచ్చినపుడు మనము చర్చించుకో దానికి వీలు లేకుండా నేను డిస్ఎలౌ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— డిస్ఎలౌ చేసిన తరువాత చర్చ ఎందుకు సాగిస్తున్నారు. మాట్లాడడంలో పాయింట్ లేదు.

Mr. Speaker :— I am not allowing him to discuss anything on the Adjournment Motion. He wants to enlighten me. I want to hear from him because this is a pertinent point and moreover, he is a senior Member. Let him say.

Sri K. Venkateswara Rao :— "The motion shall not anticipate a matter which has been previously posted for consideration. In determining whether a discussion is out of order on the ground of anticipation regard shall be had by the Speaker to the probability of the matter anticipated being brought before the Assembly within a reasonable time."

Mr. Speaker :— This has been already stated.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— డిస్ఎలౌ చేస్తే, తరువాత డిస్కషన్‌కు ఎలా చేస్తారా?

Sri K, Venkateswara Rao :— "....regard shall be had by the Speaker to the probability of the matter anticipated being brought before the Assembly within a reasonable time."

Mr. Speaker :— That is what exactly I have taken into consideration. I have gone through word by word and gave my decision.

Sri K. Venkateswara Rao :— Mr. Speaker, you have not taken the relevant point into consideration.

Sri A. Dharma Rao :— There are number of adjournment motions.....

Dr. Y.S. Rajasekhara Reddy :— Mr. Speaker, I will not take more than one minute. డిస్ఎలౌ చేయడం అనేది రూలు ప్రకారం వుందా లేదా అనే దాని క్రింద డిస్కషన్‌లోకి వెళ్ళడం లేదు. We abide by your decision. నేను ముఖ్యంగా, ప్రధానంగా అడుగుతున్నది యేమిటంటే కనీసం - We request the Chair, to give direction to the Government to act according to the rules on the unanimous resolution moved by the Tadipatri municipal council.

Mr. Speaker :— I hope, the Government will take into consideration, the suggestion made by the Member, and act immediately.

Sri A. Dharma Rao :— What about the issue relating to the misleading statement about the health of the Hon'ble Chief Minister?

## RULING FROM THE CHAIR.

Mr. Speaker :— Mr. M. Baga Reddy and others have given notice of Privilege Motion stating that on 2-9-1985, Hon'ble the Chief Minister and the Minister for Revenue and Home represented to the House through the Hon'ble Speaker that as the Hon'ble Chief Minister was laid up with 103 degrees of temperature, he could not attend the House. It has been further stated that Hon'ble Chief Minister was quite healthy and had attended a marriage and several other programmes in the city. It is contended that they dgliberately misled the House and the committed breach of privilege of the House and members.

On 2nd September, 1985 either Hon'ble the Chief Minister or the Minister for Revenue or the Minister for Home had not made any statement and misled the House. It is a well established practice that when the Chief Minister or a Minister is unable to attend the House either of ill-health or due to unavoidable circumstances it does not constitute a breach of privilege. The breach of privilege occurs only when a Minister makes the statement on the floor of the House with a view to misled the House knowing fully well that he is deliberately misleading the House. As the Hon'ble Chief Minister or other Ministers have not made the statement on the floor of the House, the question of privilege does not arise and hence the motion given by the members are disallowed.

శ్రీ యం. బాగారెడ్డి :— రూలింగు విషయం చెప్పేది యేమీ లేదు. కాని తమరికి ఎవరయినా ఒక వార్తను యిస్తేనే, తమరు హౌస్‌కు చెప్పి వుండవచ్చు. ముఖ్యమంత్రిగారు మిస్‌లీడ్ చేయకుంటే, ఎవరయినా ఒకరు "ఆయన (ముఖ్యమంత్రి గారు) 103 డిగ్రీల టెంపరేచరుతో జ్వరం వచ్చిందని" తమరికి ఇస్తేనే, - అటువంటి వారైనా హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లు కాదా?

Mr. Speaker :— The only point for consideration is "misleading t'ie H)use". What type of misleading is it? How it affected the delib rations of th: House. What is misleading? Suppose when a Minister is running with 103 degrees temperature and still moved about, can there be any privilege motion against him? What is that the House has b:en misled. Mor:over, he has no business to attend the House on that day.

Therefore, this is not the question where privilege motion can be raised.

Dr. Y. S. Rajasekhar Reddy :— The Office of the Chief Minister is supposed to be some prestigeous office in the state.

Mr. Speaker :— Besides yourself........

Dr. Y. S. Rajasekhar Reddy :— Ofcourse. అటువంటి సి. ఎం. ఆఫీసు హౌస్‌కు ఫాల్స్ సమాచారాన్ని యిచ్చిందా లేదా? అనేది ఇపుడున్న ప్రశ్న. సి.ఎం. గారు తాను 103 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నానని, హౌస్‌కు రాలేనని ఒక సత్యదూరమైన సమాచారాన్ని హౌస్‌లో చెప్పడంవల్ల, ముఖ్యంగా ఏదయినా ఒక ముఖ్యమైన సిచ్యుయేషన్ గాని లేదా ఒక ముఖ్యమైన క్వశ్చన్ గాని వచ్చివుంటే, ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారే డైరెక్టుగా చెప్పవలసిన అవసరం వచ్చివుంటే, అపుడు ముఖ్యమంత్రిగారు ఎందుకు రాలేదని అన్నపుడు, ఒక సత్యదూరమైన సమాచారాన్ని హౌస్‌కు చెప్పడమనేది తప్పు అవుతుందా కాదా? హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుందా కాదా? తమరికి సి.ఎం.గారు డైరెక్టుగా ఆ సమాచారాన్ని ఫీడ్ చేయలేదని అనుకొందాం. ఎవరో ఒకరు ఫీడ్ చేశారు కదా. ఎవరు ఫీడ్ చేయకుండా వున్నప్పుడు మీకంతకు మీరే చెప్పారా? వాటి అన్నిటికి క్లారిఫికేషన్ కావాలి. సి.ఎం.గారు డైరెక్టుగా మీకు ఫీడ్ చేశారా? ఇది మిస్‌లీడ్ చేసినట్లు అవునా కాదా? అయితే దీనిలో పాయింట్ ఏమీ ఇన్‌వాల్వు కాలేదని చాలా ఈజీగా brushaside చేయడం అన్యాయమని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా నిజం తెలుసుకోవలెనని అంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఆ రోజు బిజినెస్ వుందా లేదా అనేది కాదు గాని, హౌస్‌లో జ్వరం రాకుండానే జ్వరం వచ్చిందని అన్నారని అన్నది ఒకటి. జ్వరం వచ్చినపుడు యింకో ఫంక్షన్‌కు పోవడం సమర్థనీయమా కాదా అనేది రెండవది. జ్వరం

ఎచ్చిన విషయం వాస్తవం. తెల్లారి మేము కూడా పోయాము. నేనొకడినే కాదు. చాలా మంది ప్రతిపక్ష నాయకులు కూడా వచ్చారు. అపుడు మాతో జ్వరంతో మాట్లాడుతూ వుంటే మేమే ఎందుకు రెండి, మేము వెళ్ళిపోతాము అని సంభాషణను పూర్తి చేయకుండానే వచ్చాము. జ్వరం మీద రావా పెళ్ళి ఉండవచ్చు. ఏదైనా ఇంపార్టెంటు ఫంక్షన్‌కి వెళ్ళినప్పుడు దానిని మనం కారణంగా తీసుకోవడం అనేది నాగరికతా ధర్మం కాదు. జ్వరం మీద ఉంది కూడా పోవడం అనేది ప్రయిమ్ మినిష్టరుగారు కూడా చేస్తారు. ఇదివరకు యిక్కడ వున్న ముఖ్యమంత్రులు కూడా చేశారు. దీనిమీద దీని విషయములో తప్పు పట్టుకోవడంగాని దానిని ప్రివిలేజిగా తీసుకోవడంగాని వీలు లేదు. దీనిమీద పైము వృధాచేయవద్దని చర్చించవలసిన విషయాలు చాలా వున్నాయని నేను ప్రతిపక్షనాయకులను కూడా మనవి చేస్తున్నాను.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఎన్నో పందల వేల ఎంప్లాయీస్ సమస్య యిక్కడ వుండగా యీ హౌసులో వుండే సమస్యలన్న అవి ముఖ్యమా. ఇంపార్టెంటు సమస్య యిక్కడ వుండగా దానిని గురించి ఏ మాత్రము ఆలోచించకుండా యిది హౌసుని నెగ్లెక్టు చేయడం అవుతుందా, కాదా? ఇంత సులభముగా దీనిని చూడడం మాపైన ఏదైనా వచ్చినప్పుడు ప్రివిలేజి మోషన్ ఎలా చేయడం మరి యింకొకరిపైన వచ్చినప్పుడు ప్రివిలేజి మోషన్ ఎలా చేయకపోవడం యిది చాలా అన్యాయమైన విషయం.

Mr. Speaker :— Already once it was disallowed. You are again putting the clock back. I am not allowing. Whatever I am doing, I am doing with consciousness. There is no question of privilege motion. It is disallowed. I am done it a second time.

Sri A. Dharma Rao :— But you have not given reasons.

Mr. Speaker :— I have already disallowed. That is all.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— 10 రోజుల క్రితము వి. ఆర్. కాలేజి, నెల్లూరు మేనేజ్‌మెంటుకి వ్యతిరేకంగా అక్కడ ఏజిటేషన్ చేస్తున్నారు అని అవకతవకలు వున్నాయి అని 329 ఇచ్చారు అది పెండింగు వుంది.

Mr. Speaker :— All the motions under Rule 329 cannot be posted on one day. There are 55. There is no argument. Whatever priority, I have felt, I have put it. I have used my discretion.

Sri Y. S. Rajasekhar Reddy :— I may quote the Rules.

Mr. Speaker :— I am not interested in being enlightened any further. Please sit down. That subject is closed.

శ్రీ కె. వివేకానంద (గోపాలపురం) :— నేను పొగాకు ట్రేడింగు విషయంలో ఒక 329 యిచ్చాను. అది చాలా ముఖ్యమైనది.

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— వివేకానందగారు యిచ్చిన గుంటూరులోని టొబాకో కంపెనీ విషయం ఆ వివరాలు ఇంకా అందలేదు. వివరాలు తెప్పిస్తున్నాను. దానిని పోస్టుపోన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :— ఇది ఆంధ్రప్రదేశ్ ట్రేడింగు కార్పొరేషన్‌తో ఎగ్రిమెంటు అయింది. మొత్తం టొబాకో ఫారిన్‌కు ఎక్స్‌పోర్టు కాబోతున్నది. ఏ క్షణంలో అయినా డిస్‌పాచ్ అవుతుంది. అది డిస్‌పాచ్ అయిపోయిన తరువాత యేమీ చేయలేరు. కనీసం వైర్‌లెస్ మెసేజి అయినా ఇచ్చి ఆ షిప్పులు మన దేశం నుండి బయలుదేరకుండా వుండేట్లు వారు ఎస్యూరెన్సు ఇస్తే పోస్టుపోన్ చేయవచ్చు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను ఎల్లుండికి సమాధానం చెబుతాను. ఎల్లుండి లోపల షిప్‌మెంటు జరగదు. ఎల్లుండి లోపల తప్పకుండా వివరాలు తెలుసుకుని చెబుతాను.

శ్రీ కె. వివేకానంద :— ఇది చాల తీవ్రమైన సమస్య. ఎల్లుండికి తప్పకుండా సమాధానం చెప్పాలి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— ఎల్లుండి లోపల తప్పక సమాధానం చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఎల్లుండి లోపల సమాధానం చెబుతాను.

మిష్టర్ స్పీకర్ :— దీనిని పోస్టుపోన్ చేస్తున్నాను.

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు) :— కారంచేడు సంఘటన జరిగి చాల రోజులు అయిపోయింది. దీనిని గురించి ఇంతవరకు ఏమీ చేయలేదు. దీనిమీద ప్రభుత్వం ఏమైనా చెబితే బాగుంటుంది.

(జవాబు లేదు)

## CALLING ATTENTION MATTERS

re :— Irregularities committed by the Principal, S. S. & N. College, Narasaraopet at the time of admissions and at Examinations and misappropriation of student union fund.

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :— అధ్యక్షా, నరసరావుపేటలోని ఎస్.ఎస్. అండ్ ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ అడ్మిషన్లలో అవకతవకలకు,

విద్యార్థి సంఘం నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఎట్టి విజ్ఞప్తులు అందలేదు. అయినప్పటికీ ఆ ప్రిన్సిపాలు కళాశాల, హాస్టలు అడ్మిషన్ల సమయంలో అవకతవకలు చేశారని, విద్యార్థి సంఘం నిధులు దుర్వినియోగం చేశారని వచ్చిన ఆరోపణపైన వెంటనే విచారణ జరిపి, నివేదిక సమర్పించవలసిందిగా గుంటూరులోని ఉన్నత విద్యాశాఖ జాయింటు డైరెక్టరును ఆదేశించడం జరిగింది. నివేదిక అందిన తర్వాత తగిన చర్య తీసుకోవటం జరుగుతుంది.

2) 1981 ఏప్రిలులో జరిగిన బి.ఎస్‌సి (ఎన్.ఎస్) డిగ్రీ ఆఖరు సంవత్సరం పరీక్షలకు సంబంధించి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఒక ఫిర్యాదు అందింది. ఆ పరీక్షలలో ఒక అభ్యర్థి ఆఖరు సంవత్సరం సబ్జెక్టులతోపాటు, రెండవ సంవత్సరంలో మిగిలిపోయిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం పరీక్షలు కూడా వ్రాశాడు. అతని రిజిష్టరు నెం. 10227. అయితే, ఆ అభ్యర్థి నెంబరును 10827 గా మార్పుచేసి, ఆయన వృక్షశాస్త్రం పేపరుకు గైరుహాజరయినట్లు, నర్సరావుపేట ఎస్.ఎస్ అండ్ ఎన్. కళాశాల ప్రిన్సిపాలు మార్పు చేశారని అందులో ఆరోపించారు.

3) ఆ ఫిర్యాదు అందిన తర్వాత, ఆంధ్ర విశ్వవిద్యాలయం యీ విషయాన్ని తనిఖీ చేసింది. నరసరావుపేట ఎస్.ఎస్ అండ్ ఎన్. కళాశాల నుండి రిజిష్టరు నెం. 10227 అభ్యర్థి 1981 మేలో జరిగిన బి.ఎస్‌సి (ఎన్.ఎస్) ఆఖరు సంవత్సరం అన్ని సబ్జెక్టులతో పాటు రెండవ సంవత్సరంలో మిగిలిపోయిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం పరీక్షలకు కూడా హాజరయ్యాడని, రెండవ సంవత్సరం వృక్షశాస్త్ర సమాధాన పత్రంపై 10227గా వేసిన రిజిష్టరు నెంబరును 10327గా ఇన్విజిలేటర్లు మార్పు చేశారని కనుగొన్నారు.

ఇన్విజిలేటర్లుగా పనిచేసిన వృక్షశాస్త్రం శాఖాధిపతిని, తెలుగు లెక్చరరును ఇక మీదట ఏ పరీక్షలకు ఎగ్జామినర్లుగా నియమించరాదని, విశ్వవిద్యాలయ సంఘాలలో వారి సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని 13-7-1985న జరిగిన సమావేశంలో సిండికేటు తీర్మానించింది. వారిపై తగిన చర్య తీసుకోవలసిందిగా ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు, కళాశాల యాజమాన్యాన్ని కూడా సిండికేటు ఆ తీర్మానంలో కోరింది. ఆ ప్రకారంగా, 1982లో 1వ చట్టంలోని 79 విభాగం క్రింద వారిపై క్రమశిక్షణా చర్య తీసుకోవలసిందిగా కరెస్పాండెంటును ఆదేశిస్తూ 29-8-85న ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు ఆదేశాలను జారీ చేశారు.

4) రిజిష్టరు నెంబరును మార్చడానికి బాధ్యులైన ఇద్దరు ఇన్విజిలేటర్లను, కళాశాల ప్రిన్సిపాలును ఉద్యోగం నుండి తొలగించడానికి షోకాజు నోటీసు జారీ చేయవలసిందిగా సూచిస్తూ 2-8-1985న ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌కు ప్రభుత్వం ఒక లేఖను కూడా పంపింది. దీని ప్రతి నొకదానిని కళాశాల యాజమాన్యానికి, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరుకు కూడ పంపడం జరిగింది.

డా॥ కె. వీరయ్య :— అధ్యక్షా, కొంత వరకు సబబుగా వుంది. కాని, కళాశాలలో జరుగుతున్నటువంటి విషయాలు ఇంకా చాలా దారుణంగా వున్నాయి. 1982-83 సంవత్సరంలో, 1983-84 సంవత్సరంలో కూడా కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌గారిని అక్కడ వున్నటువంటి కాలేజీ నిధులు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన నిధులు గురించి ప్రశ్నిస్తే వారికి టి.సి.లు ఇచ్చి పంపడం జరిగింది. అది ఏమిటంటే, ఆయన వాడు అంతట వారు తీసుకెళ్ళారని సమాధానం చెప్పడం జరిగింది. ఏ విద్యార్థి కూడా సంవత్సరం మధ్యకాలంలో, ఆరుగురు, ఏడుగురు వారంతట వారే తీసుకెళ్ళరు. రెండవది- అట్లాగే తీసికెళ్ళి వుంటే, టిసి సందర్భంలో సమ్మె జరిగింది. యీ విషయాలన్నీ కూడా ఇదివరకువున్న నలుగురు ఎం.ఎల్.ఏలు-డాక్టరు శివప్రసాద్ గారు అప్పటి రెవిన్యూ శాఖ మంత్రిగారికి తెలియజేయడం వారు ఆర్డరు పంపించడం జరిగింది. అందుచేత కక్ష పెట్టుకుని ప్రిన్సిపాల్‌గారు యీ విషయం ప్రభుత్వానికి శాసనసభ్యుడు చెప్తున్నాడని ఆ శాసనసభ్యుని యొక్క నెప్యూను పరీక్ష పేపరు నెంబరు కావాలని 10227 ను 10327 దిద్దించడం జరిగింది. మీరుకూడా ఆలోచించండి, ఏవిద్యార్థి అయినా పేపరు నెంబరు ఇచ్చి వెళ్ళిపోయారా? వెళ్ళిపోయిన తరువాత ఎవరైనా ఇన్‌విజిలేటరుకు కరెక్టు చేసే హక్కు వుందా? ఏ సాకులైనా గాని. ఇన్‌విజిలేటరు కరెక్టు చేశారు. అయ్యా, చీఫ్ సూపరింటెండెంటు యేమి చేస్తున్నాడు. నాలెడ్జి వుందా, నాలెడ్జి లేకుండా జరిగింది? ఈ విషయం విచారించవలసిందిగా గౌరవ సభ్యులు, అధికారులు, గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి కూడా దోషం ఇన్‌విజిలేటరు మీద నిరూపించి వారికి యూనివర్సిటీలో స్థానం లేకుండా చేశారు. దానిపై ప్రభుత్వంవారు యెన్నో ఆర్డర్లు పంపించినప్పటికీ కూడా వారిపై ఏక్షన్ ప్రిన్సిపాలు తీసుకునే ధోరణిలో లేదు. మొన్న ఉదయం పేపరులో ప్రిన్సిపాలుగారు ఏమి తప్పులు చేయలేదని కళాశాల కరెస్పాండెంటు స్టేట్‌మెంటు ఇచ్చి వున్నాడని మనవి చేస్తున్నాను. కాబట్టి, దారుణ సంఘటనలు ఉన్నాయి. విద్యార్థి పేపరు రాసి ఆన్సర్ స్క్రిప్టు యిస్తే కరెక్టు ఆన్సర్, గీత గీసి కొట్టివేసిన ఉదాహరణలు మా నోటీసుకు వచ్చాయి. వారు చాలా ఆందోళనగా వున్నారు. మంచి విద్యార్థులు రిజల్ట్సు రిజల్ట్సుగా పబ్లిష్ అవుతాయా లేవా అని. ఫిజిక్సు డిపార్టుమెంటులో పని చేసిన వ్యక్తిపై 11-00 a.m.

మేదో ఏక్షన్ తీసుకుంటే కోర్టుకు వెళితే, ఆ కోర్టు ధిక్కారణ హవా చేసి యీ కరె స్పాండెంటు కోర్టు ధిక్కారణ విషయం క్రింద ఇచ్చింది. కాబట్టి, యింకొంటి కాలేజీ ఎడ్మిషన్ ఫారమ్స్ అమ్ముతున్నారు.

(Sri H. B. Narse Gowd in the Chair)

కాలేజీలో కాండక్టు సర్టిఫికేట్సు, టి. సి. ఇవ్వడం, డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కడా క్రెడిట్ చేయడం లేదు. అటెండెన్సు ఎగ్జంప్షన్ కొరకు పేరాది మేలు వసూలు చేసి నామ మాత్రంగా మాత్రమే చూపిస్తున్నారు, మిది విద్యార్థుల నిధి. ఉపాధ్యాయుల విషయంలో పొరపాట్లు జరుగుతున్నాయి, ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టరు బోగసుగా రిజిస్టరు మార్చేయడం జరిగింది. అది విచారిస్తే బయటకు వస్తుంది. యు.జి.సి. డబ్బుతో కట్టినటువంటి బిల్డింగు హాస్టలుగా వాడకుండా ఒక పాఠశాలకు వర్తం చేశారు. సిద్ధార్థ విద్యాలయం అనే పాఠశాల రన్ అవుతుంది. పెద్దు వేసి పెట్టెలో వుండాలని చెప్పడం జరిగింది. ఇంకో ప్రోగ్రాం క్రింద బిల్డింగు కన్స్ట్రక్షన్సు కూడా అధికారం తీసుకోలేదు. మేనేజిమెంట్ నుంచి వారు కొందరిని పిలవాలి. ఆ విధంగా జరుగుతున్నాయి. అయితే, యీ సెక్రటరీని ఇదివరకు సస్పెండ్ చేయడం జరిగింది. వెంటనే ఇన్వెస్టిగేషన్ చేసి అక్కడ ఈ కమిటీని రద్దు చేయడం, స్పెషల్ ఆఫీసరును నియమించడం సత్వర చర్యగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ టి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, ఈ నర్సారావుపేటలో ఎస్.ఎస్.ఎన్. కళాశాలలో యాజమాన్యం వారు చాలా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు, అక్కడ ఎన్నికల్లో విద్యార్థులు, ఎన్నికలలో ఎ.ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ., గెల్చిన తరువాత అక్కడ జరుగుతున్న అవకతవకలు కూడా కమిటీ వారిని అడగడం జరిగింది. మీరు వసూలు చేస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు పెట్టాలని విద్యార్థులు అడగడం జరిగింది. దాని తరువాత వారు కక్ష వహించి 1982–83లో ఏడుగురిని, 1983–84లో ఆరుగురిని కాలేజీ నుంచి పంపడం జరిగింది. అప్పుడు మంత్రిగారి దృష్టికి తీసుకురావడం, వారు యాజమాన్యం మీద ఒత్తిడి తీసుకురావడం, తిరిగి కళాశాలలో చేర్చుకోవడం జరిగింది. ఈ యాజమాన్యం వైఖరి ఇట్లా వుందంటే, గతంలో జవ్వాది కోటేశ్వరరావును రివర్టు చేశారని, కోర్టుకు కూడా వెళ్ళారని కక్ష తీర్చుకోవడానికి ఆ అబ్బాయి మీద ప్రతాపాన్ని చూపడం జరిగింది. జవ్వాది రాజశేఖరు అనే కుర్రాడి మీద ఇదే విధంగా ఆన్సర్ పేపర్ల మీద ఇన్విజిలేటరు గీతలు పెట్టడం తప్పులు చేయడం జరుగుతున్నది. ఇపుడు మీరు చూశారు పరమేశ్వర్ విషయంలో యే విధమైన లోపం జరిగిందో, వారు బాధ్యత

కలిగిన వ్యక్తులు ప్రిన్సిపాలు యొక్క సహకారంతో మార్చారంటే - ఇట్లాంటి అక్రమాలు చేయడుతున్నారు. మీ దృష్టికి తెస్తున్నాను. గతంలో సెక్రటరీని కూడా తొలగించడం జరిగింది. ఖాతరు చేయనందుకు తొలగించడం జరిగింది. అదే విధంగా ఈ కోర్టు ఆర్డరును ఖాతరు చేయకపోతే, కోర్టు ధిక్కరణ క్రింద నోటీసు ఇచ్చిన తరువాత హైకోర్టుకు అపాలజీ ఇటీవల చెప్పుకున్న విషయం కూడా మీ దృష్టికి తెస్తున్నాను. ఊటుకూరి వెంకటరావు విషయంలో కూడా ఇదే విధంగా చేశారు. 46 వుంటే, ఈ కాలేజీ అదివరకు 32గా మార్చి ఇవ్వడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తుతో యీ యాజమాన్యం ఆటలాడుకుంటోంది. ఇది యేమి యీ నిధులు సరిగా ఖర్చుపెట్టరు అని అడిగితే వారిని తీవ్రమైన యిబ్బందులు పాలు చేస్తున్నారు. యు.జి.సి. గ్రాంట్లతో హాస్టలును కట్టి దానిని ప్రయివేటు యాజమాన్యం క్రింద స్కూలు నడపదానికి ఉపయోగిస్తూ ఇతర తాటాకు షెడ్డులో హాస్టలు నడుపుతున్నారు. ఈ కమిటీ మీద తక్షణ చర్య తీసుకోవలసిన అవసరం వున్నది. ఉత్తర్వులను ఖాతరు చేయకుండా విద్యార్థుల ప్రయోజనాలకు భంగంగా పని చేస్తున్నది కనుక ఈ కాలేజీని ప్రభుత్వము తక్షణమే చేపట్టవలసిన అవసరం వున్నది. అక్కడ స్పెషల్ ఆఫీసరును నియమించి ప్రభుత్వం దీన్ని నడుపుతుందని మంత్రిగారు తెలియ చేయవలసిన అవసరం వుంది. దీనిపై తక్షణ చర్య తీసుకోకపోతే, విద్యార్థి లోకం తల్లడిల్లిపోతుంది, తీవ్ర పరిణామాలు సంభవించే అవకాశం వుంది. దీని విషయంలో తక్షణ చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి :— అధ్యక్షా, మొత్తం మీద యీ యిస్యూ పొలిటికలీ మోటివేటెడ్ అనడానికి చింతిస్తున్నాను. ఇపుడు శివప్రసాద్ గారు నర్సారావుపేట ఎం.ఎల్.ఏ. గా వారికి విద్యార్థులకు మేనేజ్‌మెంట్ పూర్తిగా అలైన్ కావడం; ఒక విద్యార్థికి టి.సి. అతని అభ్యర్థన మీద ఇస్తే ఆ మేనేజ్‌మెంట్ వారు ఇది యేదో ఇర్రెగ్యులర్‌గా చేశారని చెప్పి శివప్రసాద్ గారు దాదాపు 200 మంది మనుషులను వేసుకుని కర్రలతో, బరిసెలతో కాలేజీపై దాడి చేసి, విపరీతంగా ఫర్నిచరు ధ్వంసం చేయడం జరిగింది, నలుగురు స్టూడెంట్సుకు గ్రీవియస్ ఇన్‌జూరీస్ అయ్యే వరకు కొట్టించిన విషయం మనవి చేస్తున్నాను. దానికి సంబంధించిన ఫోటో కాపీస్ కూడా మీకు ఇవ్వదలచుకున్నాను. అధ్యక్షా, శివప్రసాద్ ఈ కాలేజీకి పోయిన సందర్భంలో నేను ఎం.ఎల్.ఏ. గారికి చెప్పాను. పని చేయదా? ఈ మేనేజ్‌మెంట్ చేయకపోతే మీ అంతు తేలుస్తానని అనేక రకాల దుర్భాషలాడి - దాని గురించి ప్రిన్సిపాల్‌గారు

పోలీసు స్టేషన్‌లో కేసు పెడితే, ఆ కేసు గురించి ఇంతవరకు అతీ గతీ యెవరూ పట్టించుకునే నాథుడు లేదని మనవి చేస్తున్నాను. శివప్రసాద్‌గారు ప్రిన్సిపాల్‌ను కొట్టడమే కాదు యింకొంచెం ముందుకు పోయి, నర్సారావుపేట లోకల్ ఏ. ఎస్. ఐ. ని కొట్టిన విషయం మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇంతకు ముందు ఒక స్టూడెంటు విషయంలో 10327 నెంబరు 10227 నెంబరు వేశారని దాన్ని 10327 అని వేశారని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. కాని దాంట్లో వున్న యదార్థ విషయం యేమిటంటే, 1984 ఏప్రిల్ నెలలో ఎస్. పరమేశ్వర్ సెకండ్ బి.ఎస్.సి., ఫైనల్ బి.ఎస్.సి. మిగిలిపోయిన సబ్జెక్ట్సు రాస్తున్నారు. ఆయన 10327వ నెంబరులో కూర్చుని పరీక్ష వ్రాసి పోయాడు. పొరపాటున 10327 నెంబరు అసలు విద్యార్థి పరీక్షకు రాకపోయేసరికి యీయన పొరపాటున ఆనెంబరులో కూర్చుని వ్రాస్తే, యిక్కడ కూర్చుని వ్రాసిన విద్యార్థి 10227 అని నెంబరు వేశారని చెప్పడం జరిగింది. ఒక పొరపాటు చేస్తే, ఈ ఎగ్జామినేషన్ నల్ అండ్ వైడ్ అనే ఉద్దేశ్యంతో ఇన్విజిలేటరు వెయ్యడం జరిగింది అక్కడ. మరి ఆ విధంగా సదుద్దేశ్యంతో వేశారు కాబట్టే, కనీసం ఆ ఎంక్వయిరీ వచ్చినపుడు కూడా యిదివున్నది వున్నట్లుగా వీరు, వారు చేసింది చేసినట్లుగా చెప్పారని మనవి చేస్తున్నాను. ఒకవేళ యీ విద్యార్థి నిజంగా ఫస్ట్ క్లాస్ స్టూడెంటుగా, మెరిట్ స్టూడెంటుగా, కనీసం పాస్ అయ్యే స్టూడెంటు అయితే, ఒకవేళ వీరు దురుద్దేశ పూర్వకంగా ఇన్విజిలేటరు యీ నెంబరు కావాలని అన్యాయమైన విధంగా చెప్పి, వారిని పరీక్షలో ఫెయిలు చేసే ప్రయత్నము చేశారని అనవచ్చు కాని, అధ్యక్షా, ఇపుడు యీ కాంట్రొవర్సీలో వున్న ఆన్సరు పేపరులలో నిజంగా ఆయనకు వచ్చిన మార్కులు యెన్ని అంటే, 70 కి 10 వచ్చాయి. ఒకవేళ యీ సబ్జెక్టు ఒక్కటేనో, ఈయన మిగిలిన సబ్జెక్టుల్లో పెద్ద ప్రవీణుడు అంటే అది కాదు. జూవాలజీలో 70 కి 16 వచ్చాయి. ఈయన యొక్క పర్సంటేజ్‌గాని, ఈయన యొక్క ప్రావీణ్యతగాని చాలా గొప్ప అని చెప్పుకోదగ్గది కాదు. ఇది యేదో ప్రిన్సిపాల్ గాని, ఇన్విజిలేటరు కోపంతో చేసిన విషయం అసలు కాదు. దీని గురించి మామూలుగా యూనివర్శిటీ వారు జరిగిన పొరపాట్లకు సరిగా, తగిన చర్య తీసుకోవడం ప్రొవిజన్స్ వున్నాయి. ఆ ప్రొవిజన్స్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. దీని గురించి మనం అంతా అసెంబ్లీలో పెట్టించుకుని వారి మీద కక్ష సాధింపు చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు. అటువంటి కక్ష సాధింపు చర్యలు తీసుకునే - ఇది పూర్తిగా పొలిటికలీ మోటివేటెడ్ అవుతుందని వేరే కాదని మనవి చేస్తున్నాను. మరి ఆ రోజు శివప్రసాద్‌గారు కాలేజీలో దండయాత్ర జరిపి

స్టూడెంట్సును ఇన్‌జూరీ చేసిన ఫోటోగ్రాఫులు మాత్రం దయచేసి (పంపిస్తున్నాను) స్వీకరించవలసినదిగా కోరుతున్నాను.

(ఫోటో కాపీలు అధ్యక్షుల వారికి అందజేశారు)

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— ఈ ఇస్యూకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు. రెండు ఏంగిల్సు గురించి విషయం అర్థం అయ్యేటట్లు చెప్పారు. అన్నీ విన్న తరువాత యిది రాజకీయ ఉద్దేశ్యాలు వున్నాయని దాంతో మనం అందరం యేకీభవించడానికి అవకాశం వుంది. అన్ని వైపులా వున్నట్లుగా అర్థం అవుతున్నది. అందుకని తమ ద్వారా యీ సభకు మనవి చేసేది యేమిటంటే, యిక్కడ అప్రస్తుతమైన విషయాలన్నిటికి పోయినట్లయితే ప్రతి ఒక్క విషయం తోక చివరకు పోయి లంగించుకున్నట్లయితే అన్ని సమస్యలు ఒక్కొక్కరి పుట్టు పూర్వోత్తరాలు యేదో ఒక రూపంలో తీసుకురావడానికి ఆవకాశం వుంది. అందువల్ల యిక్కడ సందర్భం యేమిటంటే, ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయా? లేదా? ఎవరు, ఎవరు కొట్టుకున్నారనేది విచారణ వేయండి తేలిపోతుంది. ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయా? లేదా? మేనేజ్‌మెంట్ సక్రమంగా ప్రవర్తిస్తుందా? అక్రమంగా ప్రవర్తిస్తే, విద్యార్థులు చేసినటువంటి కంప్లయింట్స్ సూటిగా విచారణ జరిగిందా? లేదా? ఈ విషయాలు సభకు, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ఇక్కడ సావధాన తీర్మానం యొక్క ఉద్దేశ్యం యేమిటంటే తక్షణం సంబంధించిన విషయాలు స్పష్టంగా ప్రభుత్వం నుంచి మేము తెలుసుకోగోరుతున్నాము. అందుకని అసంబంధిత వ్యక్తుల యొక్క యితర వివరాలు యిక్కడ సందర్భం కాదని మనవి చేస్తూ మేము దాన్ని టేక్ ఓవర్ చేయడానికి, ఒక కాలేజీ కాదు, యిటువంటి కాలేజీలు చాలా యీ విధంగా తమ తమ స్వార్థపరులకు ఉపయోగిస్తున్నాయి. ప్రయివేటు మేనేజ్‌మెంట్‌కు మా సూచన యేమిటంటే, వాటిని సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వం తీసుకుని కఠినమైన విచారణ జరపాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— ఇన్విజిలేటర్ గాని, స్టాఫ్ గాని, ప్రిన్సిపాలు గాని ఎగ్జామ్స్ ఫ్రాడ్ చేశారనడానికి- ఒక ఫెయిలు అయ్యే స్టూడెంటును పాస్ చేయించినారా? పాస్ అయిన స్టూడెంటును ఫెయిలు చేసినా, అర్హత లేని స్టూడెంటును ఎగ్జామినేషన్లో కూర్చోనిచ్చినా, కూర్చోనకపోయినా వారు చేశారనుకోవడం మోటివ్ వుంది అనుకోవచ్చు. కాని యిక్కడ విద్యార్థి నెంబరు 10227 అయితే పొరపాటుగా ఆ అబ్బాయి 10327 సీట్లో కూర్చున్నాడు. వెరిఫై చేసినపుడు 10227 అబ్సెంటు చేశారు. దరిమిలా

యీ అబ్బాయిని వేసుకుని ఆన్సరు స్క్రిప్టు ఇచ్చారు. దానివల్ల మిస్టేక్, బోనఫైడ్ మిస్టేక్ ఆఫ్ ఇన్విజిలేటరు దీంట్లో జరిగినప్పుడు యీ మిస్టేక్ వల్ల పైగా విద్యార్థి నష్టానికి సంబంధించినపుడు ఇన్‌టెన్‌షన్ లేకుండా చేసినా పనిష్మెంటు చేసింది. కాని, యిక్కడ నష్టం కూడా యేమి జరగలేదు. ఎటులిరిగీ ఫెయిల్ అయిన స్టూడెంటే. అటువంటప్పుడు యిటువంటి దాన్ని యూనివర్సిటీగాని, ప్రభుత్వంగాని సాధారణంగా కండోన్ చేయడం సహజం. దానికి బదులు యిప్పటికీ సివియర్ ఏక్షన్ తీసుకోవడం జరిగింది. అది చాలదు అన్నట్లుగా ప్రభుత్వం లెవెల్‌లో డిస్మిసల్, రిమూవల్ చేయ దానికి ప్రొసీడ్ అవుతున్నారు. అంటే, యిది ఎప్పనిసరిగా పక్ష సాధింపు రాజకీయ దురుద్దేశంలో జరుగుతున్న చర్యగా స్పష్టంగా లర్థం అవుతున్నది. మరి ఫైనాన్షియల్ ఫ్రాడ్ అన్నారు. అది ఇంతవరకు ఏమి లేదని మినిస్టరుగారు చెప్పారు. అటువంటిది ఏమైనా వుంటే, ఎంక్వయిరీ చేయవచ్చు యాక్షన్ తీసుకోవచ్చు. ఒక ప్రక్కన కాలేజీలలో జరుగుతున్న దాడుల గురించి ప్రభుత్వం రక్షణ ఇవ్వరపోగా ఇన్సెంటివ్‌ను రెచ్చగొడుతున్నారు. అధికార పార్టీ కూడా దాడి మొదలు పెడితే, ప్రయివేటు సంస్థలు, ప్రయివేటు వ్యక్తులు యీ సంస్థలను మేనేజ్ చేయడం దుర్భరమవుతుంది. మరి ప్రభుత్వం కొత్త సంస్థలను పెట్టలేని స్థితిలో వుంది. అటువంటప్పుడు కక్షతో ఏదో ఆ సంస్థ మేనేజ్‌మెంటుకే కాదు అక్కడ విద్యార్థులకు మరి వ్యవస్థకు నష్టం చేసేవారు అవుతారని చెప్పి మనవి చేస్తున్నాను. ఇపుడు ప్రభుత్వం ఇటువంటి కక్ష సాధింపు చర్యలు విరమించి, విద్యార్థులకు మేలు చేయాలనేటటువంటి దృక్పథంతో ప్రొసీడ్ కావాలని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను. 10227 నెంబరుకు బదులు 10327గా మార్చారు. రాజశేఖర్‌రెడ్డిగారు మంత్రిగానే చేశారు కాని ఇన్విజిలేటరుగా చేయలేదు. ఇన్విజిలేటరుగా 10 యేండ్లు చేశాను. కాబట్టి, అటెండెన్స్ తీసుకుంటాం మొట్టమొదట. ఇటీజ్ ది డ్యూటీ ఆఫ్ ది ఇన్విజిలేటరు టు టేక్ అటెండెన్స్ ఆఫ్ దోజ్ పీపుల్ హూ ఆర్ ప్రజెంట్. అది క్షమించరాని విషయం. దీంట్లో పార్టీలు యేమీ లేదు. ఇన్‌టెన్షనల్‌గా చేసింది యిది. దీంట్లో యేదో పార్టీ పరంగా మేము సపోర్టు చేసుకుంటామంటే కాదు అనలేదు. దానికి చేసేది ఏమీలేదు. ఇక్కడ చేసేది యేమీ లేదు.

(ఇంటరప్షన్స్)

పాస్, ఫెయిలు అనేది కాదు. ఇటీజ్ ఏ గ్రేవ్ మిస్టేక్. టేంపరింగు ఆఫ్ ది నెంబరు. ఫస్ట్ అటెండెన్స్ తీసుకుంటారువారు.సీట్లో కూర్చోగానే అని వుంది.అందువల్ల

ఇక్కడ రావాలని అక్కడ కూర్చున్నారు, ఇక్కడ కూర్చున్నారని సమర్థించుకోవాలని ఏక్స్ప్యపర్‌గా యీ 10227 నెంబరు వుంటే, 10327గా అతన్ని ఫెయిలు చేయాలనే ఉద్దేశంలో అక్రమం చేసిన మాట వాస్తవం. దీంట్లో అనుమానం లేదు. తప్పకుండా వారి మీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది. నేను చెప్పాను పార్టీ పరంగా పోలేదు. రిపోర్టులో వున్నది చెప్పాము. దుర్వినియోగం వున్నది కాబట్టి ఎంక్వయిరీ చేస్తున్నాము. దీని మీద కక్ష లేదు. విద్యార్థులతో సక్రమంగా చేసుకోవాలి తప్పు చేసినా కూడా ఉపాధ్యాయులు వారిని సక్రమమైన రీతిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. ఉపాధ్యాయులు ఇటువంటి పనులు చేస్తుంటే విద్యార్థులకు ఎక్కడ రక్షణ వుంటుందో అర్థం కాకుండా పోతుంది. ఇది ఇన్‌టెన్షనల్‌గా చేసింది. వారు పాస్ అవుతారా? ఫెయిలు అవుతారా? పాస్ అయివుంటే - అందువల్ల యిది కక్షతో చేసిన చర్య కాదు. 2-8-1985న యూనివర్శిటీకి రెకమెండ్ చేశాము. వారిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని రెకమెండ్ చేశాము. మేనేజ్‌మెంట్‌కు కూడా 25-8-1985న షోకాజ్ నోటీస్ యిచ్చింది. ఈ విధంగా యెందుకు ఉద్యోగంలో నుంచి తీయకూడదు అని - కొంత మంది సభ్యులు కొత్త ఆరోపణలు చేశారు. వారు రిటెన్‌గా ఇస్తే ఎంక్వయిరీ చేస్తాము. ప్రజల కోసం నిధులు అంతా ప్రభుత్వం ఇస్తున్నది. దుర్వినియోగం అవుతుంటే, ప్రభుత్వం చూసుకుంటూ ఊరుకోదని తెలియ చేస్తున్నాను. ఎక్కడ అయినా సరే నిధులు దుర్వినియోగం చేస్తే, వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని అది స్పెసిఫిక్‌గా యిస్తే, ప్రూవ్ అయితే మాత్రం తప్పకుండా చర్య తీసుకుంటామని యీ సభా ముఖంగా తెలియ చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. వేరే సీట్సులో కూర్చుంటే సూపర్‌వైజర్స్ యేమి చేస్తున్నారు? నెంబరును కొట్టేయటానికి, మార్చటానికి అధికారం ఎవరికయినా వున్నదా? 1982-83లో 7 మందిని తీసేశారు. 1983-84లో 6 మందిని తీసేశారు. ఇది అన్యాయమని అడగటానికి వెడితే తప్పుడు కేసులు బనాయించారు. రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పేది అవాస్తవమని మనవి చేస్తున్నాను. ఊటుకూరి వెంకప్పారావ్, కోటేశ్వరరావు విషయంలో, వారి అబ్బాయిల విషయంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టారు. ఆ ప్రైవేటు కాలేజీ మేనేజ్‌మెంట్ విద్యార్థుల మీద, లెక్చరర్ల మీద కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం మంచిదికాదని, అటువంటి మేనేజ్‌మెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా॥ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి :— దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయన్నారు. ఏ దయ్యం కాలేజీ మీద రెయిడ్ చేయించిందని అడుగుతున్నాను. అక్కడి లోకల్

ఎం.ఎల్.ఏ. గారికి మేనేజ్‌మెంట్‌కు పడటం లేదు. శాసన సభ్యునికి నిజంగా యేదైనా గ్రీవెన్స్ వుంటే సరైన పద్ధతిలో దానిని తీసుకురావాలికాని 200 మందిని తీసుకువెళ్ళి రెయిడ్ చేయించడం సరైన పద్ధతి కాదు. అధ్యక్షా, దురదృష్టవశాత్తూ నేను లెక్చరర్‌ను కాలేదు, ఇన్విజిలేటర్ కాలేదు. నాకు ఆ ప్రొసీజర్ తెలియక పోవచ్చు కాని నేను పదిహేను సంవత్సరాలుగా లెక్చరర్‌గా వున్నాను. పరీక్షలు వ్రాశాను. నెంబరు ఎలా, ఎక్కడ వేస్తారో నాకు తెలుసు. ఎక్కడ ఎటువంటి పొరబాట్లు జరుగుతాయో నాకు తెలుసు. ప్రతి సంవత్సరం ఇంటర్‌మీడియట్ బోర్డులో, పదవ క్లాస్ రిజల్ట్సు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో నాకు తెలుసు. తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రశ్నలు వేయడం, తెలుగుదేశం పార్టీ మంత్రులు సమాధానం చెప్పటం వారు కలసి కుస్తీ పట్టటం కాకుండా ఇప్పటికైనా అదే పనిగా హెరాస్ చేయకుండా రూల్ ప్రకారం తప్పు చేసిన వారిని శిక్షించండి. అంతేగానీ కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

(Sri Mohd. Jani and Sri M.V. Mysoora Reddy were standing and shouting) (INTERRUPTIONS)

Sri Mohd. Jani :— We want a particular information. Please permit us, to speak on this particular case.

Chairman :— Mohd. Jani garu, don't shout. Your name is not there. Please take your seat. I will give you a chance. Mr. Mysoora Reddy, your name is also not there. You know the Rules, and you can go and ask the Secretary. If anything is removed, you can ask the Secretary. If your name is not there, you can give a complaint to the Secretary. He will take action.

(INTERRUPTIONS) Bell.

Sri A. Dharma Rao :— Sir, the Hon'ble Education Minister has stated that on account of corrections on the answer script, injustice has happend to the student. It is a wonderful reply. I want to know, if the number of answer sheets are changed, are the contents also going to be changed? The contents are there. The answer scripts are there. It can be examined now as to whether there is any change in the marks, whether there is any harm is caused. Simply because the number is corrected with good intention of helping the student, instead of barring the marks of the student, it did not cause any harm to the student. It did not change the contents. The contents

are there and paper is there and the student has failed. It can be verified even now also. Then what is the harm that has been done to the student? What is the fraud and offence committed by the Lecturer? Unfortunately it is only a vindictive action. It is only a political motivation of harming the Lecturer and for harming this Management this action has been sought. That is why I want a clarification from the Hon'ble Minister i.e., will he get the answer books examined now as to whether he gets more marks or less marks?

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :— అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కడైనా, ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, అన్యాయము చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరటానికి ప్రతి సభ్యునికి అధికారం వుంది. తెలుగుదేశం పార్టీ సభ్యులే ప్రశ్నలు అడగడం, తెలుగు దేశం మంత్రులే సమాధానం చెప్పడం అని శాసన సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు అనడం సరికాదని మనవి చేస్తున్నాను. గత 35 సంవత్సరాలలో పసిపిల్లలు పాల పొడి విషయములో కుంభకోణాలు జరిగినా, సిమెంటు కుంభకోణాలు జరిగినా ప్రభుత్వ దృష్టికి తీసుకురాని కాంగ్రెస్ సభ్యులకు మేము చేసేది సరిగా కన్పించక పోవచ్చు కాని ఎక్కడ అన్యాయం జరిగినా దానిని ప్రభుత్వ దృష్టికి తెచ్చే హక్కు మాకు వుందని, మా హక్కును ప్రశ్నించే అధికారం రాజశేఖర్‌రెడ్డిగారికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— నేను క్లియర్‌గా చెప్పాను. పాస్, ఫెయిల్ అనే ప్రశ్న కాదు. అతని నెంబరును టేంపర్ చేశారు. నెంబరును మార్చారు. అలా మార్చే హక్కు ఇన్విజిలేటర్‌కు లేదు. అవసరమైతే ఆ స్టూడెంట్‌ను పిలిపించి ప్రిన్సిపాల్ వద్దకు తీసుకువెళ్ళాలి. స్టూడెంట్‌కు తెలియకుండా నెంబరు మార్చడం తప్పు. యూనివర్శిటీ అది తప్పని అంగీకరించింది. కనుక ఇందులో పొలిటికల్ మోటివేషన్ లేదు. తప్పు జరిగితే తప్పు జరిగిందని చెప్పడం తప్పు కాదు. తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవలసిన అవసరం వుందని నేను క్లారిఫై చేస్తున్నాను.

re : Establishment of Filaria Control Units in Guntur and Srikakulam Districts.

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు) :-

అధ్యక్షా, మామూలు పద్ధతి ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి 50 శాతం వాటా పైకం లభించగలదని ఆశిస్తూ, 1984-85లో నాలుగు బోదకాలు వ్యాధి అదుపు కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తమ కేటాయింపులను సూచించినపుడు, 1-9-1984 తేదీ గల వైద్య, ఆరోగ్య శాఖ ఆర్. టి. నెం. 1515

జి.ఓ. లో మంజూరయిన పథకాలను, ఇప్పటికే అమలులో వున్న పథకాలను అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం నుండి లభింపగలదని అంచనా వేసిన వాటా పైకం సరిపోదని కనుగొనడమయింది. ఈ కారణంగా అమలులో వున్న పథకాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అందుచేత పై జి. ఓ. లో పేర్కొన్న నాలుగు బోదకాలు వ్యాధి అదుపు కేంద్రాలను స్థాపించటానికి వీలు పడలేదు.

స్థానిక వైద్య సంస్థలు బోదకాలు వ్యాధి చికిత్సకు సంబంధించిన విషయాలను చూస్తాయి. బోదకాలు వ్యాధి అదుపు కేంద్రాల స్థాపన పథకాలకు కేంద్ర ప్రతిపాదిత పథకం వర్తిస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి లభించే సహాయంలో మాత్రమే వీటిని అమలు పరపడానికి వీలవుతుంది.

11-30 a.m. శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, బోదకాలు వ్యాధికి సంబంధించి సర్వే జరిపారు. ఆ సర్వే ప్రకారం కొన్ని ప్రాంతాలను రెండు సంవత్సరాల క్రితం ఐడెంటిఫై చేశారు. సత్తెనపల్లి, రేపల్లె, నర్సరావుపేటలలో ఈ వ్యాధి ఎక్కువగా వుందని తేలింది. దోమ కాటు వేసిన వెంటనే ఈ వ్యాధి రాదు. రెండు సంవత్సరాల తరువాత వస్తుంది. వాపు వచ్చిన తరువాత నయం చేయడం కష్టం అని డాక్టరైన వైద్య శాఖా మంత్రిగారికి తెలుసు. కనుక వ్యాధి ముదరక మునుపే ప్రివెన్షన్ చాలా అవసరం. ప్రివెన్టివ్ కేంద్రాలను మూడు చోట్ల యేర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నుండి 50 పర్సెంట్ వచ్చేలోపునసే రాష్ట్ర ప్రభుత్వం తన నిధుల నుండి ఈ కేంద్రాలు తెరిస్తే కేంద్రం నుండి వచ్చిన తరువాత జమ వేసుకోవచ్చు. ఇంత ప్రమాదకరమైన వ్యాధికి సంబంధించి ముందే తగిన ప్రివెన్టివ్ చర్యలు తీసుకోకుండా ఈ బోదకాలు కేంద్ర ప్రభుత్వానికి చెందిందా? లేక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిందా అని వారిపై వీరు, వీరిపై వారు బాధ్యతలు నెట్టి వేసుకోకుండా వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రయోజనం లేదు. కనుక ఈ వ్యాధి యొక్క తీవ్రతను, ప్రమాదాన్ని గుర్తించి దీనిని నివారించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— నేషనల్ ఫైలేరియా కంట్రోల్ ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వ పథకం. వారు 50 పర్సెంట్ కేటాయిస్తున్నారు. దానికి మ్యాచింగ్ గ్రాంట్ రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో 50 పర్సెంట్ కేటాయించడం జరుగుతున్నది. 84-85లో నాలుగు కేంద్రాలను చేపట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వపు 50 పర్సెంట్ సొమ్ము 13 లక్షలు వచ్చింది. ఆ పదమూడు లక్షలు అప్పుడు ప్రారంభించిన, ఆన్ గోయింగ్ స్కీమ్స్‌కు సరిపోతుంది కాని కొత్త స్కీమ్స్ టేకప్ చేయటానికి సరిపోదు. ఈ ప్రమాదకరమైన బోదకాలు

జబ్బును అరికట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుంది. రోగ లక్షణాలు కన్పించిన వారి నుండి రక్తం కలెక్టు చేయడం, దోమలను అరికట్టటం ఇప్పుడున్న హాస్పిటల్స్‌లో చికిత్స చేయడం జరగాలి. ఇప్పుడున్న హాస్పిటల్స్‌లో చికిత్సకు అవసరమైన మందులు, సిబ్బంది వున్నారు. నైట్ బ్లడ్ స్మియర్ కలెక్టు చేయటానికి రెండు సర్వే యూనిట్స్ పని చేస్తున్నాయి. దోమలను కంట్రోల్ చేసే కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంటుకుగాను గ్రాంట్ మంజూరు చేస్తున్నది. ఈ కార్యక్రమానికి మునిసిపాలిటీలు ఖర్చు చేస్తే, వాటికి రీఎంబర్స్ చేస్తున్నది. మునిసిపాలిటీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే ప్రభుత్వం లప్పకుండా సహాయం చేస్తుంది.

శ్రీ పి. వెంకటపతి :— వ్యాధి నిరోధించటానికి కేంద్రాలు తెరవాలని మేము చెబుతుంటే ఆన్ గోయింగ్ స్కీమ్స్‌కే డబ్బు సరిపోతున్నదని మంత్రిగారు చెప్పడం ఆశ్చర్యంగా వుంది. ఈ ప్రమాదాన్ని అరికట్టటానికి యేమి చర్యలు తీసుకుంటున్నారు అనే దానికి సమాధానం చెప్పండి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— సరైన చర్యలు తీసుకోటానికే ఏడు కేంద్రాలు వున్నాయి. కంట్రోలు యూనిట్స్ రాష్ట్రంలో 24 వున్నాయి. సర్వే యూనిట్స్‌కు రక్తం కలెక్టు చేసే బాధ్యత వుంది. వ్యాధి సోకినట్లు తెలియగానే స్థానిక హాస్పిటల్స్‌లో వైద్యం చేయిస్తున్నారు. దోమలను కంట్రోలు చేయటానికి స్థానిక సంస్థలకు వన్‌థర్డ్ గ్రాంటు ఇస్తున్నాము. వీటి ద్వారా ఈ వ్యాధిని అరికట్టటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ పి. వెంకటపతి :— కంట్రోలు కేంద్రాలు చేసే పని హాస్పిటల్స్ చేయలేవు. మందులు ఇవ్వడం వరకే హాస్పిటల్స్ చేస్తాయి కాని అక్కడ ప్రయోగాలు జరగవు.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— నైట్ బ్లడ్ స్మియర్ కలెక్షన్ సర్వే వారు చేస్తారు. దోమలను అరికట్టటం మునిసిపాలిటీ వారు చేస్తారు. చికిత్స హాస్పిటల్ వారు చేస్తారు. ఈ మూడు కార్యక్రమాలు జరుగుతున్నాయి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— నడుస్తున్న నాలుగు కేంద్రాలు కాక మిగిలిన కేంద్రాలు యేవి? ఇది కేంద్ర ప్రభుత్వ స్కీము కనుక వ్యాధి యొక్క తీవ్రతను గుర్తించి కేంద్ర ప్రభుత్వాన్ని ఎక్కువ సహాయం కోరారా? కోరితే వారి నుండి వచ్చిన సమాధానం ఏమిటి?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— కావలి, రాజోలు, భద్రాచలంలలో కేంద్రాలు వున్నాయి. ఇప్పటికి 24 కేంద్రాలలో ఈ కార్యక్రమం నడుస్తున్నది.

ఫైలేరియా క్లినిక్సు నాలుగు చోట్ల నడుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 1984-85లో 13 లక్షల 71 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. 1985-86లో 11 లక్షల 74వేల రూపాయలు ఇవ్వడం జరిగింది, అయితే రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం 67 లక్షలు ఖర్చు పెట్టటం జరిగింది. కేంద్రం నుండి వచ్చేది తక్కువ అయినా మన నిధుల నుండి తీసుకొని వాడుకోవడం జరుగుచున్నది.

గౌతు సత్యుడు :— శ్రీకాకుళం జిల్లాలో ఈ బోదకాలు వ్యాధి యెక్కువగా వున్నది. అక్కడ ఫ్లోరోసిస్ ఇంజెక్షన్ దొరకక ప్రక్క రాష్ట్రం ఒరిస్సా నుండి తెచ్చుకునే పరిస్థితులు వున్నాయి కనుక ప్రభుత్వ పరంగా ఆ ఇంజెక్షన్ సప్లయి చేయిస్తారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు క్రింద మొత్తం గ్రామాలన్నిటిలో నివారణ చర్యలు తీసుకోవడం, ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతున్నది. కాని శ్రీకాకుళం జిల్లాలో వున్న అర్బన్ ఏరియాలలో మాత్రం ఇబ్బంది వస్తున్నది. అర్బన్ ఏరియాలో పైలట్ ప్రాజెక్టుకు సెంట్రల్ గవర్నమెంట్ అసిస్టెన్స్ రాదు. స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వము భరించాలి. అలాగే మందులకు కూడా కొరత యేర్పడుతున్నది. దోమల నివారణకు చర్యలు తీసుకుని కావలసిన మందులు సప్లయి చేయబడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— గతంలో కుష్టు వ్యాధి గల వారినే దగ్గరకు రానిచ్చే వారు కాదు. ఇప్పుడు బోదకాలు వున్న వారిని కూడా దగ్గరకు రానివ్వడం లేదు. ఆదిలాబాద్, కరీంనగర్‌లలో కూడా ఈ వ్యాధి ఎక్కువగా వుందని గుర్తించారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— మన రాష్ట్రంలో చాలా జిల్లాలలో ఈ వ్యాధి వున్న మాట వాస్తవమే. దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ యం.వి.వి. రామారావు (రామచంద్రాపురం) :— తూర్పు గోదావరి జిల్లా మండపేట, రామచంద్రాపురంలో ఈ వ్యాధి ఎక్కువగా వుంది. అక్కడ యేమి చర్యలు తీసుకుంటున్నారు.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— తెలంగాణా ప్రాంతంలో కూడా ఈ వ్యాధి వ్యాపించి వుంది కనుక దీనిని సంపూర్ణంగా దూరం చేయటానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ):—ఈ వ్యాధి పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ, నర్సాపురం, పాలకొల్లు, తాడేపల్లిగూడెంలలో కూడా యెక్కువగా వుంది. అక్కడ ఇంజెక్షన్స్ కూడా దొరకడం లేదు. అక్కడ ప్రత్యేకంగా కేంద్రాలు యేర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— సభ్యులు చెబుతున్న దానిని బట్టి రాష్ట్ర మొత్తంగా ఈ వ్యాధి ప్రబలి వున్నట్లు అర్థమవుతున్నది. ఆరోగ్య శాఖా మంత్రిగారు స్వయంగా డాక్టరు కనుక వారికి ఈ వ్యాధి గురించి పూర్తిగా తెలుసు. కనుక మన ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులతో దీనిని ముడి పెట్టకుండా ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే కేటాయించటానికి ప్రయత్నిస్తారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— మైగ్రేషన్ వల్ల ఈ వ్యాధి ప్రబలుతున్నది. దీని నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వం రు. 67 లక్షల పైచిలుకు ఖర్చు పెడుతున్నది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం రు. 13 లక్షల 70 వేలు ఇచ్చింది, ఈ సంవత్సరం రు. 11 లక్షల 70 వేలు ఇచ్చింది. అయినప్పటికి దోమలను నివారించటానికి, మందుల సప్లయికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.

శ్రీ పి. వెంకటపతి :— కేంద్రాలు పెట్టటానికి ప్రయత్నిస్తారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— గత సంవత్సరం ఇచ్చిన జి.ఓ. ప్రకారం ఈ సంవత్సరం అది సాధ్యం చేయటానికి ప్రయత్నిస్తాము.

## PAPERS LAID ON THE TABLE

1. re : Annual report of the A.P. State Non-resident Indian Investment Corporation Limited.

Chief Minister (Sri N.T. Rama Rao) :— Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh State Non-resident Indian Investment Corporation Limited for the year 1983—84 together with the Audit Report and Comments of the Comptroller and Auditor General of India in compliance with section 619-A (3) of the Companies Act, 1956.

2. re : Fifth Annual Report of the A.P. State Civil Supplies Corporation Limited.

Sri N.T. Rama Rao :— Sir, I beg to lay on the Table a copy of the Fifth Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for 1979—80, in accordance with the provisions of section 619-A (3) (b) of the Companies Act, 1956.

3. re: Special Order issued in G.O.Ms. No. 111, F & A (Agri. V) Dept. dt. 19-2-1985.

Minister for Small Scale Industries : (Sri S. Ramachandra Reddy) (Deputising the Minister for Agriculture) :— Sir, I beg to lay on the Table a copy of the Special Order issued with G O. Ms. No. 111, F & A (Agri. V) Department, dt. 19-2-1985 annulling the orders of the A.P. Administrative Tribunal as required under clause (6) of Act, 371-D of the Constitution of India.

4. re: 25th Annual Report & Accounts of A. P. State Ware-Housing Corporation.

Sri S. Ramachandra Reddy :— Sir, I beg to lay on the Table a copy of the 25th Annual Report and Accounts of the A.P. State Warehousing Corporation for the Financial Year 1982-83 as required under Section 31 (11) of the Warehousing Corporation Act, 1962.

5. re: Rules for the Constitution and Operation of the Medical Education Fund for Siddhartha Medical College, Vijayawada.

Minister for Medical and Health (Dr. M.S.S. Koteswara Rao): Sir, I beg to lay on the Table a copy of the Rules for the Constitution and Operation of the Medical Education Fund for Siddhartha Medical College, Vijayawada issued in G.O. Ms. No. 91 M & H dt. 6-2-1984, as required under section 15 (2) of the A.P. Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

6. re: Rules Relating to admission of candidates into P. G. courses in Medical Colleges in the State.

Dr. M.S.S. Koteswara Rao :— Sir, I beg to lay on the Table a copy of the amendments to rules relating to admission to candidates into Post Graduate Courses in Medical Colleges in the State issued in G.O.Ms. No. 184 M & H (E2) dt. 21-3-1985, as required under section 15 (2) of the A.P. Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

7. re: Special Order issued in G. O. Ms. No. 400 M & H dt. 11-7-1985.

Dr. M.S.S. Koteswara Rao :— Sir I beg to lay on the Table a copy of the Special order issued in G.O. Ms. No. 400, M & H dt. 11-7-1985 annulling the orders of the A.P. Administrative Tribunal, as required under clause (6) of Act, 371-D of the Constitution of India.

8. re: Special Order issued in G.O.Ms. No. 438, F & R D (For. IV) Department, dt. 22-12-1984.

Minister for Forest (Sri A. Mahipal Reddy) :— Sir, I beg to lay on the Table a copy of the Special Order issued in G.O.Ms. No. 438 F & R D (Fr. IV) Department, dt. 22-12-1984 annulling the orders of the A.P. Administrative Tribunal, as required under clause (6) of Act, 371-D of the Constitution of India.

9. re: Amendment issued to A.P. Forest Offences (Compounding and Prosecution) Rules, 1969.

Sri A. Mahipal Reddy :— Sir, I beg to lay on the Table a copy of the amendment issued to the A.P Forest Offences (Compounding and Prosecution) Rules, 1969, issued in G.O.Ms. No. 128, F & RD (For. III) Department, dt. 25-3-1985 as required under sub-section (5) of Section 68 of the A.P. Forests Act, 1967.

Chairman :— Papers laid.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1985—86
### Demands for Grants

Demand No. XI—Transport
Demand No. XVI—Public Work
Demand No. XLVIII—Road Development
Demand No. XLVII—Minor Port Development
} Continued

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, నేను ముఖ్యంగా రెండు డిమాండులపై మాట్లాడదలచుకున్నాను. మొదట ఆర్.టి.సి. గురించి మాట్లాడదలచుకున్నాను. ఆర్.టి.సి. పబ్లిక్ రంగంలో వున్న సంస్థ. దీనిని ఆదర్శంగా నడపవలసివుంది. కాని దురదృష్టవశాత్తూ పబ్లిక్ రంగం కన్నా ప్రైవేటు రంగం మంచిది అనుకునేటంతగా హీన పరిస్థితికి ఆర్.టి.సి. దిగజారిపోతున్నది. దీనికి ముఖ్యంగా మిస్ మేనేజిమెంటు, మిస్ ఎప్రాప్రియేషన్ ప్రధాన కారణాలు. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ప్రతిష్ఠ కోసం ప్రాకులాడకుండా వ్యక్తుల గురించి ఆలోచించకుండా ఇదివరకు పని చేసిన ఐ.ఎ.ఎస్. అధికారి సూర్యనారాయణగారిని తిరిగి తీసుకువచ్చి జనరల్ మేనేజరుగా వేయండి. అయిదు సంవత్సరాలు కదల్చకుండా అక్కడే వుంచండి. అప్పుడు సంస్థ ఎంత బాగుపడుతుందో అర్థమవుతుంది. ఇక రెండవది, ఈ సంస్థను చీల్చి అనేక కార్పొరేషన్స్ చేశారు. ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోండి. కార్పొరేషన్స్ ఎక్కువ చేయడం వల్ల ఓవర్ హెడ్ చార్జెస్ పెరుగుతాయి. కార్మికుల ప్రయోజనాలు రాష్ట్రం మొత్తం మీద దెబ్బతింటాయి. నష్టం ఎక్కువ అవుతుంది. దానికి బదులుగా రీజనల్ మేనేజర్సును సమర్థులైన వారినిపెట్టి వారికి ఎక్కువ అధికారాలు ఇచ్చేటట్లు చేయండి.
3. ఇప్పుడు ప్రయివేటు బస్‌లకు ఇస్తున్నటువంటి సదుపాయాలు మంచివికావు. దాని వల్ల ఆర్.టి.సి.కి చాలా నష్టం వస్తున్నది. అన్ని తాలూకా కేంద్రాలలో ఆర్.టి.సి. బస్‌ల

వెనకాల ప్రయివేటు బస్‌లు ఉంచుకొని కాన్వాస్ చేసి ప్రయాణీకులను తీసుకొనిపోతున్నారు. దానిని అరికట్టాలి లేకపోతే లాభం లేదు. 4. ఈ సంస్థలో ఇప్పటికీ కొనుగోలులో జరుగుతున్నటువంటి అక్రమాలు ఒకవైపు ఉండగా వచ్చిన సామానులు, టైర్లు మొదలైనవి బ్లాక్‌మార్కెట్లోకి విస్తారంగా పోతున్నాయి. చెడిపోయినబస్‌లకు కావలసిన స్పేర్‌పార్ట్సు దొరకక రిపేర్సుకు వచ్చిన బస్‌లు బస్ డిపోలలో 4, 5 మాసాలు ఉండిపోతున్నాయి. 5. కార్మికులలో క్రమశిక్షణ అవసరమే. క్రమశిక్షణను నెలకొల్పాలి. ఈనాడు ఎందుకు ఈ స్థితి వచ్చింది? గత ప్రభుత్వ హయాములో నిజమైనటువంటి కార్మిక సంస్థలను దెబ్బ తీయడానికి కార్మికులలో చీలికలు ప్రోత్సహించి పోటీ కార్మిక సంస్థలనుపెట్టి వాటిని అధ్వానం చేశారు. కార్మికుల ఉద్యమాలను చీల్చే ఉద్దేశం వుండకూడదు, అటువంటి అనర్థకాలకు పూనుకోకుండా వుండాలి. అప్పుడే క్రమశిక్షణ పాటించబడుతుంది. 6. కార్మికుల, ఉద్యోగుల మధ్య సమన్వయం జరగాలంటే వారి ప్రమోషన్సు ట్రాన్స్‌ఫర్సు రీజనబుల్‌గా వుండాలి. ఇటీవల కొంతమంది డిపో మేనేజర్సు హైకోర్టుకు, మరికొంత మంది సుప్రీం కోర్టుకు పోయారు. వారికి రావలసిన ప్రమోషన్సు రాలేదని కోర్టులకు పోయారు. వారు అంత తీవ్రమైన స్థితికి యెందుకు పోతున్నారు? అటువంటి పక్షపాతం జరుగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. కార్మికులు న్యాయమైన కోర్కెల కోసం ఆందోళనకు, సమ్మెకు పూనుకొంటున్నారు. వారు ఆ స్థితికి రాకుండా ఎమికబుల్‌గా పరిష్కరించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు చాలా ఎక్స్‌ప్రెస్ బస్‌లు వుండడంవల్ల అవి అన్ని స్టేజీలలో ఆగకపోవడంవల్ల ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. అందుచేత పాసింజరు బస్‌ల సంఖ్య పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. అవి విధిగా ప్రతి స్టేజిలో ఆగేటట్లు చూడండి. పాసింజర్సు ఒక కిలో మీటరు వెనుకకో, ఒక కిలో మీటరు ముందుకో పరుగెత్తుకుపోయి ఎక్కే పద్ధతి పెట్టకండి. సరిగ్గా బస్ స్టేజిలో ఆగేటట్లు చూడండి. లేకపోతే అది నష్టకరం. బస్‌లలో ఓవర్ లోడుగా పాసింజర్సును తీసుకునిపోవడానికి మీరు ఆఫీషియల్‌గా అంగీకరించండి. దానిని నష్టపరచకండి. ఈనాడు యీ సంస్థలో క్యాజువల్ లేబర్సు వున్నారు. వారు కంటిన్యువస్‌గా వుండేట్లు అవసరమైన చర్యలు తీసుకోవాలి. నర్సంపేట బస్‌డిపో సగం తయారైంది, మిగిలిన నిర్మాణం ఆగిపోయింది. ఇది వరంగల్ జిల్లాలో నా నియోజక వర్గంలో వుంది. దానిని త్వరగా పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాను. ఇక రోడ్ల విషయం మనవి చేస్తాను. రోడ్లు ఎంత అధ్వాన్నంగా వున్నాయో గౌరవనీయులైన సభ్యులు చెప్పారు. దానిని గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన విషయంలో రెండు సూచనలు చేయదలచుకున్నాను. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్‌ను తీసుకొనడానికి పూనుకొనడం లేదు. ఎక్కువ సంఖ్యలో మన రోడ్లను హైవే క్రింద తీసుకొనడానికి కావలసిన ప్రయత్నం చేయాలి. బ్రిడ్జిల నిర్మాణం ప్రయివేటు వ్యక్తులకు

అప్పగించకూడదు. ఇప్పటికైనా ఆ నిర్ణయాన్ని మార్చుకోవాలని మనవి చేస్తున్నాను. జిల్లా పరిషత్‌కు సంబంధించి అనేక రోడ్లు వున్నాయి. చాలా కీలకమైన గ్రామాలకు కేంద్రాలకు లింకు అయిన రోడ్లు వున్నాయి. వాటిని పిడబ్ల్యుడి వారు తీసుకోవాలి. జిల్లా పరిషత్‌కు గ్రాంట్సు కాని డబ్బులు కాని లేవు. అందుచేత ఆ రోడ్లను మీరు తీసుకుంటే బాగా మెయిన్‌టెయిన్ చేయడానికి అవకాశం వుంటుంది. నా నియోజక వర్గానికి సంబంధించి ఒక విషయం మనవి చేస్తాను. నర్సంపేట నుంచి మల్లంపల్లికి, నర్సంపేట నుంచి ఇల్లందుకు పోయే పిడబ్ల్యుడి రోడ్సు వున్నాయి. వాటిని తారురోడ్లుగా మార్చడానికి పూనుకోవాలి. వరంగల్ నుంచి నర్సంపేట పోయే రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది. దానిని గురించి ఎన్నోసార్లు క్వశ్చన్సు వేసాము. వాటిని బాగుచేస్తామని అన్నారు. కాని ఇంతవరకు చేయలేదు. ఈనాడు ఎన్.ఎం.ఆర్ వర్కు-ఛార్జిడు ఎంప్లాయీస్ వేల సంఖ్యలో వున్నారు. వారు కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వారి కోర్కెలను ఆమోదించండి. మళ్ళీ ఆందోళనకు పూనుకునే విధంగా చేయవద్దని మనవి చేస్తున్నాను. ఆర్.టి.సికి నష్టాలు రాకుండా కాపాడాలంటే మళ్ళీ మీరు సూర్యనారాయణ, ఐ.ఏ.ఎస్., గారిని తీసుకొనివచ్చి, 4, 5 సంవత్సరాలు కదపకుండా ఉంచండి. ఆయన ఆ విధంగా కృషి చేయడంవల్లనే శ్రీ అజిత్‌సింగ్‌గారికి ఆ పేరు వచ్చింది. ప్రతిష్టకు పోకుండా అది చేయడం చాలా అవసరమని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు (గుంటూరు-II) :— అధ్యక్షా, రోడ్డు రవాణా పద్దు మీద కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. ప్రజా సౌకర్యం కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు బస్‌లను జాతీయం చేయాలని శ్రీ సంజీవరెడ్డిగారి హయాములో ప్రారంభించారు. కాని 1983 సంవత్సరం నుంచి ఇంతవరకు ముఖ్యమైన రూట్సును నేషనలైజు చేయడం జరుగలేదు. ఈ ప్రభుత్వం యీ బస్‌ల నేషనలైజేషనుకు వ్యతిరేకంగా వుందా అనే భావం ప్రజలలో కలుగుతున్నది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత బస్ ఛార్జీల పెరుగుదల విపరీతంగా వుంది. ప్రజా సౌకర్యంకోసం బస్ డిపోలలో రాత్రిపూట ప్రయాణం చేసే వారికి మంచినీటి వసతి లేదు. ఆ మంచినీటి వసతి కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ప్రతి ఆర్‌టిసి బస్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు తప్పకుండా వుండాలి. ఒకవేళ ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు వుంటే అందులో మందులు ఏమీ లేకుండా వుంటున్నాయి. గ్రామీణ రూట్సులో ఒక్కొక్క బస్‌లో మూడు బస్‌లలో ఎక్కే జనం ఎక్కి ప్రయాణం చేస్తున్నారు. కనుక ఎక్కువ బస్‌లను వేసి ప్రజలకున్న అసౌకర్యాలను తొలగించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను. 4 లక్షల జనాభాగల గుంటూరు పట్టణంలోని సిటీ సర్వీసులు ఇంకా నేషనలైజు చేయవలసినవి వున్నాయి. ఈ గుంటూరు పట్టణంలో 50 ఆర్.టి.సి బస్‌లు మాత్రమే తిరుగుతున్నాయి. అవి కూడా కండిషనులో వుండవు.

మేము కలెక్టరుగారిని కలిస్తే ప్రైవేటు బస్‌లను ఎక్స్టెండు చేయడానికి ఆర్‌టిసి వారు అభ్యంతరం చేస్తున్నారని, ఆర్‌టిసి రూట్సు ఎక్స్టెండు చేయాలని అంటే ప్రైవేటు బస్ ఆపరేటర్సు కోర్టుకు వెళ్లి స్టేలు తీసుకొని వస్తున్నారని చెప్పారు. ఈమధ్య గుంటూరులో విద్యార్థులు ఆందోళన చేయడం జరిగింది అప్పుడు నేను జోక్యం చేసు కొని ప్రయివేటు మేనేజిమెంటు వారితో మాట్లాడడం జరిగింది. అందువేలి గుంటూరు సిటీ బస్ రూట్సు విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే నేషనలైజు చేయాలని కోరుతున్నాను. ఆర్‌టిసి విభజించాలనే పథకం వున్నట్లు తెలిసింది. ఇంకా విభజిస్తే అది ఆర్‌టిసికి ఖర్చుతో కూడిన విషయం అవుతుంది. దానివల్ల సామర్థ్యం పెరగదు. అందుచే అటువంటి ప్రయత్నం చేయకూడదని మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా పర్మిట్సు పేరిట కొన్ని బస్‌లు త్రిప్పుతున్నారు. గుంటూరులో కాని విజయ వాడలో కాని ఆర్‌టిసి బస్‌లకన్నా మూడు రెట్లు యీ బస్‌లు ఎక్కువ తిరుగుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఎన్నో కోట్ల రూపాయల నష్టం వస్తున్నది. ఈ నష్టాల నుంచి బైట పడడానికి ప్రయత్నం చేయాలి కాని ప్రతిసారి రేట్సు పెంచడం భావ్యం కాదు. అందుచేత యీ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తు న్నాను. ఆర్‌టిసి ఎంప్లాయీస్ - డ్రయివర్సు కాని కండక్టర్సు కాని నిత్యం వారు డ్యూటీస్‌కు వెళతారు. వారి పిల్లలకు పేరెంట్సు కేర్ తగ్గుతూ వుంటుంది. కనుక డిపో వున్నచోట వారి పిల్లల కోసం హాస్టల్సు యేర్పాటు చేయడం చాలా అవసరం. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రోడ్సు విషయం మా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు విపరంగా చెప్పారు. ఇక్కడి నుంచి నాగార్జునసాగర్ వెళ్ళేప్పుడు ఎర్త్ డాం ప్రక్కన వున్న రోడ్డునుంచి హెవీ వెహికల్సును ఎలౌ చేయడం లేదు. కనుక ఒక రోడ్డు వేయాలనుకోవడం జరిగింది. ఆ రోడ్డు ఎవరు వేయాలి. ఆ రోడ్డుకు డ్యామ్ నుంచి డబ్బు తీసుకొని వేయాలా లేక ఆర్. అండ్ బి. వారు వేయాలా అనే విషయం తేలలేదు. వెంటనే ఆ రోడ్డు అక్కడ వేయించాలని మనవి చేస్తున్నాను. లేకపోతే చాలా ఇబ్బందులు యేర్పడుతాయి. నేను చేసిన సూచనలను మంత్రిగారు పరిశీలించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

12.00 noon శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్, బిల్డింగ్స్ పద్దుల క్రింద మంత్రి ప్రవేశపెట్టిన డిమాండ్సును నేను సంపూర్ణంగా సమర్థించలేకపోతున్నాను. ఎందుకంటే— మూడు నాలుగు సంవత్సరాల నుంచీ చూస్తున్నాము - మంత్రులు మారినా పదజాలం, అంకెలు ఏమీ మారలేదు. సంకల్పిస్తున్నాము, చేస్తున్నాము అని పదాలు వాడారు తప్ప - ఈ పరిస్థితులలో ఏలా చేయాలి అనే వాస్తవిక దృష్టిలేదు. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకున్నప్పుడు - నేషనలైజేషన్ కొన్ని మంచి ఫలితాలు ఇచ్చింది అని మనకు తెలుస్తుంది. మన రాష్ట్రంలో కూడా నేషనలైజేషన్ ప్రవేశ

పెట్టాము. మొదట కృష్ణా జిల్లా తరువాత గుంటూరు తరువాత అనంతపురం నేషన లైజ్ చేశాము. అలా 85 శాతం జాతీయం చేయడం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక - రెండున్నర సంవత్సరాలు అయినా యెక్కడ జాతీయం చేసినట్లు కనిపించడం లేదు. పత్రికలలో ప్రకటనలు చేస్తున్నారు తప్ప యెక్కడా చేసినట్లు కనిపించడం లేదు. వారి ఉద్దేశం యేమిటో వారికే తెలియాలి. ప్రయివేటు బస్సులను ప్రోత్సహించడం కోసమే జాతీయకరణకు పూనుకోలేదని అనిపిస్తున్నది. అన్ఎకన మిక్ రూట్స్ విషయంలో వారికి ఇంట్రెస్ట్ వున్నవారికి ఇస్తారని అభిప్రాయపడు తున్నాము. దానివల్ల చాలా ఇబ్బంది కూడా వుంటుంది. ప్రయివేటు బస్సులద్వారా ప్రభుత్వ రంగ సంస్థను దివాళా తీయించడం ఉద్దేశంగా కనిపిస్తున్నది. ఒక పథకం ప్రకారం యీ ప్రయివేటు వారిని ప్రోత్సహిస్తున్నారని అనిపిస్తున్నది. భారతంలో సవ్యసాచి పాండవులను పొగడుతూ వారికి ఆధ్వర్యం వహించాడు - అట్లాగే వీరు ప్రయివేటు వారిని పొగడడం కనిపిస్తున్నది. ప్రయివేటు బస్సులతో వీరు లోపాయి కారీగా వుండి వారితో లాలూచీ వుంటున్నది. దానికి నా దగ్గిర ఆధారాలు వున్నాయి. తెలుగుదేశం అధికారంలోకి వస్తే న్యాయం నాలుగు పాదాలు నడిపిస్తామని, అవినీతి అక్రమాలు రూపుమాపుతామని చెప్పడం జరిగింది. అవినీతి విషయంలో - నంద్యాల డిపో మేనేజర్‌ను ఏసిబీవారు వలపన్ని పట్టుకుని కేసు పెట్టడం జరిగింది. ఆ డిపో మేనేజర్ అక్కడే వున్నాడు - ఆయనపై చర్య తీసుకోలేదు. అవినీతి డిపో మేనేజర్ నుంచి క్రింది వరకు రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ అవినీతి కాంగ్రెసు కాలంలో వుండేదని రోజూ చెపుతున్నారు. ఇప్పుడున్న అవినీతికి మంత్రి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ప్రయివేటు వారికి లాభాలు చేకూర్చడం కోసం - ప్రతి సీటుకు టాక్సు 390 రూపాయలు చేస్తామని చెప్పి తరువాత రు. 100 తగ్గించారు. కాంట్రాక్టు క్యారేజ్ బస్సులకు. ఏమి అవసరం వచ్చింది తగ్గించడానికి? ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదు. దానివల్ల ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయి. 1980లో ఆర్టీసీతో సమానంగా రు. 390 వేస్తామని ఉత్తర్వు జారీ చేశారు - కానీ అమలు చేయలేదు. ఆర్టీసీతో బాటు పన్నులు పెంచడంవల్ల ప్రయివేటువారి అక్రమ రవాణా అరికట్టడానికి అవకాశం వుంది. రు. 390 నుంచి రు. 290కి తగ్గించారేమిటి అంటే కేంద్ర ప్రభుత్వం అవరోధం వుంది- మోటారు వెహికిల్స్ రూల్సు మార్చాలని చెపుతున్నారు. వీరు చేసే జాతీయ విధానానికి దానికి సంబంధం లేదు. ప్రయివేటు వారిమీద ఆంక్షలు విధించాలంటే కేంద్రంతో సంప్రదించి చేయవచ్చు. ఇప్పుడైనా ప్రయివేటు బస్సులు ప్రోత్సహించడం మాను కోవాలి. ఒకచోటు నుంచి ఇంకో చోటుకి నిర్ణీత స్థలానికి వెళ్ళాల్సి వుంటుంది వారు. కానీ వారు యెక్కడికి పడితే అక్కడికి వెళ్తూ రోజూ యెన్నో బస్సులు నడుపుతున్న విషయం అందరికీ తెలుసు. టూరిస్టు బస్సులు, క్యారేజి బస్సులు యెన్నో ఆంగళ్ళు ఓపెన్ చేసుకుంటున్నారు. ఆర్టీసీ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం అంటూ ఒకవైపు

నష్టాలు కలుగజేస్తున్నారు. ఆర్టీసీ నష్టాలకు ఒక కారణం వుంది. అవి నిర్ణీత టైముకు బయలుదేరవు, వెళ్ళవు మంత్రి ఆర్టీసీ ఆదాయంలో రు 271 లక్షల లాభం చూపించినా లోపల యేమి జరుగుతున్నదో కూడా తెలుసుకోవాలి, వారు ఇంకా కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకుంటే ఆర్టీసీ నష్టాలు లేకుండా చేయడానికి వీలుంటుంది. ప్రయివేటు బస్సుకు నలుగురు సిబ్బంది వుంటారు. ఆర్టీసీలో ఇప్పుడు 8 మంది ఉన్నారు అది తగ్గించి లాభం చేకూర్చవచ్చు. స్పేర్ పార్ట్సుకు, డీజిల్ ఆయిల్‌కు సంవత్సరానికి రు 70 కోట్లు ఖర్చు పెడుతున్నారు. బస్సులు నిలిపి వుంచినప్పుడు కూడా ఇంజన్ రన్నింగులో వుంచుతారు. దానివల్ల యెంతో డీజిల్ ఆయిల్ వేస్ట్ అవుతుంది ప్రభుత్వం ఇటువంటివి సరిచేయాలి ఆర్టీసీ నిర్వహణలో ప్రయాణీకుల పైన ఎక్కువ భారం పడుతున్నది బస్సు స్టేషన్సుకు ఎక్కువ వ్యయం అవుతున్నది. కానీ షెడ్స్ పెంచడం లేదు రూట్స్ పెంచుతున్నారు – కాంగ్రెసు టైములో కూడా జరిగింది, ముందు నోటీసు ఇచ్చి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ రూట్స్ పెంచాలి

కాని అది యెట్లా చేస్తున్నారో కాని సవరణల రూపంలో రూ. 6 కోట్లు భారం, యీ రేట్స్ కూడా పెంచడం జరిగింది ఇది ప్రజాస్వామ్య ప్రాతిపదిక మీద కాకుండా ప్రత్యేకమైన యేదో సవరణల రూపంతో కాని, ఆర్డినెన్స్‌ల ద్వారా కాని యీ చార్జీలు పెంచడం జరుగుతోంది. ఇంతకు ముందు ఉభయ కమ్యూనిస్టులతో నేను కూడా 1980లో ఆర్.టి సి బదులు ప్రయివేటు బస్సులు కూడా తీసుకోవాలన్నప్పుడు అందరం దానిని నిరోధించడం జరిగింది. అయితే ఇన్ని ప్రయివేటు బస్సులు తిరుగుతూ వుంటే మిత్ర పక్షాల వారు యెందుకు సైలెంట్‌గా వున్నారో వారు కూడా సమాధానం చెప్ప వలసి వుంది. కనుక యీ ప్రయివేటు బస్సులను తిరగకుండా అదుపులో పెట్టాలని మనవి చేస్తున్నాను. అంతేకాదు ఆర్.టి సి. ని జోన్స్ చేసినారు. వీటిని జోన్స్ చేయడం యెవరికయినా అధికారికంగా, అనధికారికంగా అవకాశాలు యివ్వడానికి యీ విధంగా చేస్తున్నారేమో కాని అది యే విధంగాను ఉపయోగకరంగా లేదు. ఇది తమిళ నాడులో కూడా చూసినాము మన ప్రభుత్వం యేమి చేసినా అక్కడిది కాపీ కొడు తున్నారు. ఆ విధంగా యెందుకు కాపీ కొట్టాలో అర్థం కావడం లేదు. అక్కడిది కాపీ కొట్టవలసిన అవసరం లేదు. ఏది మంచిదయితే ప్రజల సౌకర్యార్థం, దానిని బాగా పరిశీలించి ప్రజాస్వామ్య పద్ధతులలో చేస్తే బాగుంటుంది. ఏదో తమిళనాడులో, లేక కర్ణాటకలో, మహారాష్ట్రలో చేసినారని అంటే యీ మధ్యాహ్న భోజనం స్కీము యే విధంగా మంట కలిసిపోయిందో, అదే విధంగా మంట కలిసిపోతుంది. ఇక రోడ్ ప్రమాదాల విషయం చూస్తే, అది విపరీతంగా పెరిగిపోయింది. 40 అడుగులు వెడల్పు వుండే రోడ్స్‌లో వున్న బిల్డింగ్స్ కూడా కొట్టివేయడం జరుగుతోంది. అంత మాత్రం చేత యీ ప్రమాదాలు అరికట్టలేము. దీనికి ఒక ఎక్స్‌పర్ట్ స్టడీ పెట్టి యీ

విధంగా ప్రమాదాలు యెందుకు జరుగుతున్నాయి? దీనికి నివారణ చర్య వుందా? ఆలోచించి ప్రభుత్వం ముందుకు వచ్చి తగిన యేర్పాట్లు చేస్తే బాగుంటుంది. గతంలో లారీలు కూడా, పగటి పూట బస్సులు నడవడం వల్ల రద్దీగా వుంటుందని రాత్రి పూట తిరగడానికి కొంత టైము యిచ్చినారు. అది కొనసాగేటట్లు కనపడడం లేదు. ప్రభుత్వము అందుకు తగిన శ్రద్ధ తీసుకుంటుందని ఆశిస్తున్నాను. మనకు ఇంటర్ స్టేట్ రోడ్స్ వుంటాయి. కాని అవి తమిళనాడు రోడ్స్, మహారాష్ట్ర రోడ్స్, కర్ణాటక రోడ్స్ లేక యే రోడ్స్ అని మనకు తెలియకుండా వుంది. తమిళనాడుకు సంబంధించి ఒకటిన్నర కిలోమీటర్ రోడ్ వుంటే, మనది కూడా ఒకటిన్నర కిలోమీటర్ రోడ్ వుంటుంది. ఆ విధంగా ప్రతి చోట తమిళనాడు రోడ్, ఆంధ్ర రోడ్ వస్తుంది. ఎక్కడయితే తమిళనాడు రోడ్ వుందో అక్కడ బాగా తారు రోడ్ వేసి బస్సు రాకపోకలకు అనుకూలంగా వుంది కాని ఆంధ్రా రోడ్ వచ్చేప్పటికి అది అసహ్యంగా ఉండి ప్రయాణం చేసేదానికి వీలు లేకుండా వుంది. ఎవరో ఒక ప్రయాణీకుడు తమిళనాడు వచ్చేటప్పుడు సగం రాత్రి అప్పుడు నిద్రలో యిది యే రోడ్డు వచ్చిందని లేస్తూ యిది ఆంధ్రా రోడ్డుగా వుందని అన్నాడుట. ఆ ప్రక్కన వున్న వాడు ఆంధ్రా రోడ్డు అని యెట్లా తెలుస్తున్నదని అంటే మన బస్సు పైకి, క్రిందికి యీ విధంగా కదులుతున్నదంటే యిది ఆంధ్రా రోడ్డుగా వుంది, తమిళనాడు రోడ్డుగా లేదని చెప్పడం జరిగిందట. అంటే మన ఆంధ్రా రోడ్స్‌కు సరియైన మెయిన్‌టెనెన్స్ లేదన్న మాట. వీటికి మనము సరిగా ఖర్చు పెట్టలేక పోతున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ యింతకు ముందు వీటికి కొన్ని గ్రాంట్స్ కూడా యివ్వడం జరిగింది. ఇప్పుడు యింటర్ స్టేట్ రోడ్స్‌కు గ్రాంట్ వస్తున్నదా? లేదా తెలియదు కాని, యింతకు ముందు కూడా బాగారెడ్డిగారు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి యింటర్ స్టేట్ రోడ్స్ అభివృద్ధి కోసం కొంత డబ్బు కేంద్రం నుంచి కేటాయించడం జరిగింది. ప్రభుత్వం కూడా ఆ విధంగా కేటాయింపులు చేసుకుంటూపోతే బాగుంటుంది. ఇక జాతీయ రహదార్ల విషయం చెప్పాలంటే యీ దేశంలో యెక్కువ జాతీయ రహదార్లు వున్నాయి. ఈ రహదార్లు, హైదరాబాదు టు కరీంనగర్, విజయవాడ టు మచిలీపట్టణం, వీటికి చాలా హెవీ ట్రాఫిక్ పొటన్షియాలిటీ వుంది. వీటికి యెక్కువ ఫండ్స్ కేటాయించక పోవడం చాలా విచారకరం. దీనికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి కాని లేక మన రాష్ట్ర ప్రభుత్వం అయినా యెక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. ఇక జిల్లా రోడ్స్ విషయం తీసుకుంటే కొన్ని రోడ్స్ 1978లో యే విధంగా ఎంత పొడవు వున్నాయో అంతే పొడవు రోడ్స్ యీనాడు కూడా వున్నాయి. అవి జిల్లా పరిషత్తు నుంచి ఆర్. అండ్ బి. యెందుకు తీసుకోవడం లేదు? వాటిని ఆర్. అండ్ బి. వారు డబ్బులు లేక తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నది. ఈనాడు వాటి ట్రాఫిక్ పొటన్షియాల్టి పెరిగింది కనుక ఆర్. అండ్ బి వారు వాటిని తీసికోవలసిన అవసరం ఉంది. శాసన సభ్యులు రిప్రజంట్

చేసినటువంటి రోడ్ యేది ముఖ్యమైనది చూసి ఆ రోడ్‌ను ఆర్. అండ్ బి. వారు తీసి కుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు రోడ్ పొటన్షియాలిటీ యెక్కువ అయిపోయింది. ట్రాఫిక్ యెక్కువ కావడం వల్ల మనము జల మార్గాలు అభివృద్ధి చేయవలసిన అవసరం యెంతైనా ఉంది. మనకు బకింగ్‌హామ్ కెనాల్, గోదావరి, కృష్ణా రివర్స్ ఉన్నాయి. వీటితో కూడా మన జల మార్గాలు అన్వేషించాలి. ఇంకొక 10 సంవత్సరములకు యింకాయెక్కువ ట్రాఫిక్ పెరుగుతుంది. ట్రాఫిక్ రద్దీ యెక్కువ అయి యాక్సిడెంట్స్ యెక్కువ కావడానికి అవకాశాలు ఉన్నాయి. కనుక యీ జలమార్గాలు అన్వేషిస్తే బాగుంటుంది. యింటర్నల్ వాటర్‌వేస్ విషయంలో ఒక ప్రిలిమినరీ రిపోర్టు కేంద్రానికి పంపించినది యేమైనది? మంత్రిగారు సెలవివ్వాలి. అదేవిధంగా దీనికి బ్లూ ప్రింట్ తయారుచేసి ఒక సమగ్రమైన రిపోర్టు తీసికొని యీ అభివృద్ధి వనరులను కూడా సమకూర్చి కేంద్రప్రభుత్వంతో సమాలోచనలుచేసి ఈ వాటర్ వేస్ అభివృద్ధి చేయాలి. దీనికి డబ్బు తక్కువయితే రాబోయే కాలంలో యీ ట్రాఫిక్ డిమాండ్ పెరుగుతుంది కనుక యింటర్నేషనల్ మోనట్రీ ఆర్గనైజేషన్ దగ్గర కొంత సహాయం తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి 1982లో, సనత్‌నగర్‌లో ఒక రైల్వేబ్రిడ్జ్ 30 సంవత్సరముల నుంచి రావలసినది యీ నాటికి కూడా రాలేదని చెప్పడం జరిగింది. ఈ సనత్‌నగర్‌లో రైల్వేబ్రిడ్జ్ విషయం యేమైనదో తెలియజేయా లని కోరుతున్నాను. అంతేకాదు మనకు స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ఉంది. దీనివిషయం నిన్న పత్రికలో చూడడం జరిగింది. ఎప్పుడు కని విని యెరుగని ఆదాయం యీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి వచ్చిందని చెబుతున్నారు. శ్రీనివాస రావుగారు దీనికి కమీషనర్‌గా ఉన్నారు. వారిని అభినందించవలసి ఉంది. కాని అభి నందించేప్పుడు కొన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఎందుచేతనంటే యీ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి యెక్కడయినా చెక్‌పోస్టులు ఉంటే ఆ చెక్‌పోస్టులకు ఫర్నిచర్ లేదు. అటెండర్స్ కూడా లేరు. వీటికి యెన్నో సంవత్సరముల క్రిందట శాంక్షన్ అయిన సిబ్బంది తప్ప మరల సిబ్బంది పెరగడం లేదు. వారి ద్వారా మనము ఆదాయం సంపాదించుకునేప్పుడు వారికి సరియైన సదుపాయలు కలుగజేయకపోతే వారిని అవినీతికి ప్రోత్సహించిన వారము అవుతామేమో అనిపిస్తున్నది. ఎందుచేతనంటే బ్రేక్ ఇన్స్‌పెక్టర్స్, అటెండర్స్ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం జరుగుతోంది. మరియు స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వారికి కావలసిన వసతులు ఆఖరికి కాగితాలు కూడా లేవు. వారికి వెంటనే ఆ సౌకర్యాలు కలుగజేయాలి. అంతేకాదు మహబూబా బాద్‌లో బస్ డిపో కనస్ట్రక్షన్‌కు లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ చేసినారు. కాని దాని పరిస్థితి యేమిటో తెలియదు. సమాధానం చెప్పాలి. విశాఖపట్టణంలో గెస్ట్ హౌస్‌లు వున్నాయంటే అక్కడకు శాసనసభ్యులు వెళ్ళినా కూడా రూ. 100 లు చెల్లించ మని అడగడం జరుగుతోంది. అంతేకాదు మన ఆంధ్రప్రదేశ్ గెస్ట్ హౌస్‌కు, ఆంధ్ర

ప్రదేశ్ నుంచి యెవరూ వెళ్ళినా కూడా అక్కడ యెక్కువ చార్జ్ చేయడం జరుగుతోంది. కనుక మన ఆంధ్రప్రదేశ్ నుంచి అక్కడకు వెళ్ళిన వారికి కొంత కన్సెషన్ యిస్తే బాగుంటుంది. వేరే రాష్ట్రం నుంచి యెవరయినా వస్తే వారికి యెక్కువ చార్జ్ చేస్తే బాగుంటుంది. కాని మన ఆంధ్రప్రదేశ్ నుంచి అక్కడకు పోయిన వారికి, డాక్టర్స్ కాని, యెవరయినా కాని వారికి యెక్కువ చార్జ్ వుండకూడదని మనవి చేస్తున్నాను. ఇక మా ప్రాంతములోని రోడ్ల పరిస్థితి గురించి చెబుతాను. మా ప్రాంతము తమిళనాడు బోర్డరు. మద్రాసు నుంచి మా ఊరు వచ్చేటప్పుడు తిరువత్తూరు వరకు చాలా అధ్వాన్నంగా వుంటుంది. మంత్రిగారికి కూడా తెలుసు. మద్రాసు - తిరుపతి రోడ్డును నేషనల్ వే చేయమని మంత్రిగారిని మేము చాలాసార్లు కోరాము. మా ప్రాంతములో బ్రిడ్జిలు కడతామని బడ్జెట్‌లో మూడు నాలుగు సంవత్సరముల నుంచి చూపిస్తూ వచ్చారు. నారాయణవనం దగ్గర, కైలాసనాథ్ వాటర్ ఫాల్స్ దగ్గర, రామగిరి వద్ద బ్రిడ్జిలు గురించి బడ్జెట్ శాంక్షన్ అయినది. నాలుగు సంవత్సరముల నుంచి డిమాండ్సులో చూపిస్తూ వచ్చారు. సుమారు 70 లక్షల రూపాయలు శాంక్షను చేశారు. నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి డిమాండులో చూపిస్తూ వచ్చి, యీ సంవత్సరము ఎక్కడా ఆ బ్రిడ్జిల గురించి చూపించలేదు. ఎక్కడైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకోవాలని కోరుతున్నాను. మా ఏరియాలో రోడ్డు ప్రక్కన ఎంక్రోచ్‌మెంట్స్ వుండడము వలన ఏక్సిడెంట్స్ జరుగుతున్నాయి, ఇబ్బందులు వస్తున్నవి. నగిరి నుంచి ఎక్కువగా ఎంక్రోచ్‌మెంట్సు వున్నాయి. వాటిని తొలగించాలి. ఈ రోడ్డు మీదనే మనఆంధ్రప్రదేశ్‌లో మినిష్టరుగాచేసిన గోపాలునాయుడుగారి కుమారుడు రోడ్డు ఏక్సిడెంట్ అయి చనిపోయాడు. కాబట్టి నగరి నుంచి యీ రోడ్డుమీద వున్నటువంటి ఎంక్రోచ్‌మెంట్స్ తీసివేయాలని కోరుతూ మీరు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

రవాణా రోడ్లు భవనాలశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :— అధ్యక్షా, యీ డిమాండుపై శ్రీ చనుమోలు వెంకటరావు, శ్రీమతి సరోజ, శ్రీ ఆనందరావు, శ్రీ లక్ష్మి నారాయణ, శ్రీ నరిసింహారెడ్డి, శ్రీ ఓంకార్, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ జయరామ్, శ్రీ ఆర్. చంగారెడ్డి గార్లు ఇప్పటివరకు జరిగిన ఆవకతవకలు, పెరుగుతున్నటువంటి సామర్థ్యమును గురించి కొంతమంది, ప్రస్తుతము అవలంభిస్తున్నటువంటి విధానం గురించి కొంతమంది తమకు తోచిన సూచనలు ఇచ్చారు. కొంతమంది పెరుగుతున్నటువంటి సామర్థ్యము గురించి అభినందించడం జరిగింది. ఇందులో కొందరు అవే విషయాలు మాట్లాడారు. వారు మాట్లాడిన అన్నింటికి సమాధానాలిస్తూ, స్పెసిఫిక్‌గా మాట్లాడిన వారికి సమాధానం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తూ నా డిమాండును పాసు చేయవలసిందిగా మిమ్ములను అభ్యర్ధిస్తూ ఉపక్రమిస్తున్నాను. కంట్రాక్టు క్యారేజ్, స్టేట్ క్యారేజ్ విషయములో అందరూ ప్రస్తావించారు. ఇక్కడ ఒక్క విషయం

అర్థము చేసుకోవలసి ఉంది. కంట్రాక్టు కేరేజెస్ నడపడం వలన ఆర్‌టిసికి నష్టము వస్తున్నదని చాలామంది సభ్యులు చెప్పారు. కంట్రాక్టు కేరేజెస్ ఉండాలా వద్దా, ప్రభుత్వానికి వీటి వలన నష్టము వస్తున్నదని దీని విషయములో ప్రభుత్వము ఏవిధముగా ఆలోచిస్తున్నది అనే విషయముతో గౌరవసభ్యులు నేను చెప్పేది పూర్తిగా అర్థము చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఆర్‌టిసి బసెస్, కంట్రాక్టు కేరేజెస్ అని రెండు విధాలుగా వున్నాయి. కంట్రాక్టు కేరేజెస్ అంటే మొత్తం పేసెంజర్సును తీసుకొని ఒక చోటకే చేరవేసే కేరేజ్‌ను కంట్రాక్టు కేరేజ్ అంటారు. స్టేట్ కేరేజ్ అంటే పేసెంజర్సును తీసుకుని ఎక్కడికక్కడ ట్రిప్స్ వేసుకుంటూ తిరిగేవి రెగ్యులర్‌గా తిరిగేవి ఆర్‌టిసి కేరేజెస్ అంటారు. కంట్రాక్టు కేరేజెస్ ఇల్లిసిట్‌గా నడుపుతున్నటువంటి మాట నిజమే కంట్రాక్టు కేరేజ్‌స్‌ను ఇల్లిసిట్‌గా తిరిగే వ్యవహారములో వాటిని కంట్రోల్ చేయడములో వివిధ రకాలైన చర్యలు తీసుకుంటున్నాము. స్టేజ్ కేరేజ్స్‌ను నేషనలైజ్ చేయాలి ఎందుకంటే వీటికన్నా వాటి రేటు ఎక్కువ అని సభ్యులు చెబుతూ వచ్చారు. స్టేట్ కేరేజ్ రెగ్యులరు. కంట్రాక్టు కేరేజ్ జనం దొరికితే పోయే కేరేజెస్. వీటి గురించి రెండు మూడు సంవత్సరాలుగా కంట్రోలు చేయడానికి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది. లీగల్‌గా కొన్ని అభ్యంతరాలు వస్తున్నవి వీటిని కంట్రోలు చేయడములో; అందువలన వీటిని కంట్రోలు చేయడముతో కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట యదార్థమే. సుప్రీం కోర్టు, హైకోర్టు ద్వారా జడ్జిమెంట్సు వచ్చినా- వీటిని చాలా తీవ్రంగా కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. 300 రూపాయలు వున్న టాక్సు 200 రూపాయలకు తగ్గించారు అని శ్రీ చంగారెడ్డిగారు చెప్పారు. కాని ఇదివరకు 150 రూపాయలు వున్న టాక్సు ఇప్పుడు 200 రూపాయలు ఈ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పెంచింది. ఇంకా దీనిని 300 రూపాయలకు పెంచాలని ఆలోచన చేస్తే కంట్రాక్టు కేరేజెస్‌కు వున్న పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రతిపాదనను మానుకున్న విషయం తమరికి మనవి చేస్తున్నాను. 1983-84 సంవత్సరములో 4,500 కేసులు వీటి మీద పెట్టబడి వివిధ స్థాయిలలో కోర్టులలో వున్నాయి. మేము ఏప్రియల్, మే రెండు మాసాలలో వీటిమీద 1117 కేసులు వీటిమీద పెట్టి 2,70,500 రూపాయలు పెనాల్టీ క్రింద వసూలు చేశాము. స్పెషల్ స్క్వాడ్‌ను యేర్పాటు చేసి 23-6-1985 నుంచి 30-7-1985 వరకు మొత్తం 38 రోజులలో 1108 కేసులు పెట్టి 2,21,476 రూపాయలు పెనాల్టీ క్రింద వసూలు చేయడం జరిగింది. నేను ఈ సంగతి ఒక హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు సంబంధించి చెబుతున్నాను. 30-8-1985 నుంచి 4-9-1985 వరకు అయిదు రోజులలో 34 కేసులు - ఆల్ ఇండియా పర్మిట్ వున్న క్యారేజెస్‌ను, రాష్ట్రములో వుండేటటువంటి కంట్రాక్టు క్యారేజెస్‌ను హైదరాబాదు ఆర్‌టిఒ ఆఫీసు కాంపౌండులో సీజ్ చేయబడి అక్కడ బండ్లు పెట్టబడి వున్నవి. వీటి మీద 14,000 రూపాయలు పెనాల్టీ, 1,25,000 రూపాయలు టాక్సు బేధము హైదరాబాదు

సిటీలోనే వసూలు చేయడం జరిగింది. ఆ బండ్లు ఆర్‌టిఓ ఆఫీసులో సీజ్ చేయబడి కాంపౌండులో వున్నవి. కరీంనగరం జిల్లాలో వారము రోజులలో కొన్ని వేల రూపాయలు వసూలు చేయడం జరిగింది. ఇంకా కొన్ని జిల్లాల నుంచి రావలసినటువంటి వివరాలు వున్నవి. అవి ఇంకా రాలేదు. వీటిని కంట్రోలు చేయడానికి తీవ్రమైన చర్యలు తీసుకొనబడుతున్నాయి. ఈ విధంగా వారితో యింకా లావాదేవీలు చేస్తూ ప్రభుత్వము యేదో నడుపుతున్నదని గౌరవసభ్యులు వివరించారు. ఇది చాలా సత్య దూరమయిన విషయం. 1984-85లో ప్రభుత్వము చాల కఠోరంగా పెనాల్టీ విషయంలో కొందరిని పట్టుకొని కేసులు పెట్టిన విషయంలోగాని, తిరగదోడినట్లయితే ఇంత ఎక్కువ ఎప్పుడూ వుండి వుండదని గుర్తు చేస్తున్నాను. కావలసివస్తే లెక్కలతో సహా అవసరమయినపుడు చూపడానికి తయారుగా వున్నాను. ఈ విధంగా కాంట్రాక్టు క్యారేజీలను కంట్రోల్ చేస్తూ వారియొక్క ఇల్లిసిట్ ప్లయింగ్‌కు స్కోపు లేకుండా స్టేజి క్యారేజీలకు కూడా కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వము తీసుకొన్నది. వాటిని జాతీయం చేస్తారా లేదా అనేది గౌరవసభ్యులు చెప్పారు. అనేక చోట్ల దీని ఆలోచన వుంది. దీని పరిణామం ఏవిధంగా వుంటుందో ప్రభుత్వము ఆలోచన చేస్తుంది. వారియొక్క ఉపాధి, సర్వీసు మ్యాటర్స్ టేకోవర్ చేసిన తరువాత, వాటికి కావలసిన డబ్బు వాటన్నిటి గురించి ఆలోచన చేస్తుంది. ఆదేవిధంగా వారిని యింకా నెగోషియేట్ చేయడం జరుగుతుంది. ఆర్‌టిసి. తరఫున "మీకున్న బస్సులను మాకు కిరాయికి యిస్తే, ఇల్లిసిట్ ప్లయింగ్ లేకుండా, మిమ్ములను యిబ్బందులు పెట్టకుండా, మీ కిరాయి ఇవ్వడం జరుగుతుంది" అని అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ఆ విధంగా ఎనౌన్స్ చేయడం కూడా జరుగుతుంది. 1985-86లో వారిని కంట్రోల్ చేయడంలో కృతకృత్యులమవుతామని, ఆ విధంగా గౌరవ సభ్యులు తగిన సహకారం అందించాలని మనవి చేస్తున్నాను. 12-30 p.m

రోడ్ల విషయం చెప్పారు. చాలా మంది సభ్యులు అన్నట్లుగా బడ్జెటు తక్కువ వున్నమాట వాస్తవము. వనరుల దృష్ట్యా, కొంత డబ్బు తక్కువగా కేటాయించారు. నాగరికతకు నాంది అయినటువంటిది, అభివృద్ధికి మూలమైనటువంటిదని సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకు ప్రభుత్వము నుండి ఎక్కువ నిధులు యీ శాఖకు మంజూరు చేయటానికి ముఖ్యమంత్రి గారిని క్యాబినెట్‌ను ఒప్పించడానికి ప్రయత్నం చేస్తాను. రోడ్ల పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రయత్నిస్తాను. జాతీయ రహదారుల విషయం గురించి చెప్పారు. కోస్టల్ రోడ్డును సత్వరం చేపట్టాలని అన్నారు. దీని విషయంలో ఎస్టిమేట్స్ చేసి కేంద్రానికి పంపాము. కేంద్రము నియమించిన దక్షిణ రోడ్సు కౌన్సిల్ దానిలో ప్రవేశపెట్టడం జరిగింది. ఆ కౌన్సిల్‌వారు ఒక కమిటీని వేసి, ఆ కమిటీని రిపోర్టు ఇవ్వాలని అడిగారు. ఆ కమిటీ రిపోర్టు కౌన్సిల్‌కు సబ్‌మిట్ చేసినట్లు తెలుస్తున్నది. వారు దానిపై యెటువంటి చర్యలు తీసుకోలేదు. దానిని పర్‌స్యూ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

కొంతమంది మిత్రులు నేషనల్ హైవేస్ రోడ్లను ఎక్కువ చేయాలని, కేంద్రాన్ని వత్తిడి చేయాలని కోరినారు. ఆ విధంగా 3 వేల కిమీ. నేషనల్ హైవే రోడ్లును తీసుకోవడం కొరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాము. దాని కొరకు తీవ్రమైన ప్రయత్నము చేస్తున్నాము. నేషనల్ హైవేస్ వస్తే ఇంటర్ స్టేట్ కు రావలసిన నిధులు గతకాలం కంటే ఇపుడు మన రాష్ట్రానికి ఎక్కువగానే ఇస్తున్నారు. వాటి విషయంలో ప్రభుత్వము ముందంజలో వుంది రాజామోహనరెడ్డిగారు ప్రపంచ బ్యాంకు ద్వారా నేషనల్ హైవేస్ రోడ్లు వేయటానికి బ్యాంక్ కొన్ని ప్రతిపాదనలు ఇతర రాష్ట్రాలకు ఇచ్చివున్నారు. మన రాష్ట్రము తెప్పించుకోవడంలో విఫలం అయిందని అన్నారు. అది కాదు. మన రాష్ట్రము నుండి కూడా, ఎనిమిది రాష్ట్రాల నుండి యీ విధంగా కేంద్రాన్నికోరినారు. కేంద్రం మన రాష్ట్రంలో 140 కి.మీ. రోడ్డును హైదరాబాదునుండి కామారెడ్డి, హైదరాబాదు నుండి కర్నూలు మధ్య వేయడానికి 33.90 కోట్లు రూపాయలు పంపడం జరిగింది. ఇంకా ఎంత మొత్తం ఏ రాష్ట్రానికి ఇచ్చారన్నది తెలియదు. కొన్ని రాష్ట్రాలకు మాత్రం ఇచ్చారని వార్తలు మాత్రం వస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలకు సంబంధించి ఆలోచనలో వుందని తెలిసింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము పర్స్యూచేసి, ప్రపంచ బ్యాంకు నుండి మేము నిధులు కోరే ఆలోచనలో వున్నాము. ఆ ప్రయత్నం కొనసాగుతుంది. సభ్యులు చెప్పిన విషయాలలో ఎక్కువ భాగము కేశర బ్రిడ్జి. ఇది 1933లో కట్టారు. చాలా సంవత్సరాల తరువాత కూలిపోయింది. దానిని ప్రస్తుతం రాకపోకలకు కొంత అనుకూలంగా తయారుచేసి, వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి దాని ప్రక్కన, సుమారు 4 కోట్ల రూపాయలు దరిదాపు ఎస్టిమేట్స్ తయారు చేసి, కేంద్రానికి పంపాము. కేంద్రం సూత్రప్రాయంగా ఒప్పుకోనున్నది. అపుడే సర్వేకు ఆర్డరు వేశాము. సర్వే ఖర్చు క్రింద 7 లక్షలు విడుదల చేశాము. కేసర బ్రిడ్జి సత్వరం నిర్మాణం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చాలా తీవ్ర ఆలోచనలో వుంది. నేషనల్ హైవేస్ మీద మన రాష్ట్రానికి వచ్చే డబ్బు చాలా తక్కువయని సభ్యులు వ్యక్తం చేశారు. 1984-85లో మొత్తం భారతదేశంలో యే రాష్ట్రానికి ఇవ్వనంత ఎక్కువగా మన రాష్ట్రానికి వచ్చిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఆర్.టి.సి. గురించి ఎక్కువగా సభ్యులు చెప్పారు. మన ఆర్.టి.సి. విషయంలో కొన్ని విషయాలు మాత్రమే సభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఆర్.టి.సి. చాలా సమర్థవంతంగా ప్రజల కనుగుణంగా, ప్రజల సౌకర్యం కొరకు నడిపించాలనే ప్రయత్నంలో వున్నాము. సభ్యులిచ్చిన సూచనలను అభిప్రాయాలను దృష్టిలో వుంచుకొని, మానేజిమెంటు యింకా సమర్థవంతంగా పని చేయటానికి, ముందుకు తీసుకొని పోవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. 1981 నుండి వరుసగా 26.21, 23.96, 8.35 మరియు 3.9 వరుసగా 1981-82, 1982-83, 1983-84 యీ విధంగా కోట్లల్లో నష్టాలు వచ్చాయి. 1984-85లో 2 కోట్లకు పైగా లాభాలు వచ్చాయి. దీనిని గమ

నించాలని మనవి చేస్తున్నాను. 82 తరువాత చార్జీలను పెంచకుండానే నష్టాలు తగ్గిస్తూ వచ్చిన ఉదంతాలకు, సామర్థ్యాలకు ఇది ఉదాహరణయని మనవి చేస్తున్నాను. 1984-85లో రు. 2.7 కోట్లు లాభము వచ్చిన సంగతిని గుర్తుచేస్తూ వున్నాను. పదే పదే గౌరవ సభ్యుల ఉపన్యాసములో "ఆర్‌టిసి నష్టం నష్టం" అనే అభిప్రాయంతో వారి మనస్సు అంతయూ కూరుకొనిపోయింది. అది ఇపుడు లేదని నొక్కి చెప్పడానికి ధైర్యముతో మీ ముందుండి చెబుతున్నాను. స్పేర్ పార్ట్సులో లోటుపాట్లు జరుగుచున్నాయని, బ్లాక్ మార్కెట్ జరుగుచున్నదని అనేక రకాలుగా నాణ్యత తక్కువయిందని, సక్రమమైనదిగా లేదని అనేక రకాలుగా సభ్యులు చెప్పారు. దీని విషయంలో కొన్ని అవకతవకలు వుంటే వాటిని సరిచేయడానికి నాకు అభ్యంతరంలేదు. వారియొక్క ఆలోచన స్వీకరించి నేను తగిన విధంగా విచారణచేసి ఇంకా సామర్థ్యంగా నడిపించడానికి వీలు కల్పించుకుంటానని చెబుతూ ఇంధనం లీటరు 2.25 పైసలు వున్నటువంటి ఆ రోజులలో గత సంవత్సరం పెంచకుండా యీనాడు రు. 3.45 పైసలు వున్నప్పటికి రు. 2.25 వున్నవాటి రేట్లతో పోల్చుకుంటే యీనాడు ఖర్చు పెడుతున్నటువంటి ఇంధనంలో సుమారు ఆరు కోట్ల అరవై లక్షలు సేవ్ చేయడం జరిగింది. అంటే ఈనాడు కూడా రు. 2.25 పైసలు రేటు వుండి వుంటే మనం ఖర్చుపెట్టే ఇంధనం ఆ లెక్క ప్రకారం అయి వుంటే ఆరు కోట్లు మిగిలేది అని అర్థము. దాంట్లో సేవ్ చేశాము. 1981-82లో 4.9 కిలోమీటర్లు ఒక లీటరుకి ఖర్చు వస్తే ఈనాడు 4.58 ఒక లీటరుకి తిరుగుతూ వుంది. అట్లా సేవ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అలాగనే టైరు అరుగుదల మీరు ఒకసారి గమనిస్తే 63 వేల కిలోమీటర్లకు పైన 1981-82లో వుంటే యీనాడు 87,000 కిలోమీటర్లకు పైన ఒక టైరు తిరుగుతున్నది. అంటే దీని అర్థము 31 పైసలు 1981-82లో ఖర్చు అయితే ఈనాడు 25 పైసలు టైరు అవుతుంది. ధరలు పెరిగినప్పటికి ఆనాడు తక్కువ వున్న ధరలో 31 పైసలు అయితే యీనాడు ఎక్కువ వున్న ధరలో 25 పైసలు టైరు అరుగుదల వున్నది అంటే మరి ఇది సామర్థ్యం పెరిగిట్లులేదా అని అడుగుతున్నాను. స్పేర్ పార్ట్సు విషయంలో కూడా ఒక బస్సుకి ఒక రోజుకి 90 రూపాయలు 1981-82లో ఖర్చు అయితే యీనాడు 63 రూపాయలు ఒక రోజు ఒక బస్సుకి స్పేరు పార్ట్సు విషయంలో ఖర్చు అవుతోంది. ఆ విధంగా పొదుపుద్వారా సామర్థ్యాన్ని పెంచిన ద్వారా ధరలు ఎక్కువ అయినప్పటికి వీటిని సేవ్ చేసుకుంటూ లాభాలు గడించేటటువంటి రీతిలో వచ్చిందని మనవి చేస్తున్నాను. ఇంకా ఒక విషయాన్ని మీకు చెబుతాను. 1983-84 లెక్కల ప్రకారం భారతదేశంలో వున్నటువంటి ఇతర సంస్థల ఏవరేజి తీసుకుంటే వాటికి 496 పైసలు ఒక కిలోమీటరుకి ఖర్చు వుంటే మన రాష్ట్రంలో వున్న ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రింద 379 పైసలు మాత్రమే వున్నది. అంటే ఖర్చులో మనం సుమారు 27 పైసలు పొదుపులో వున్నాము. ఆదేవిధంగా సిబ్బంది వేతనాలు కూడా ఆల్ ఇండియాలో తోటి

సంస్థలతో పోల్చుకుంటే యీవేళ 116 పాయింట్లు వాళ్ళు ఏఐరేజిని పెంచితే మనం 143 పాయింట్లు 1983-84 లెక్కల ప్రకారం. ఇవి ఆల్ ఇండియా లెక్కలు. 1984-85లో సుమారు 146 పాయింట్లు పైన మన వేతనాలు రాష్ట్రంలోవున్న సిబ్బందికి ఇంకొక మాట. మొత్తం భారతదేశంలో ఆర్.టి సి. సిబ్బందికి మన రాష్ట్రంలో ఉన్నంత యెక్కువ యే రాష్ట్రములోను లేవు. జీతభత్యాలు జీవన విధానాలలో చాలా వరకు వారికి ఇబ్బంది కలుగుతున్నది అని కొందరు చెప్పారు కాబట్టి యీ విషయాన్ని కూడా నేను గుర్తు చేస్తున్నాను. ఇందులో ఒక లెక్క నేను ఇవ్వబోతున్నాను. 1977-78 జీవనవ్యయ పట్టిక ఇండెక్సు సూచిక తీసుకుంటే ఆనాటి వంద పాయింట్సు అని మనం భావిస్తే 170 పాయింట్లకు ఇండెక్సు ప్రకారం పెరిగింది జీవన వ్యయం. కాని ఆనాడు వంద పాయింట్లు మనం ఇస్తున్నాము అంటే యీనాడు 248 పాయింట్లు జీతాలు ఇవ్వబోతున్నాము ఇప్పుడు ఇస్తున్నాము. అంటే జీవన వ్యయం ప్రకారం తీసుకున్న అధిక వేతనం యీ రాష్ట్రంలో చెల్లిస్తున్నాము. ఆల్ ఇండియా ఏవరేజి తీసుకున్న అధిక వేతనం చెల్లిస్తున్నాము. అన్ని రకాలుగా మరి లాభాలలో తీసుకున్న అదే విధంగా వుంది. చార్జీలు పెంచి మీరు జీతాలు ఇచ్చారు అనో చార్జి పెంచి లేక మీరు ఇట్లా చేశారు అనో లాభాలు చూపించారు అనో వాదన కూడా సభ్యుల నుంచి వచ్చింది. ఆ లెక్క ప్రకారంగా 1977-78లో ఒక వంద ఖర్చు వున్నది అని చెప్పి అనుకుంటే 182 యీనాడు ఖర్చు వుంది. అంటే 82 పెరిగింది. కాని 1977-78లో వంద పాయింట్లు వంద శాతము చార్జి వున్నది అని భావిస్తే యీనాటి 170. ఖర్చు పెరిగింది 82, చార్జి పెరిగింది 70 మాత్రమే. అంటే ఇంకా 10, 12 పాయింట్లు తక్కువలో వున్నాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఉద్యోగస్థులకు జీవన ప్రమాణం కంటే మించి నట్లు అధిక వేతనాలు ఇస్తున్నాము అన్నారు. సంతోషం. ఈ అధిక వేతనం ఎందుకు ఇస్తున్నారు? ఏ కన్సిడరేషనులో ఇస్తున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, యీ సిద్ధాంతములోనికి పోతే కష్టము. ఈవేళ రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితికి చెబుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, మన అధికారులు మిగతా అంకెలను గారడీ చేయడంలో ఎక్సరసైజు బాగా చేయించారు గాని యీ పాయింటులో చేయించలేదు.

శ్రీ కె. జానారెడ్డి :— దీంట్లో ఏదైనా తప్పు ఒప్పులు వుంటే సభ్యులు ఏమైనా చెబితే సరిఅయిన సమాధానం ఇస్తాను. తప్పుగా నాకు సమాచారం అందించినట్లయితే అందించినటువంటి అధికారులపైన తగినటువంటి చర్యలు కూడా తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మీరు చక్కగా చెబుతున్నందుకు సంతోష పడుతున్నాము. అధిక వేతనం ఇచ్చినాము అన్నారు. దానికి మెటీరియల్ బేసిస్ ఉండాలి

కదా. ఎందుకు ఇస్తున్నారు? ఓవర్ వర్కు చేయించుకుని ఇస్తున్నారా? మెటీరియల్ జేసిస్ లేకుండా ఎందుకు ఇస్తారు?

శ్రీ కె. జానారెడ్డి :— ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువ జీతాలు ఇస్తున్నాము ఇండెక్సులో పోలిస్తే కూడా బాగా పెంచాము అనేది. ఈ రెండు విషయాలే తప్ప ఇంతా బాగా సరిపోయేంత ఇస్తున్నాము అని కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— జీతాలు ఎప్పుడు ఎక్కువ చేశారో చెబుతారా?

శ్రీ కె. జానారెడ్డి :— నా పూర్తి ప్రసంగం అయిన తరువాత సభ్యులు ఏమైనా క్లారిఫికేషన్సు కావాలి అంటే చెబుతాను.

అధ్యక్షా, ఒక్క ఉదాహరణ ఇస్తున్నాను. ఇది మొన్ననే 5వ తారీకున పేపరులో చూశాను. ఇది అంతా ఎందుకు చెబుతున్నాను అంటే ఇది అంతా బాగా వున్నది మీరు యేమీ చెప్పనవసరము లేదు అనే ఉద్దేశంతో కాదు. బాగా చేస్తున్నాము. మీరు చేసిన సూచనలు గుర్తుంచుకుంటాము. కాని పోల్చి చూసుకున్నప్పుడు బాగా వున్నాము మీరు ఎన్కరేజిమెంటు ఇవ్వాలి అనే ఉద్దేశంతో చెబుతున్నాను. సమర్థించడం ఒక్కటే నా ఉద్దేశం అనేది కాదు. 5వ తారీకునాడు హిందు పేపరులో ఉత్తరప్రదేశ్ కార్పొరేషను గురించి ఒకటి వచ్చింది అధ్యక్షా, అది చదువుతాను : "............The Road Transport Corporation has an aggregate deficity of Rs. 53 cr. for the last 8 years........proportionate increase of fleet in buses........The number of buses is declining in each year.... In 1984, it incurred, net loss of Rs. 15 cr.......fleet no. 6198.......". కాని మనది 8 వేల బస్సులు అయితే వారిది 6 వేల బస్సులకే రు. 15 కోట్లు నష్టము వచ్చినట్లుగా యీ పేపరులో రాస్తూవున్నారు. మరి మనం 2 కోట్ల రూపాయలు లాభం సాధించిపెట్టాము గౌరవసభ్యులు ఇచ్చినటువంటి సూచనలు గూడా పరిశీలిస్తాము. కన్‌సెషన్స్ గురించి గౌరవ సభ్యులు కూడా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం భరించినా, కార్పొరేషన్‌కు ఎంతో డబ్బు ఇచ్చాం. కాబట్టి ఎక్కువ టిక్కువలు చూసుకోవడానికి వీలువుంటుంది. 15 కోట్ల రూపాయలు పైగా వివిధ రకాల కన్‌సెషన్స్ కార్పొరేషన్ భరిస్తుంది. రెండు కోట్ల రూపాయలు పైగా వచ్చిన లాభాన్ని కలుపుకుంటే, రు. 17-18 కోట్లకు పోతుంది. యాక్సిడెంట్స్ గురించి చెప్పారు. ఆల్ ఇండియా డెత్ రేట్‌తో పోల్చినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో యాక్సిడెంట్ల రేటు చాలా తక్కువగావుందని గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఉదా : ఆల్ ఇండియా ఏవరేజ్ రేటు 1982-83లో 86, ఒక లక్ష కి.మీ.కు వుంటే, 24 మాత్రమే మన రాష్ట్రములో వుంది. 1982-83లో 99 ఆల్ ఇండియా వుంటే, మన రాష్ట్రంలో 23 అంటే తగ్గింది అధ్యక్షా. 1984-85లో 21 యీ విధంగా డెత్ యాక్సిడెంట్లు తగ్గిస్తూ వస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇక కన్

పెషన్, ప్రయాణ సౌకర్యాలు. హాస్పిటల్స్ సౌకర్యాలు, సిబ్బంది విషయంలో అనేక విషయాలు చెప్పారు. ప్రయాణ సౌకర్యాల విషయంలో రు. 5 కోట్ల నుంచి సుమారు ఐదున్నర కోట్ల రూపాయలు యీ రోజు సివిల్ ఇంజనీరింగు పనులు డిపోలు, బస్సు షెల్టర్సు నిర్మాణం కొరకు చేయడం జరిగింది. హోటల్, క్యాంటీను ఉద్యోగుల నుంచి రిపోర్టులు అందాయి. నేను వెంటనే 1985-86లో పటిష్టంగా అనుకూలమైన సౌకర్యంగా వుండడానికి వీలుగా కల్పిస్తామని గౌరవ సభ్యులకు హామీ యిస్తున్నాను. సిబ్బంది జీతాల విషయంలో అనేక మార్పులు వున్నాయి. సిబ్బంది సౌకర్యాల కొరకు, సిబ్బంది పిల్లల నుంచి సుమారు 50 మందికి ఉచిత భోజన సౌకర్యాలతోపాటు ఐటిఐ యేర్పాటు చేసి శిక్షణ యిస్తున్నాము. అదే విధంగా సిబ్బంది పిల్లలలో 21 మందికి ఇంజనీరింగు, మెడిసిన్ లాంటి వృత్తి విద్యలలో జాయిన్ అయిన వారికి సుమారు 75 లక్షల రూపాయలు ఇవ్వడానికి యేర్పాటు చేస్తున్నది. అదే విధంగా స్వంత ఇల్లు కట్టుకోవడానికి గత సంవత్సరం కోటి రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం కోటిన్నర రూపాయలు గవర్నమెంటు రుణాలు అందించడానికి సిబ్బంది సౌకర్యార్థం యేర్పాటు చేశామని చెప్పి గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అయితే, వారి వేతనాల విషయంలో ఇంకా నెగోషియేషన్స్ పూర్తి కాలేదని ఇంకా చేయలేదని అభిప్రాయం కూడా వ్యక్తం చేశారు. కాని, అధ్యక్షా, 1985 మే నెలలో మాత్రం ఎన్నికలు జరిగి గుర్తించిన సంఘంతో గత మూడు మాసాల నుంచి నెగోషియేషన్స్ చేస్తున్నాము వెంటనే వారికి ఎగ్రిమెంటు ప్రకారం పెంచవలసిన జీతాలు పెంచడానికి ప్రభుత్వం తయారుగా వున్నది. సంప్రదింపులు పూర్తి కాలేదని మాత్రం మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — జనవరి 1984లో మీరు ఉద్యోగులతో చేసుకున్న ఎగ్రిమెంటు ప్రకారం జీతభత్యాలు చెల్లింపులో వుందా? అది ఏమైనా మీ లెక్కలోకి వచ్చిందా?

శ్రీ కె. జానారెడ్డి :— జనవరి 1984లో వారి చేసిన ఎగ్రిమెంటు విషయమై, ఎన్నికలు, ఇతర విషయాల మూలంగా ఆగిపోయాయి. నేను వచ్చిన తరువాతే వీరి యొక్క ఎలక్షన్స్ పెండింగులో వుండి రికగ్నిషన్- నేను స్వయంగా లేబరు మినిష్టరు గారితో, లేబరు కమీషనరుగారితో మాట్లాడి వెంటనే ఎలక్షన్స్ కండక్టు చేసి గుర్తింపు పొందిన యూనియన్ ఏదిగాని, దానితో రెండు మాసాలుగా సంప్రదింపులు చేస్తున్నాము. 1984 జనవరిలో చేయవలసిన ఎగ్రిమెంటు ప్రకారమే దాన్ని యివాళ పూర్తి చేయడానికి వారితో తగిన సంప్రదింపులు చేస్తున్నాము. అది అతిత్వరలో పూర్తి అవుతుందని ఆశిస్తున్నాను. సభ్యులకు దాని మీద యెటువంటి అనుమానం లేదని మనవి చేస్తున్నాను. ఆ తరువాత రోడ్ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని కొన్ని విషయాలు చెప్పారు మిత్రులు శ్రీ ఆనందరావుగారు. పిడబ్లుడి డిపార్టుమెంటు, పబ్లిక్ వేస్టు డిపార్టుమెంటుగా తయారైందని అన్నారు. దాని విషయములో

గౌరవ సభ్యులకు పబ్లికు వర్క్సు డిపార్టుమెంటుగా దాన్ని రూపొందించడానికి మీ అందరి సహకారంతో ప్రయత్నంచేస్తానని మనవిచేస్తున్నాను. తరువాత కొన్ని ప్లయింగు స్క్వాడ్స్ పెట్టమని అన్నారు. కాని అవి చెక్ చేయడానికి యిప్పటికే క్వాలిటి డివిజన్ వుంది. క్వాలిటీ డివిజన్ ద్వారా ఏదైనా క్వాలిటీ తగ్గినట్లయితే వెంటనే విచారణ జరిపి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇక్కడ సభ్యుల నుంచి గాని, మీ అభిప్రాయాలతో స్వయంగా విచారణ జరిపి అక్కడ అవకతవకలు, అవినీతిని తగ్గించి సక్రమంగా సౌకర్యాన్ని అందించడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. కాని రోడ్లు బాగా లేవనే విషయం యేదైనా వస్తే మేము రోడ్డు వేసిన దగ్గర రోడ్డు వేయడం జరిగిన తరువాత అవి బాగా లేకుండా పోయిన కారణానికి బాధ్యత వహించి తగిన శ్రద్ధ చూపుతాము. బడ్జెట్ వనరుల రీత్యా డబ్బులేక వెయ్యని రోడ్డు బాగాలేవనే విషయం, అది బడ్జెట్ నుంచి మొత్తం సమస్య వస్తుందని భావించాలి. వేసిన రోడ్లకు సరిచేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— వేసిన రోడ్లు గురించి మనవి చేస్తున్నాను. వేసిన మూడు మాసాలకు గుంటలు పడుతున్నాయి. క్వాలిటీ గురించి కాంట్రాక్టర్సుపై అజమాయిషీ .

శ్రీ కె. జానారెడ్డి :— ప్రాంతాన్ని బట్టి, ఆ భూమిని బట్టి ఒక లేయర్ వేసి వుంటే వెంటనే పోయి వుంటుంది. రెండు, మూడు, నాలుగు లేయర్లు వేసే ప్రతిపాదన వుంది. సభ్యులు నా దృష్టికి తెస్తే వేసిన పద్ధతులు, డబ్బు దుర్వినియోగం, జరగకుండా సక్రమంగా వ్యవహరించడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా వెంకటరావుగారు ఎక్విజిషన్‌లో ఎన్‌క్రోచ్‌మెంటు విషయంలో ఇబ్బందులున్నాయన్నారు. వాటి కొరకు డిపార్టుమెంటు కో-ఆర్డినేషన్ వచ్చేటట్లుగా ఈ డిపార్టుమెంటుకు అధికారం పుచ్చుకోవడానికి వీలుగా నేను పరిశీలన జరుపుతున్నాను. టాక్సేషన్ విషయంలో, టోల్ టాక్సు, నర్సాపూర్ బ్రిడ్జి - అనేక విషయాలు చెప్పారు. అంతకు ముందుకు అన్నీ ప్రశ్నల రూపంలో వచ్చిన వాటికి చాలా వరకు వున్నట్లుగా భావిస్తున్నాను. చెక్‌పోస్టుపై విశ్రాంతి గృహాలు గురించి చెపుతున్నారు. నేను టర్మినల్ పాయింట్సుకుకూడా నిర్మాణం చేస్తున్నాము. తరువాత ట్రాన్స్‌పోర్టు స్టాఫ్ విషయంలో సక్రమమైన సౌకర్యాలు లేవని చెప్పి శ్రీ చెంగారెడ్డిగారు చెప్పారు. గత సంవత్సరం కంటే యీ ఏడాది ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది. 13 లక్షల రూపాయలతో మూడు ప్రాంతాలలో - వరంగల్లు, హైదరాబాదు, విజయవాడలలో యేర్పాటు చేయడం జరిగింది. కర్నూలులో మూడు డ్రయివింగు పాఠశాలలు నెలకొల్పి వారికి తగిన శిక్షణ యిచ్చే యేర్పాటు కూడా చేస్తున్నాము. ఆ తరువాత జాతీయం గురించి చాలా చెప్పారు. ఆ విషయంలో మేము యేమి వెనుతీయలేదు కాని నెలలోనే కడపలో వున్నటువంటి చాలా రూట్లను జాతీయం చేసుకుని 29వ తారీఖు నుంచి బస్సులు ప్రవేశ

పెట్టడం జరిగింది. ఇంకా అనేక రూట్లలో హియరింగులో (కోర్టులో) వున్నాయి. ఈ రూట్స్ విషయం కూడా తప్పకుండా ఆలోచిస్తాం. యేదైనా మీరు 10 కి.మీ. 15 కి.మీ. 4 కి.మీ. ఇంటీరియర్ విషయంలో కాకుండా, లాంగు రూట్లన్నీ కూడా తీసు కోవడానికి, జాతీయం చేసుకోవడంలో వెనుదీయలేదని చెప్పి, మొత్తం జరుగుతున్నాయి. నెల్లూరు, ప్రకాశం మిగతా చోట్ల కూడా అప్పుడే వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. హియరింగు జరిగిన తరువాత జాతీయం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— విజయవాడలో చరిత్రాత్మకంగా సాగుతున్న జాతీయం కార్యక్రమం ఎపుడు పూర్తి అవుతుంది?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, యిపుడు విజయవాద, గుంటూరులలో వున్నటు వంటి సిటీస్ విషయంలో యింకా ఆలోచించలేదు. ఎందుకంటే, యీ గ్రామీణ ప్రాంతా లలో యెక్కువ సర్దుబాటు చేయవలసిన అవసరం వున్నది. ఎక్కువ బస్సులు ఇంక్రీజ్ చేయవలసివుంటుంది. ఒక్క హైదరాబాదు సిటీలో కొన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తే, పూడ్చడానికి గ్రామీణ ప్రాంతాలలో వచ్చే లాభాన్ని యిక్కడ పెట్టడం జరుగు తున్నది. ఇంకా గ్రామీణ ప్రాంతాలలో సర్వీసు యెక్కువ చేసిన తరువాత సిటీ గురించి ఆలోచిస్తామని గౌరవనీయ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

-00 p.m. ఓరియెంటేషన్ గురించి వెంకటపతిగారు చెబుతున్నారు. డ్రైవర్స్, కండక్టర్స్, పాసింజర్ యెడల నడుచుకోవలసిన విధానాన్ని, అనుసరించవలసిన పద్ధతులను తెలుప దానికి ఓరియెంటేషన్ యీ సంవత్సరం నుంచి చేస్తున్నాము. ఆయకట్టు రోడ్ల గురించి కొందరు సభ్యులు చెప్పారు. అవి పూర్తి అయిన వెంటనే ఇక్కడికి రావడం జరుగుతుంది. శ్రీ ఆనందరావుగారు కరీంనగర్ విషయంలో చెప్పి వున్నారు. కరీం నగర్ టు హైదరాబాద్ రోడ్డుకు మూడు, నాలుగు రోజుల క్రితం రూ. 40 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా మానేరు ప్రాజెక్టు గురించి వారం రోజుల క్రితం మంజూరు కొరకు ఆర్డర్స్ వేసివున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మానేరు ప్రాజెక్టు మీద యెంత ఖర్చుతో ఆర్డరు వేశారు?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఇంకా ఎస్టిమేట్సు రాలేదు. అందువల్ల ఒక అంచనాతో రూ. 60 లక్షలకు అడ్మినిస్ట్రేషన్ ఆర్డర్ యివ్వడం జరిగింది. ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తరువాత బ్రిడ్జి మొదలు పెడతాము. ఏదయినా రివయిజ్డ్ వుంటే పంపిం చడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఆ తరువాత ప్రధానంగా డివిజన్ గురించి యెక్కువగా చెప్పారు; ఏడు డివిజన్స్ చేశారంటూ. ఇంతకు ముందు ఆరు డివిజన్స్ చేసి వున్నారు. ఏడవ డివిజన్ చేయ

డంలో ఇబ్బంది యేమీ లేదు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, విజయవాడ, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు వరకు ఒక డివిజన్‌గా వున్నది. ఇంతకు ముందే ఒరు డివిజన్స్ వున్నాయి. ఇది చాలా పెద్ద డివిజన్.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, ఇంతకు ముందు వున్న డివిజన్స్ అమలులోకి రాలేదు కదా. మీ ప్రభుత్వంలో అమలులోకి వచ్చాయి.

శ్రీ కె. జానారెడ్డి :— 6 ప్రాంతాలకు 6 రీజనల్ మేనేజర్స్‌తో డీసెంట్రలైజేషన్‌తో జరుపుతున్నాము. అది కేవలం ప్రయాణీకుల సౌకర్యం కోసం ఆ ప్రాంతాలలో సర్వీసెస్ అందుబాటులో వుండడానికి, పరిపాలనా సౌకర్యం కోసం మాత్రమే కానీ, ఉద్యోగుల జీతభత్యాలకు కానీ, వారి హక్కులకు గానీ, విధులకు గానీ ఏమీ తేడా వుండదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇవాళ యీ దివిజన్ చేసిన తరువాత కూడా 14,443 మంది ఉద్యోగులు వుంటారు. అదే విధంగా నెల్లూరులో 7,862 మంది వున్నారు. అంటే ఒంగోలును, నెల్లూరును కలిపి, చిత్తూరును కర్నూల్ నుంచి దీనిలోకి తెచ్చి 3 కలిపి యింకో రీజియన్ చేయడం జరిగింది. అక్కడి ఉద్యోగస్థులను అలా తేవడం జరిగింది తప్ప మరోటి కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా రీజియనల్ మేనేజర్స్‌ను కార్పొరేషన్ ఛైర్మన్స్‌గా వేసిన విషయం శ్రీ నాయని నరసింహారెడ్డిగారు చెప్పారు. కేవలం వారు అడ్వయిజరీ కౌన్సిల్స్ మాత్రమే. వారు బోర్డ్‌లో చేసిన నిర్ణయాలు సక్రమంగా అమలు జరగడానికి, నాన్ అఫిషియల్స్ అక్కడ వుండి చూస్తే ప్రజలకు సౌకర్యంగా వుంటుంది అనే వుద్దేశం మాత్రమే కానీ, కార్పొరేషన్ నుండి వారికి యేదో కలుగజేయాలనే వుద్దేశం కాదు. యం.యల్.ఏ. లుగా వున్నవారు వారి జీతభత్యాలతోనే వుంటారనే విషయం గౌరవసభ్యులకు తెలుసు. అందులో మేము ఎక్కువగా ప్రభుత్వం సొమ్ము దుర్వినియోగం చేయాలని కానీ, లేదా పదవిని అంటపెట్టుకొని వుండాలనే వుద్దేశం కానీ లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, డివిజన్స్ గురించి వారు క్లారిఫై చేయలేదు. 7 డివిజన్స్ 7 పేర్లతో పెట్టారు. కేవలం పరిపాలనా సౌకర్యంకోసం అంటున్నారు. ఎ.పి.యస్.ఆర్.టి.సి సంస్థయొక్క కేంద్రీకృతమైన బాధ్యతను యధాతధం వుంచుకోవడం కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం మాత్రమేనా?

శ్రీ కె. జానారెడ్డి :— అంతే అధ్యక్షా. 2 ప్రాజెక్టులను గురించి నరసింహారెడ్డిగారు చెప్పారు. కుక్కట్‌పల్లి సీతాఫల్ మండి, సనత్‌నగర్ రైల్వే క్రాసింగ్ గురించి చెప్పారు. 2 చోట్ల ఆ విషయం మునిసిపాలిటీకి సంబంధించింది. ఒకచోట, సనత్‌నగర్‌లో మాత్రం మాకు సంబంధించింది. అంతకుముందు శాసనసభలో వచ్చిన ప్రశ్న ద్వారా మూడు మాసాలలో ప్రారంభం చేస్తానని చెప్పాను. సనత్‌నగర్ విషయంలో వెంటనే ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :— ఫతేనగర్ విషయం కూడా దయచేసి తెలుపమనండి అధ్యక్షా.

శ్రీ కె. జానారెడ్డి :— ఫతేనగర్‌తో మాకు సంబంధం లేదు. అది మునిసిపాలిటీకి సంబంధించినది. దీనితో ఆర్ అండ్ బి శాఖకు సంబంధం లేదు. అది మునిసిపాలిటీ ఆధీనంలో వుంది. సనత్‌నగర్ విషయంలో వెంటనే మొదలు పెడుతున్నాము. ఫతేనగర్ పంచాయతీ లిమిట్స్‌లో కొంత, మునిసిపల్ లిమిట్స్‌లో కొంత వుంది. ఆర్ అండ్ బికి దీనికి సంబంధం లేదు. తరువాత 2 బ్రిడ్జిలను గురించి లక్ష్మీనారాయణగారు చాలా దుర్దశలో వున్నట్లు చెప్పారు. ఆ బ్రిడ్జి రోడ్డు భూసేకరణ పూర్తి కానందున పూర్తి చేయలేదు. సీతవారిగూడెంలో బ్రిడ్జి కట్టబడింది. వాటి గురించి త్వరగా చర్యలు తీసుకుంటున్నాము. సాధ్యమైనంత త్వరలో బ్రిడ్జి రోడ్డు పూర్తి చేస్తాము. హుజూర్ నగర్ నుండి గుడివాడకు, మిర్యాలగూడా నుండి హుజూర్‌నగర్ మీదుగా గుడివాడకు పోయే రోడ్డులో వున్న రెండు బ్రిడ్జిలు పంతెన మూరి గోపాలపురం, పావలాపురం పోయే పరిస్థితి లేదని చెబుతున్నారు. ఈ రెండు బ్రిడ్జిలను యీ ప్రసంగానికి వచ్చేముందు మంజూరు చేసి రావడం జరిగింది, గత మూడు, నాలుగు రోజుల క్రితం.

శ్రీ బి. హనుమంతు (పాలేరు) :— నాయకునిగూడెం దగ్గర చిన్న వాగు బ్రిడ్జి విషయం, ఎప్పుడు కడతారో చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఓంకార్‌గారు చెప్పిన విషయంలో అన్ని సమాధానాలు వచ్చాయనుకుంటాను. నర్సంపేట నుండి ఇల్లెందు, నర్సంపేట నుండి వరంగల్ రోడ్ల విషయం నేను పరిశీలిస్తాను అధ్యక్షా. అవి ఇప్పటికి నా దృష్టికి వచ్చి వుండలేదు. ఇప్పుడు నోట్ చేసుకున్నాను, పరిశీలిస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంచుమించు అన్ని విషయాలలో సమాధానాలు పూర్తి అయినాయి.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II) :— అధ్యక్షా, నాయకునిగూడెం విషయం . . ...

చైర్మన్ :— మినిష్టర్‌గారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ కె. జానారెడ్డి:— తమిళనాడు నుండి తిరుపతికి ఒకటిన్నర, ఒకటిన్నర కిలో మీటర్స్ లింక్స్ మిగిలిపోయాయి. రామగిరి, నారాయణపూర్ బ్రిడ్జిలు ఇందులో కనబడక పోవడం, యివన్నీ సభ్యులు చెప్పిన వివరాలు నా దగ్గర వున్నాయి. వీటిని దృష్టిలో వుంచుకొని తగిన చర్యలు నేను తీసుకుంటాను. వెంటనే యేమీ చర్యలు తీసుకోవాలో తీసుకోవడం జరుగుతుంది. ఫస్ట్ ఎయిడ్ మరియు మంచినీరు గురించి కూడా జయరాం బాబుగారు చెప్పి వున్నారు. ఇవన్నీ కాకుండా జాతీయం చేసే విషయంలోను, బస్ చార్జెస్ పెంపుదల విషయం గురించి, గుంటూరులో సిటీ బస్‌లు ఎక్కువ చేసే విషయం వారు చెప్పారు. వీటిని నా దృష్టిలో వుంచుకుంటాను. గుంటూరు టౌన్ ....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్ :— ఐ డోంట్ అలౌ టు స్పీక్. దయచేసి కూర్చోండి. మీకు తరువాత సమయం యిస్తాను. ఇప్పటికే మంత్రిగారు వన్ అవర్ టైమ్ తీసుకున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, గుంటూరు టౌన్‌లో బస్‌లను ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను, వారు వారు చెప్పిన విషయాలు, పరిస్థితులు గమనించాను. వీటన్నింటి మీద డిపార్ట్‌మెంట్‌ను సమర్ధవంతంగా నడిపే విషయం మొదలగు వాటిలో సభ్యులు యిచ్చిన సూచనలను దృష్టిలో వుంచుకొని, తక్షణ అవసరాలను దృష్టిలో వుంచుకొని తగు చర్యలను తీసుకుంటానని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, వారు యిచ్చిన కట్‌మోషన్స్ విత్ డ్రా చేసుకొని ఈ డిమాండ్స్‌ను ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ కార్పొరేషన్ ఇదివరకు నష్టాలలో వుంటే ఇప్పుడు లాభాలలోకి తీసుకువచ్చాము. ఇప్పుడు బాగా పని చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణీకుల సదుపాయాల గూర్చి ఎక్కువగా ఆలోచించవలసిన అవసరం వుంది. దాన్ని గురించి మంత్రిగారు యేమీ చెప్పలేదు. బస్సులో వస్తున్నామనేది తెలియపరచకుండా ఎం. డి. గారు, మంత్రిగారు నెలకు రెండుసార్లు బస్‌లలో ప్రయాణము చేస్తే ప్రయాణీకులకు సదుపాయాలు ఎలా వున్నాయనేది తెలుస్తుంది. మేము చెబితే అర్థము చేసుకొనలేరు. ఆ విధంగా ప్రయాణించి ప్రయాణీకులకు వున్న అసౌకర్యాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఇప్పటికే అటువంటి ఇన్‌స్పెక్షన్స్ జరుపుతున్నాము. వారు చెప్పినట్లు 2 నెలలకొకసారి అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు సర్‌ప్రైజ్ విజిట్స్ యెక్కువ చేయడానికి చర్య తీసుకొంటాము. సీట్స్ బాగా వుండడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ సి. నర్సిరెడ్డి :— వీరు ఎయిర్ కండిషన్డ్ కారులలో ప్రయాణం చేస్తుంటారు బస్‌లో ప్రయాణించి తెలుసుకోవాలి.

శ్రీ వి. రామభూపాల్‌చౌదరి (కర్నూలు) :— కర్నూలు బస్‌స్టాండ్ ఇనాగురేషన్‌కు ఇంతవరకూ నోచుకొనలేదు. 50 వేల రూపాయలు రెంటల్స్ ద్వారా పోగొట్టుకొంటున్నది. వెంటనే ఇనాగురేట్ చేస్తారా? ఫ్రీడమ్ ఫైటర్స్‌కి ఫ్రీ బస్ పాస్‌లు యిస్తున్నారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఫ్రీడమ్ ఫైటర్స్‌కి బస్ పాస్‌లు ఇచ్చే ప్రతిపాదన ఏమీ లేదు. కర్నూలు బస్ స్టాండ్‌ని సాధ్యమైనంత త్వరలో ఇనాగురేట్ చేస్తాం. బిల్డింగ్స్ విషయంలో 2 మాటలు మనవి చేస్తాను. బిల్డింగ్స్‌కి చాలా తక్కువ ఇస్తున్నారని గౌరవ సభ్యులు సూచించారు. ఆరవ ప్రణాళికా కాలములో 15 కోట్లు దీనికి వుంటే

ఏడవ ప్రణాళికా కాలములో 46 కోట్లకు పెంచడం జరిగింది. ఆ విధంగా తీసుకొన్న బిల్డింగ్సు అనేకం వున్నాయి. గత సంవత్సరం నుంచి చేస్తున్నవి వున్నాయి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్సు వున్నాయి. రోడ్స్ విషయంలో తక్కువయినది అనేది కాదు. నా దగ్గర లిస్ట్ వుంది. గత సంవత్సరాలతో పోల్చి చూస్తే బాగానే చేసుకొంటూ వచ్చామని తెలుస్తుంది. 1981-82లో బి. టి. రెన్యువల్సు 2111 కి. మీ. 1982-83లో 2672 బి. టి. రెన్యువల్సు చేశాము. 1983-84లో 2807 కి. మీ. బి. టి. వేశాము. 1661 డబుల్ బి. యం., మెటల్ రోడ్ వేస్తే దానిలో 200 కి. మీ. తక్కువ వేశాము, అంటే 1461 కి. మీ. వేశాము.

గౌరవ సభ్యుడు :— బస్‌లలో స్మోకింగ్‌ని ఎవాయిడ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ కె జానారెడ్డి :— దానికి తగిన చర్యలు తీసుకొంటాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు రోడ్ డిపార్ట్‌మెంట్‌కు తేడా కన్పిస్తోంది. రోడ్ మీద దూరం 100 కి. మీ. అని వుంటుంది. కాని ఆర్. టి. సి. వారు 120 కి. మీ. దూరానికి చార్జి వసూలు చేస్తారు. దీని పైన నేను అనేకసార్లు కంప్లెయింట్ చేశాను. ఇంతవరకు రిప్లయి రాలేదు. కంప్లెయింట్ బుక్‌లో వ్రాసినప్పటికి చర్య లేనప్పుడు ఆ కంప్లెయింట్ బుక్స్‌ని తీసివేస్తారా? హయత్‌నగర్ డిపోను ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ కె. జానారెడ్డి :— వెంటనే విచారణ జరిపించి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పెట్టించే యేర్పాటు చేస్తాను. దూరంలో తేడా యేమీ వుండదు. ఆ విధంగా యెక్కువ ఏమీ డబ్బు తీసుకోరు. అటువంటిది వుంటే చర్య తీసుకొంటాను. టికెట్ రేటులో స్టేజి, స్టేజీకి తేడా వుంటుంది. మొదటి స్టేజీ తరువాత తరువాతి స్టేజీకి లెక్క వేస్తారు. అటువంటి తేడా వుండవచ్చు. హయత్‌నగర్ బస్ డిపో విషయం 1985-86లో ఆలోచిస్తాం. 6 లక్షలు ప్రొవైడ్ చేశాం. ఈ సంవత్సరం అవుతుంది.

శ్రీ యం. బాలకృష్ణారావు (గన్నవరం) :— కృష్ణా జిల్లాలో కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు బస్ స్టాండ్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని మనవి చేస్తున్నాను. వర్షాకాలములో పరిస్థితి చాలా హృదయ విదారకంగా వుంటుంది. చాలా గ్రామాలలో పంచాయతీలు స్థలాలు ఇచ్చినప్పటికీ కూడా బస్ షెల్టర్స్ నిర్మాణం చేపట్టలేదు. కొత్తగా బైపాస్ రోడ్స్ వేసినా ప్యాసెంజర్ బస్‌లు ఆ యా గ్రామాలలోకి వెళ్ళి ఆ గ్రామాలను టచ్ చేయాలనే నిబంధనను పాటించడం లేదు.

శ్రీ కె. జానారెడ్డి :— గన్నవరం బస్ స్టేషన్‌ను అప్పుడే మొదలు పెట్టడం జరిగింది. వెంటనే పూర్తి అవుతుంది. ఇక బస్ షెల్టర్స్ విషయములో సంవత్సరానికి కొంత పరిమితి వుంది. ఆ ప్రకారం షెల్టర్స్ తీసుకోవడం జరుగుతుంది.

ఓంకార్‌గారు చెప్పినటువంటి రోడ్స్ విషయం - నర్సంపేట టు మల్లంపల్లి పది లక్షలు మంజూరు చేయడం జరిగింది. నర్సంపేట నుండి హన్మకొండ రోడ్‌కు 4.8 లక్షలు మంజూరు చేయడం జరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి :— మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హైవే పైన గాకుండా వేరే పద్దుల మీద డబ్బు కేటాయించడం జరుగుతుంది. అటు వంటి ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పంపించిందా? పంపిస్తే డిఫరెంట్ రోడ్స్ మీద యీసారి కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించింది? రెండవది, స్టేజి క్యారేజెస్, కాంట్రాక్టు క్యారేజెస్ విషయం మంత్రిగారు చెప్పారు. ఈసారి చాలా క్యారేజెస్‌ను పట్టుకొని డబ్బు వసూలు చేశామని చెప్పారు. కాని వాటి సంఖ్య పెరుగు తుందనేది అందరికి తెలుసు. నా నియోజక వర్గము జహీరాబాదులో రెగ్యులర్‌గా చూస్తూ వుంటాను. పది బస్సులు హైదరాబాదు నుండి బొంబాయికి పోతూవుంటాయి. ఇక్కడి నుండి 6 గంటలకు బయలుదేరి 8 గంటలకు జహీరాబాదుకు వస్తాయి. ప్రతి దానిలో టి. వి. వుంటుంది. ఏదో ఒక రోజు కాంట్రాక్టు తీసుకొని నడిచేవి కావు. ప్రతి రోజు 6 గంటలకు బయలుదేరి బొంబాయి వెడుతూ వుంటాయి, అక్కడి నుండి హైదరాబాదు వస్తూ వుంటాయి. రెగ్యులర్‌గా ఇట్లా పది బస్సులు పోయేది ఇంతకు పూర్వం ఎప్పుడూ లేదు. దీనివల్ల ఆర్.టి.సి. ఎఫెక్టు అవుతుందా? లేదా? దానిని ఎంకరేజ్ చేయాలనేది ప్రభుత్వ పాలసీయా మూడవది, ఇంతకు పూర్వము జిల్లాపరిషత్తు నుండి ఆర్ అండ్ బి కి రోడ్స్ తీసుకుంటూ వచ్చాము. కొంత మైలేజ్ తీసుకున్నప్పుడు శాసన సభ్యులను కూడ సంప్రదించే పద్ధతి ఒకప్పుడు వుండినది. వారి వారి నియోజక వర్గాలలో యే రోడ్స్ వున్నవి, ఎట్లా తీసుకోవాలనేది శాసన సభ్యులను సంప్రదించేది. ఆ పద్ధతి అవలంభిస్తున్నారా? ప్రతి నియోజక వర్గములో ఏది అవసరమో ఎక్కడి నుండి తీసుకోవాలనే దాని గురించి సంబంధిత శాసన సభ్యుడిని సంప్రదించే ప్రొసీజరు మొదట వుండేది. అది కంటిన్యూ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఆ విషయం నేను చెప్పడం మరచిపోయాను. ఇప్పటి వరకు వున్నటువంటి 33 వేల కిలో మీటర్ల రోడ్‌లో షుమారు 9 వేల కిలో మీటర్లు అన్‌మెటల్డ్, మెటల్డ్ అయివుండి బి. టి. కాదన్న సంగతి వుంది. ఇంకా యెక్కువ తీసుకుంటే మనం తీసుకున్న వాటిని స్టాండర్డుకు తీసుకురావడం కష్టం. అయినప్పటికి కొంత భాగం తీసుకోడానికి ప్రభుత్వం నిర్ణయం చేసి వుంది. అందులో 100 నుండి 150 వరకు ఒక్కొక్క జిల్లాలో తీసుకోవాలనే ఉద్దేశం. ఇంతకుముందు అనేక మంది శాసన సభ్యుల నుండి రిప్రజెంటేషన్స్ వచ్చినవి. ఇంకా వస్తున్నవి. జిల్లా వారీగా ఆ జిల్లా పరిస్థితిని వారు ఇచ్చిన రిప్రజెంటేషన్‌ను దృష్టిలో పెట్టుకొని కిలో మీటరు వైజ్ జిల్లా పరిషత్తు, పంచాయతీ రోడ్స్ తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల గురించి ప్రతిపాదనలు పంపించారా

అని అడిగారు. అక్కడి నుండి వచ్చే ఇంటర్ స్టేట్ ఎకనామిక్ రోడ్స్ విషయములో, సి.ఆర్.ఎఫ్. అదర్ రీసోర్సెస్ - 100 పర్సెంట్, 50 పర్సెంట్ లోన్స్ - వాటి అన్నిటి విషయములో - మనం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఇంకా రెండు సంవత్స రాలకు సరిపోయే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నవి. వాటి కొరకు పర్స్యూ చేస్తున్నాము. అయినప్పటికీ యెక్కువ నిధులు వస్తున్నవి. కాంట్రాక్టు క్యారేజెస్ విషయం చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్నాయి. షుమారు 1400 కాంట్రాక్టు క్యారేజెస్ రాష్ట్రములో వున్నవి వాటి విషయం చెప్పి వున్నాను నేను - మొన్న చేసినట్లుగా ఇంకొక ఆరు నెలలు, సంవత్సరం కొనసాగిస్తే ఆ కాంట్రాక్టు క్యారేజెస్ నడుస్తాయా అనే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు కోర్టు ఆర్డర్సు మనకు అను కూలంగా వచ్చినవి. కాబట్టి వాటిని కంట్రోలు చేయడానికి యేర్పాటు చేస్తున్నాము. ఏ విధంగా కంట్రోలు చేయాలనే దాని గురించి ఇతర రాష్ట్రాలలో కంట్రోలు చేస్తున్న పద్ధతులను కూడా తెప్పిస్తున్నాము. ఆ విధంగా వాటిని ఆపు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— సి.ఆర్.ఎఫ్. ఫండ్స్ గురించి మంత్రిగారు చెప్పారు. ఎమ్మిగనూరు దగ్గర - నాగులదిన్నె - తుంగభద్ర నదిపై బ్రిడ్జి కొరకు కేంద్ర ప్రభుత్వం 50 పర్సెంట్ శాంక్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసింది?

శ్రీ కె. జానారెడ్డి :— ఆ సమాచారం నావద్ద లేదు. దానిని వెంటనే చూస్తాను. అసెంబ్లీలో వేరే ప్రశ్న ద్వారా ఆ విషయాన్ని రాబట్టవచ్చని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— రాష్ట్రానికి రాజధాని హైదరాబాదు నగరము. ఇక్కడ అనేక మంది పిల్లలు రోడ్ల మీద స్కూల్స్‌కు వెళ్ళే సమయములో ఎంతో బాధపడు తున్నారు. చాలా కష్టంగా వుంటున్నది. రోడ్స్ బ్లాక్ అయిపోతాయి. బస్సులు వుండవు. 8 గంటలకు బస్సులు దొరకడం కష్టంగా వుంది. అన్ని రూట్స్‌లో ఫ్రీక్వెంట్‌గా బస్సులు నడిచేదానికి వీలుగా వాటిని పెంచడానికి ప్రభుత్వం వద్ద ఆలోచన వుందా? రాత్రి 8 గంటలు దాటితే కోటీ నుండి నయాపూల్ నుండి ఫలక్‌నుమా, చంద్రా యణగుట్టలకు వెళ్ళడానికి బస్సులు వుండడం లేదు. రోజూ నడుచుకుంటూ పోవడం జరుగుతుంది. ఆటోలు రావడం లేదు, రిక్షా వాళ్ళు పది రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు బస్సులను ఓల్డ్ సిటీ వైపు పంపించడానికి అవకాశం వుందా? చార్మినార్ వద్ద వున్న బస్ డిపో చాలా ఇన్‌కన్వీనియంట్‌గా వుంది. ట్రాఫిక్ జామ్ అవుతుంది. అది మార్చాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఫలక్ నుమాలో పెడుతారా ఇంకెక్కడ పెడుతారు? ఎప్పటిలోగా పెడుతారు? పోశ్రీ మెట్టుపల్లి బిజినెస్ సెంటరు - నేషనల్ హైవే వుంది. అక్కడ బస్సులు రోడ్ మీద నిలబడడం

వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. అక్కడ బస్ స్టాండ్ కట్టాలని ల్యాండ్ ఎక్వయిర్ చేసి కాంపెన్సేషన్ పే చేయడం జరిగింది. ఎందుకు జాప్యం జరుగుతున్నది, దానికి ముహూర్తం ఎప్పుడు పెడులారు? అన్నింటికి మించి బస్ కండక్టర్స్ విషయం. వారికి జాబ్ సెక్యూరిటీ లేదు. ఒక స్టేజీ నుండి ఇంకొక స్టేజీకి వెళ్ళే లోపల టికెట్ ఇస్యూ చేయడములో లేట్ అయిపోతే టి.సి. గనుక అందులో ఎక్కితే ఆ కండక్టరును సస్పెండ్ చేయడం జరుగుతోంది. వారికి జాబ్ సెక్యూరిటీ లేదు గాబట్టి దాని గురించి ఏమి ఆలోచిస్తున్నారు? అసలు దెబ్బ తినేది కండక్టర్సు. వారికి రక్షణ కల్పించవలసిన యోచన ఏమైనా వుందా?

శ్రీ కె. జానారెడ్డి :— ప్రతి సంవత్సరము వంద బస్సులను సిటీలో ఇంక్రీజ్ చేయడం జరుగుతున్నది. మూడు జిల్లాలకు కలిపి 990 బస్సులు వుంటే హైదరాబాదు జిల్లాలోనే 997 బస్సులు వున్నవి. అయినప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తెలుసు. ఇంకా ఇంక్రీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇక్కడ 30 లక్షల మంది జనాభా వున్నారు, ఆ సంగతి మరచిపోవద్దు.

శ్రీ కె. జానారెడ్డి :— ఇంకా ఎక్కువ బస్సులు పెంచడానికి చర్య తీసుకుం 1-30 p.m.
టాము. సౌకర్యాలు కలుగజేయడం జరుగుతుంది. పాత బస్తీలో ఫలక్‌నుమా ప్రాంతంలో ఇంకొక డిపో కొరకు స్థల సేకరణ ప్రయత్నములో వున్నాము. అది అయిన వెంటనే బస్సులు ఇంక్రీజ్ చేస్తాము. మెట్టుపల్లి విషయం విచారణ చేస్తాను. కండక్టర్సుకు సెక్యూరిటీ లేదని గౌరవ సభ్యులు చెప్పారు. పాసింజర్సు విషయం మాకు వదిలిపెట్టి ఉద్యోగుల విషయం వారు తీసుకుంటున్నారు. ఇద్దరికి సరియైన విధంగా సెక్యూరిటీ చూస్తామని చెబుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— సరైన సమాధానం రావడం లేదు. మెట్టుపల్లి బస్సు డిపో కట్టడానికి స్థల సేకరణ చేసి కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది. అయినా విచారణ చేస్తున్నామంటున్నారు. కాలేదని విచారపడుతున్నారా? ఎప్పుడు ముహూర్తం పెడుతారు?

శ్రీ కె. జానారెడ్డి :— బడ్జెటు మీద చర్చ గౌరవ సభ్యులకు తెలుసు. అనేక విషయాలు వుంటాయి. ఈ సంవత్సరములో ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారనేది నా వద్ద సమాచారం లేదు. వెంటనే విచారణ చేస్తానని చెప్పాను. ఏమి చెబుతారంటే ఎట్లా? 85-86లో బస్ స్టేషన్ కట్టబోతున్నామని నాకు తెలుసు. తప్పకుండా యీ సంవత్సరం కడుతాము. ఏ స్టేజీలో వుందనేది తరువాత చెబుతాను.

శ్రీ ఎ. నరేంద్ర :— మంత్రిగారు తప్పుడు సమాచారం చెబుతున్నారు.

చైర్మన్ :— ఆ సమాచారం లేదంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— మెట్టుపల్లి బస్ స్టేషన్ 85-86లో కట్టడానికి యేర్పాటు చేస్తున్నాం. 1985-86 ప్లాన్‌లో పూర్తి అవుతుంది. ఫలక్‌నుమాలో స్థల సేకరణకు యేర్పాటు చేస్తున్నాము. అది అయిన తరువాత బస్ డిపో కడుతాము, తరువాత ఓల్డ్ బస్తీలో బస్సులు ఇంక్రీజ్ చేస్తాము.

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి (రాపూరు) :— నెల్లూరు బైపాస్ రోడ్ గురించి అడగడం జరిగింది. నెల్లూరు పట్టణానికి యేర్పాటు చేయవలసిన బైపాస్ రోడ్ గురించి పెన్నా నది మీద నిర్మించబోయే మరో బ్రిడ్జి గురించి చెప్పకపోవడం శోచనీయం. దాని విషయం మంత్రిగారి దృష్టిలో వుంటే చెప్పాలి. ఆర్.టి.సి. కి గ్రామీణ ప్రాంతాలలో వచ్చే ఆదాయాన్ని పట్టణాలలో నిర్వహించే సిటీ బస్సు సర్వీసుల మీద ఖర్చు పెడుతూ ఇక్కడి నష్టాలను పూరించుకోవడం జరుగుతుందని చెప్పారు. గ్రామ ప్రాంతాలలో ఎక్కువ రైతాంగం వుంది. రైతాంగం నుండి వచ్చే ఆదాయాన్ని తీసుకు వచ్చి పట్టణాలలో తిరిగే సిటీ బస్సుల మీద వచ్చే నష్టాన్ని పూరించుకోవాలని చూడడం బాధాకరమైనటువంటి విషయం. ఆ గ్రామ ప్రాంతాలలో వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాలలో ఎక్కువ సర్వీసులు యేర్పాటు చేసే అవకాశం వుందా అని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— బైపాస్ రోడ్ గురించి ఇప్పుడు నావద్ద సమాచారం లేదు. ప్రత్యేకంగా దాని గురించి పరిశీలన జరుపుతాను. గ్రామ ప్రాంతాలలో వచ్చిన లాభాలను పట్టణ ప్రాంతాలలో తెచ్చి పెడుతామనే ఉద్దేశం కాదు. ఉదాహరణకు చెప్పాను. పట్టణాలలో నష్టాలు, గ్రామ ప్రాంతాలలో లాభాలు వస్తున్నాయనే పరిస్థితి చెప్పాను. వారికి వీరికి పోటీ పెట్టడం లేదు. మొత్తం మీద కార్పొరేషన్‌కు లాభ నష్టాలు యేమిటి అనేది చెప్పాను. అయినప్పటికీ గ్రామ ప్రాంతాలలో సర్వీసులను ఎక్కువ చేసి ఆ ప్రాంతాల సౌకర్యానికి తప్పకుండా తోడ్పడుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. బడ్జెట్ సమావేశాల సందర్భములో డిమాండ్‌ల మీద చర్చ జరిగిన తరువాత కన్‌సర్న్డ్ మినిస్టరు గారు రిప్లయి యిచ్చిన తరువాత రూల్స్‌లో వున్న స్పెసిఫిక్ ప్రొవిజన్ యేమంటే, ఇండివిడ్యువల్స్‌కు యేమైనా గ్రీవెన్సెస్ వుంటే కట్ మోషన్స్ రూపములో ప్రవేశ పెట్టాలని. ఆ ప్రొవిజన్ వున్నప్పటికీ కట్ మోషన్స్ ప్రవేశపెట్టిన వారికి అవకాశం లేకుండా ఎవరికి వారు వారి ఇండివిడ్యువల్ గ్రీవెన్సెస్ గురించి చర్చిస్తూ వుంటే యీ సమావేశం ప్రాధాన్యత పోతుంది.

Chairman :— The members have to realise.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— మా కట్ మోషన్స్ వున్నవి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మంత్రిగారు హైదరాబాదు నగరములో షుమారు 900 బస్సులు నడుస్తున్నవి, కన్సెషన్స్ ఇస్తున్నామని చెప్పారు. ఫోటో వున్న యీ పేపరు కటింగును పంపిస్తున్నాను. ఇక్కడ బస్సుల్లో సీట్లు లేవు, స్కూల్ బస్సుల్లో సీట్సు లేకుండా వున్నవి. కర్నూలు డిస్ట్రిక్టులో రూ. 45 లక్షలు ఖర్చు పెట్టి బస్ స్టాండ్‌ను కట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఇనాగురేట్ చేయాలని ఆపి వుంచడం జరిగింది. దానివల్ల నెలకు 50 వేల రూపాయల నష్టం జరుగుతున్నది. దానిని ఎప్పుడు ప్రారంభిస్తారు? బస్సుల కండిషన్ సరిగా లేదు, వాటి గురించి యేమి చేస్తారు.

Chairman :— No more supplementaries. If you have any grievance, you can have a discussion with the Minister in his chambers. You are raising every small matter in the Assembly. Just now Mr. Venkateswar Rao gave a very good suggestion. You follow that suggestion and allow us to do some business. We will take up cut motions one by one. Please take your seat.

చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రములో వేయి కిలో మీటర్ల సముద్ర తీరం వుంది. మన రాష్ట్ర అధికార పర్యవేక్షణ క్రింద అభివృద్ధి చేయడానికి సంబంధించి మొత్తం 9 ఓడ రేవులు వున్నవి. అందులో రెండు మొదటి తరగతికి చెందినవి, 7 చిన్న తరగతికి చెందిన ఓడ రేవులు వున్నవి. వాటి అభివృద్ధి కొరకు ఏడవ ప్లానులో 61 కోట్లు ప్రతిపాదించగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వారు 8కోట్లకు కుదింపు చేయడం జరిగింది. అనవసరంగా అన్ని కార్యక్రమాలను ఒకేసారి చేపట్టి అర్థాంతరంగా ఆపే బదులు వీలున్నంత వరకు కాకినాడ, మచిలీపట్టణం పోర్ట్స్ మీద కేంద్రీకరించి సత్వరం పూర్తి చేయడం ద్వారా, మేజర్ పోర్ట్స్‌గా డిక్లేర్ చేయడానికి అవకాశం వుంటుందనే అభిప్రాయంతో 61 కోట్ల నుండి 8 కోట్లకు కుదించిన సందర్భంగా యీ సంవత్సరానికి గాను - 1985-86 - కాకినాడకు రూ. 70 లక్షలు, మచిలీపట్టణానికి రూ. 40 లక్షలు కేటాయించడం జరిగింది. రూ. 110 లక్షల కార్యక్రమముతో యీ రెండింటిని అభివృద్ధి చేయాలనే ఆలోచన వుంది. ఏడవ ప్రణాళికా కాలములో కాకినాడ ఓడ రేవును మేజర్ పోర్టుగా గుర్తించాలని, గతములో మిగతా రాష్ట్రాలతో పోల్చుకున్నపుడు మనకంటే తక్కువ రవాణా చేసిన వాటిని మేజర్ పోర్టుస్‌గా గుర్తించారు, మనకు తీరని అన్యాయం జరిగిందని, దాని విషయములో సత్వర పరిష్కార మార్గం చేపట్టాలనే ఉద్దేశముతో ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది. ఈ మధ్య కాలములో ప్రధానమంత్రిగారు ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలములో కాకినాడను మేజరు పోర్టుగా గుర్తించే విషయము పరిశీలన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రవాణా శాఖామాత్యులు శ్రీ జానారెడ్డిగారు చాలా శ్రమ తీసుకున్నారు. ఈ కార్యక్రమం గురించి గౌరవనీయులైన సభ్యులు మూవ్ చేసిన కట్ మోషన్స్‌ను విత్ డ్రా

చేసుకోవాలని కోరుతున్నాను. నా డిమాండ్ రూ. 110 లక్షలు మాత్రమే వుంది. దీనిని ఆమోదించాలని కోరుతున్నాను. మత్స్య కార్మికులకు సంబంధించినటువంటి విషయమొక్కటి వుంది. వరల్డు బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఎఫ్. అండ్ ఆర్. డి. డిపార్టుమెంటు ద్వారా దాదాపు 460 లక్షల రూపాయలతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 410 మర పడవలు, 15 ట్రాలర్సు, మత్స్య కార్మికుల శ్రమకు తగినట్లుగా వారికి వేటాడడానికి వీలున్నటువంటి సౌకర్యాలు కల్పించడం కోసం ఈ కార్యక్రమం వరల్డు బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతున్నది. ఆ కార్యక్రమం కూడా 1986 మార్చికి జరిగిపోతుంది. అదే విధంగా గోలే సంఘం వారి సిఫార్సుల ప్రకారం కప్పలు వేసే ప్రాంతాలను చదును చేయడం, వాటరు, పవరు మొదలైన ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేశాము. కాకినాడ పోర్టు మేజర్ పోర్టుగా అయ్యే అవకాశం వుంది. ప్రస్తుతం మచిలీపట్టణం, కాకినాడలకు మాత్రమే ప్లానింగు కమీషను వారి ఆమోదం ప్రకారం చేబట్టడం జరుగుతుంది కనుక ఈ కట్ మోషన్సును విత్ డ్రా చేసుకొని నా డిమాండ్లను ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ యం. గోపాలకృష్ణ (కాకినాడ) :— కాకినాడ పోర్టును మేజరు పోర్టు చేస్తామని గత 15 సంవత్సరాల నుంచి చెబుతున్నారు కాని రాష్ట్ర ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. అక్కడ ఒక మాస్టరు ప్లాను రూ. 30 కోట్లతో తయారుచేయడం జరిగింది. ఇప్పుడు అది గవర్నమెంటు దగ్గర పెండింగులో వుంది. ఆ విషయం ఎక్కడా ప్రస్తావించ లేదు. ఆ విషయంలో మంత్రిగారు ఏమైనా వాగ్దానం చేస్తారా? ఆ పోర్టులో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కూడా లేదు. అక్కడ స్టోరేజి కెపాసిటీ లేక ఈనాడు 15 షిప్స్ సముద్రంలో ఆగిపోవడం జరిగింది. అక్కడ స్టోరేజి కెపాసిటీ పెంచడానికి కూడా ఈ బడ్జెటులో యేమీ ప్రొవైడ్ చేయలేదు. ఆ విషయం గురించి కూడా మంత్రిగారు చెబుతారా? అక్కడ ఫిషింగు హార్బరు కన్‌స్ట్రక్షను జరుగుతున్నది. అది వచ్చే సంవత్సరం అయిపోతుందని చెప్పారు. వచ్చే సంవత్సరం అయిపోవడానికి ఎటువంటి అవకాశం లేదు. అది కోర్టుకు రిఫర్ చేశారు. సుప్రీం కోర్టు వరకు వెళ్ళాలంటే షుమారు 3 సంవత్సరాలు పడుతుంది. 1986కు పూర్తి చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. 1986కు పూర్తి చేస్తామని మంత్రిగారు వాగ్దానం చేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— కాకినాడ ఓడ రేవును మేజరు పోర్టుగా చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదని గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవం కాదు. ఆసక్తి, శక్తి – రెండూ వున్నాయి. భక్తి భావంతో వారికి కావలసినటువంటి కార్యక్రమాన్ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేశాము, మీరు వెంటనే గుర్తించాలి, మీరు వెంటనే దానిని మేజరు పోర్టుగా డిక్లేర్ చేయాలనే విషయాన్ని గురించి ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం దానికి సంబంధించిన కాగితాలు

ప్రధానమంత్రి నుంచి రావడం జరిగింది. గతంలోనే చేసి వుండాల్సింది, కొన్ని కారణాలవల్ల చేయలేకపోయాము, 7వ ప్రణాళికా కాలంలో దీనిని తప్పకుండా మేజరు పోర్టుగా డిక్లేర్ చేయడానికి ప్రయత్నము చేస్తాము అని మాకు రిప్లయి రావడం జరిగింది. కోర్టులో వున్న విషయాలు కోర్టులో సెటిల్ కావడం జరిగింది. 1986 మార్చి నాటికి ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి యేర్పాటు చేసినటువంటి – చేపలకు సంబంధించినటువంటి కార్యక్రమాన్ని తప్పకుండా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇస్తున్నది. ఇక నిధుల గురించి చెప్పారు. అక్కడున్నటువంటి ఫెసిలిటీస్‌కు మరి కొన్ని ఫెసిలిటీస్ కావాలనే ఉద్దేశంతో, ఫుల్ ప్లెడ్జిడ్ పోర్టుగా వుండాలనే ఉద్దేశంతో, ఈ పోర్టు మేజరు పోర్టుగా డిక్లేర్ చేసినా ఫెసిలిటీస్ కొరతవల్ల ఈ కార్యక్రమం ఆగిపోయిందనే ఆలోచన రాకూడదనే ఉద్దేశంతో మనం ఖర్చు చేయవలసిన 110 లక్షల రూపాయలలో 70లక్షలు కాకినాడ పోర్టుకు యేర్పాటు చేయడం జరిగింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేయ దానికి సత్వరం చర్యలు తీసుకొంటున్నాము, తప్పకుండా ఆ కార్యక్రమాలు పూర్తి చేస్తాము.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు (గూడూరు) :— నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం ఓడ రేవు సహజ సిద్ధమైనది. దానిని ఇంతవరకు అభివృద్ధి చేయడం జరుగలేదు. వ్యాపారస్థులు మాంగుళూరు నుంచి ఒక షిప్‌లో ఎరువులు తీసుకొని వచ్చి ఇక్కడ దిగుమతి చేసుకొంటున్నారు. భవిష్యత్తులోనైనా దానిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా వుందని మనవి చేస్తున్నాను. దానికి ఈ బడ్జెటులో నిధులు కేటాయించడం జరిగిందా? దానిని అభివృద్ధి పరచే ఉద్దేశం ప్రభుత్వానికి వుందా? ఉంటే ఎప్పటిలోగా చేపడతారు?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రాష్ట్రంలో వున్నటువంటి మొత్తం 9 ఓడ రేవులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రు. 61 కోట్లతో ఒక ప్రతిపాదనను ప్రణాళికా సంఘానికి పంపించాము. నిధులు లేనటువంటి పరిస్థితి తటస్థించడం శ్రేయస్కరం కాదని వున్న నిధులను ఉపయోగించుకొని అర్ధాంతరంగా ఆగిపోయి పూర్తి కావలసి ఉన్న మచిలీపట్టణం, కాకినాడ – ఈ రెండు రేవులను మాత్రమే తీసుకోవలసిందని వారు ఆదేశించారు. ఆ నిర్ణయం ప్రకారం యీ రెండు రేవులను పూర్తి చేసిన తరువాత భవిష్యత్తులో మిగిలిన అన్ని ఓడ రేవుల యొక్క అభివృద్ధి కార్యక్రమాలు చేబట్టాలనే ఆలోచనతో ఉన్నాము. ఈ సంవత్సరానికి కృష్ణపట్నం ఓడరేవుకు ఏమీ కేటాయించ లేదు.

శ్రీ కె. ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం) :— మన రాష్ట్రంలో ఉన్నటు వంటి 9 ఓడ రేవులలో కళింగపట్నం ఓడ రేవు ఒకటి. అది బ్రిటిష్‌వారి టైములో పెద్దవ్యాపార కేంద్రంగా ఉంది. గత 35 సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వాలు దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈ బడ్జెటులో కళింగపట్నం ఓడరేవుకు ఏమీ

కేటాయించలేదు. అదేవిధంగా భావనపాడు ఓడ రేవుకు కూడా ఏమీ కేటాయించలేదు. అందుచేత యీ సంవత్సరం ఆ రెండు ఓడ రేవులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి (పొన్నూరు) :— గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం షిప్పింగు హార్బరు విషయం మనకందరికి తెలుసు. దాని నిర్మాణ కార్యక్రమం కూడా జరుగుచున్నది. ఈ సంవత్సరం దానికి యెటువంటి నిధులు కేటాయించలేదు. ఆ నిర్మాణం పూర్తి అవుతుందా లేదా?

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర) :— కాకినాడ పోర్టును మేజర్ పోర్టుగా చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. దానిని మేజరు పోర్టు చేయదానికి రు. 50 కోట్లు అయితే సరిపోతుంది. అయితే యీ బడ్జెటులో రు. 70 లక్షలు మాత్రమే కేటాయించారు. మనం అనేకమైన ప్రాజక్టులకు - తెలుగుగంగ, శ్రీశైలం, నాగార్జునసాగర్ మొదలైన వాటికి - కొన్ని కోట్లు ఇస్తున్నాము. మైనర్ పోర్టులను అభివృద్ధి చేయడానికి కాని మైనర్ పోర్టులను మేజరు పోర్టులుగా చేయడానికి కాని రాష్ట్ర ప్రభుత్వం చాలా అశ్రద్ధ చేస్తున్నది. బడ్జెటు కేటాయింపులలో మైనరు పోర్టులను పూర్తిగా నెగ్లెక్టు చేసారు. మచిలీపట్టణం పోర్టుకు, కాకినాడ పోర్టుకు కేటాయించారు. కాకినాడ పోర్టుకు సంవత్సరానికి రు. 10 కోట్లు యిస్తే 5 సంవత్సరాలలో మేజరు పోర్టు చేయడానికి ఆస్కారం వుంది. దానిమీద రెవిన్యూ రావడానికి ఆస్కారం వుంది. ఇతర రాష్ట్రాలలో మైనరు పోర్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వాలే అభివృద్ధి చేస్తున్నాయి. ఇతర దేశాల సహాయంతో మైనరు పోర్టులను అభివృద్ధి చేయడానికి ఏమైనా ప్రపోజల్సు మీ ముందు ఉన్నాయా? కాకినాడ పోర్టును మేజరు పోర్టుగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వమే ప్రయత్నం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అటువంటి చర్య తీసుకొని దానిని ఎందుకు అభివృద్ధి చేయకూడదు? మనం కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాము కాని కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— కాకినాడ పోర్టు డెవలప్‌మెంటుకు వరల్డు బ్యాంకునుంచి మనకు ఏమైనా డబ్బు అందుతున్నదా? లేకపోతే దాని గురించి ప్రయత్నం చేస్తున్నారా? ఈ రోజు పేపర్లలో చూసాము. కాకినాడ పోర్టుకు వచ్చిన షిప్స్ కదలకుండా స్టేలు తీసుకొని వస్తున్నారని పత్రికలలో వచ్చింది. మన దగ్గరకు వస్తున్నటువంటి షిప్స్‌కు సేఫ్టీ లేదు, పని తొందరగా జరుగదు అనే అభిప్రాయం ఉంటే ఫర్దర్‌గా షిప్స్ ఇక్కడకు రావు. దానివల్ల పోర్టు డెవలప్‌మెంటు ఆగిపోతుంది. దాని మీద మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— మచిలీపట్టణం, కాకినాడ ఓడ రేవులు మధ్యలో ఆగిపోయాయి కనుక వాటికి ఎక్కువ నిధులు కేటాయించి అవి తొందరగా పూర్తి

చేయాలనే ఉద్దేశం ఉన్నట్లు మంత్రిగారు చెప్పారు. కృష్ణపట్నం పోర్టు కూడా కొత్తగా మొదలు పెట్టింది కాదు. ఇది 1961లోనే ప్రారంభించాలనే ఉద్దేశంతో ఆనాటి ప్రభుత్వం దానికి చర్యలు తీసుకోవడం జరిగింది. తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల ఆగిపోయింది. మధ్యలో ఆగిపోయిన పథకం క్రింద తీసుకుని ఈ కృష్ణపట్నం రేవును అభివృద్ధి చేస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి :— షిప్పింగ్ హార్బర్పును మోడ్రన్ టెక్నాలజీతో డెవలప్ చేస్తారా? Our prosperity depends upon exports and imports.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— గత ప్రభుత్వ కాలంలో - స్వాతంత్ర్యం వచ్చాక 35 సంవత్సరాలలో నిర్లక్ష్యం జరిగిన మాట వాస్తవం. డెవలప్ చేయాలనే ఉద్దేశం మాకు వుంది. But it all depends on our pocket. అర్ధాంతరంగా ఆగి పోయినవి అన్నీ కాకపోయినా కొన్ని అయినా ముందు పూర్తి చేయాలని ఉంది. కానీ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం చిన్నతరహా రేవులను మధ్యతరహా రేవులనుగా చేయాలని వుంది. ఉన్న వనరుల దృష్ట్యా సెంటర్ ఆమోదించిన రు. 63 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాము. మొత్తం ఓడ రేవులను పూర్తి చేయాలని వుంది. ఆర్థిక వనరుల లభ్యతను బట్టి. ఆరవ ప్రణాళికలో రు. 3.70 కోట్లు ఖర్చు చేశాము - ఇప్పుడు రు. 8 కోట్లు ఖర్చు చేస్తున్నామంటే యీ ప్రభుత్వానికి యీ కార్యక్రమాలు చేయాలనే ఆలోచన ఆపేక్ష వుందని అర్థం అవుతుంది. సభ్యులు కోరేది - సత్వరం చేయాలని - ఇది వనరుల మీద ఆధారపడి వుంటుంది. షిప్పింగ్ హార్బర్స్‌కు వరల్డ్ బ్యాంకు సహాయం వుంటుంది. మేజర్ పోర్టులుగా ఆమోదించేందుకు వుండాల్సిన రవాణా సౌకర్యాలు, వసతులు వున్న దృష్ట్యా కాకినాడ రేవును యెప్పుడో ఆమోదించ డానికి అవకాశం వుంది. దానికి సంబంధించిన స్టేటిస్టిక్స్ యిచ్చాను. సీతాదేవిగారు, వీరయ్యచౌదరిగారు ప్రస్తావించిన విషయాలు నా సబ్జక్టు కాదు - ఫిషరీస్ డిపార్టుమెంటుకు సంబంధించిన విషయాలు. వరల్డ్ బ్యాంకు షిప్పింగ్ హార్బర్సుకు తప్ప యితరాలకు సహాయం యివ్వదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— కాకినాడ రేవులో ఒక ఓడ కదలకుండా స్టే తీసుకు వచ్చారని యీ రోజు పేపర్లలో వచ్చింది. అలా జరగకుండా వారికి సదుపాయాలు కలిగించాలి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— మిగిలిన ఓడరేవులతో పోల్చుకున్నప్పుడు, లోడింగ్ అన్‌లోడింగ్ మొదలైనవాటి విషయంలో ఉత్తమమైన ఓడరేవు కాకినాడ. ఇంతవరకు మాకు పోర్టు నుంచి యేమీ సమాచారం తెలియలేదు. గతంలో ఇంద్రసేనా రెడ్డిగారు బోట్ ఓనర్స్ సమస్య వచ్చిన సందర్భంలో చెప్పినప్పుడు, వసతులు కల్పిం

చాలని అన్నప్పుడు, వారు నా దగ్గిరకు వచ్చారు - సమస్య పరిష్కారం చేయడం జరిగింది. అలాంటి సమస్య వుంటే పరిష్కరించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నేను అడిగింది లేబర్ సమస్య కాదు. బయటి నుంచి వచ్చిన షిప్‌ను ఇక్కడ నుంచి కదలకూడదు అంటున్నారు - ఆ విషయం.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—దృష్టికి అది రాలేదు. లేబర్‌నుంచి గానీ ట్రేడర్స్ నుంచి గానీ కార్గో వోనర్సు నుంచి గానీ మాకు ఏమీ తెలియలేదు. సమాచారం వస్తే సత్వరం పరిష్కారం చేస్తాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— బడ్జెటులో కనీసం రు. 30 కోట్లు ఖర్చు పెట్టగలి గితే మూడు సంవత్సరాలలో ఆ డబ్బు వెనక్కు రాబట్టుకోవచ్చు. ప్లానింగ్ విధానం మార్చుకపోతే డెవలప్‌మెంట్ జరగదు. 40 లక్షల జనాభా వున్న జిల్లాలో కూడా బస్సులు లేవు. మారుమూల రోడ్లు లేవు. రోడ్లు, బస్సులు పెంచాలి.

Chairman :— The Transport Minister has left out one question. Where has the Department has fixed a target of Rs. Five lakhs, each checkpost is exceeding it by five times. But, there are in sunshine without any shelter. It is very important. There is no almirah. Can the Minister answer that?

2-00 p.m. శ్రీ నాయని నర్సింహారెడ్డి :— నేను చర్చలో పాల్గొన్నాను. నేను 10 కట్ మోషన్స్ యిచ్చినాను. ఒక దానికి జవాబు చెప్పలేదు. ఈనాడు విజయవాడలో ఉన్న చెక్‌పోస్ట్ యెందుకు కేన్సిల్ చేసినారు? దానికి జవాబు చెప్పలేదు. అదేవిధంగా గాంధీ ఘాట్‌లో ఒక సంగమం వుంది. దానిని ఆర్ అండ్ బి వారు డెవలప్ చేయాలని అన్నారు. కాని ఇంతవరకు డెవలప్ చేయలేదు. అది యీనాటిది కాదు. 1974 నుంచి చేయలేదు. ఈనాడు కాంట్రాక్టు లేబర్స్‌కు జాబ్ సెక్యూరిటీ లేదు. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి యీ కాంట్రాక్టు లేబర్స్‌ను ఎంగేజ్ చేస్తుంది. దానివల్ల వారికి యెంతో అన్యాయం జరుగుతోంది. దాని గురించి కూడా చెప్పలేదు. ఈ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి యీ చిన్న వెహికిల్స్ మెటడోర్స్ యేవైతే ఉన్నాయో దానిపైన పన్ను రద్దు చేయమని అడిగినాను. దానిని గురించి కూడా చెప్పలేదు.

శ్రీ డి. చినమల్లయ్య :— మంత్రులు సెలవు యిస్తూ యే రోడ్స్ పోయినాయో నా దృష్టికి తీసుకువస్తే దానిపైన వెంటనే తగు చర్య తీసుకుంటానని అన్నారు. నా నియోజకవర్గంలో కొత్తపల్లి నుండి ఉస్మానాబాద్‌కు పోయే రోడ్డును పి.డబ్ల్యు.డి. తీసి కోవాలని కోరినా కాని దానిని తీసికోలేదు. గోదావరి ఖని నుండి కరీంనగర్‌కు పోయే రోడ్డు పూర్తి దుస్థితిలో వుంది. ఆ రూట్‌లో ఒక వెహికిల్ వెడితే మరొక వెహికల్ పోవడానికి వీలులేదు. దీనిని వైడెన్ చేయడానికి తగు నిర్ణయం తీసుకోకపోతే లాభం

లేదు. కరీంనగర్ ప్రాపర్‌లో వున్నటువంటి ఆర్.టి.సి. బస్సు స్టాండు దగ్గర మోకాలు లోతు నీరు నిలిచే పరిస్థితి వుంది. దనిని గురించి చర్య కూడా తీసుకోవలసిన అవసరం వుంది. ఈ మూడింటికి సమాధానం యివ్వాలి.

శ్రీ సి. విఠల్‌రెడ్డి :— పెట్విన్స్ అన్ని రూట్స్ పైన విపరీతంగా నడుస్తున్నాయి. దీనివల్ల మన ఆర్.టి.సి. విపరీతంగా నష్టం వస్తున్నది. నా నియోజకవర్గంలో సుమారు 20 పెట్విన్స్ తిరుగుతున్నాయి. వాటిని పోలీసువారు కాని ఆర్.టి.సి. వారు కాని అదుపులో పెట్టలేకపోతున్నారు. దీనివల్ల ఆర్.టి.సికి చాలా నష్టం వస్తున్నది. దీనిని గురించి యే చర్య తీసికోబోతున్నారు.

చైర్మన్ :— అన్నింటికి మంత్రిగారు చెప్పినారు.

శ్రీ సి. విఠల్‌రెడ్డి :— ఈ పెట్విన్ గురించి యేమి చెప్పినారు? ఇది మన రాష్ట్ర సమస్య కదా?

Chairman :— You have to sit with me till the voting is over. Regarding cut motions, I request the Minister to instruct each Department to give reply to each Member. There are 130 cut motions, and if I take them separately, it takes more day.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఆన్ ది స్పాట్ అందరూ అడిగిన వారికి సమాధానం చెప్పించినారు. మేము అడిగిన వాటికి డిపార్టుమెంటు ద్వారా సమాధానం చెప్పిస్తే యెట్లా?

(ఇంటరప్షన్స్)

పేజీ 18లో 99 టు 106 ఆర్.టి.సి. సంబంధించినవి నా నియోజకవర్గంలో బస్సులు నడవడం లేదని, వి.ఎల్.టి. రూట్స్‌లో యింతకు పూర్వం నడిపిస్తున్న బస్సులు యిప్పుడు నడిపించడం లేదని కొల్లాపూర్ ప్రాపర్‌లో బస్సు స్టేషన్ నిర్మాణానికి సైట్ ఎక్వైర్ చేయడంలో పరిష్కారం చేయకుండా కన్‌స్ట్రక్షన్ టేకప్ చేయడం లేదని, యీ ఆర్‌టిసి వారు దిల్‌సుక్‌నగరు బస్సు డిపో నుంచి కొల్లాపూర్‌కు బస్సులు సక్రమంగా నడిపించడం లేదని స్పష్టంగా తెలిపినాను. దీనిని గురించి మంత్రిగారు సమాధానం యేమి చెబుతారు? తర్వాత పేజి 25లో 128 టు 129 సంబంధించి సిక్స్త్ ఫైవ్ యియర్ ప్లాన్‌లో లాస్ట్ యాన్యువల్ ప్లాన్ క్రింద యీ రోడ్డు శాంక్షన్ అయింది ప్లాన్‌లో ఇన్‌క్లూడ్ అయింది. దీనికి జిల్లాలోనే టాప్ ప్రయారిటీ యిచ్చి శాంక్షన్ చేసినాము. మార్చిలోగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రావలసి వుంది. రాలేదు. వనపర్తి టు కొల్లాపూర్ వయా పాన్‌కల్లా రోడ్డు ఇంప్రూవ్ చేయడానికి ఫస్ట్ ప్లాన్ స్కీమ్‌గా ట్రీట్ చేస్తూ బడ్జెటులో కూడా దీనికి డబ్బు ఎలాట్‌చేసి శాంక్షన్ చేసినారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రావలసి వుంది. రాలేదు. Each cut motion has to be discussed

As a member of the House I am entitled to ventilate my grievances. There is a specific provisions.

Chairman :— I am asking the Minister to give reply to the Members separately.

Sri K. Venkateswar Rao :—I am not satisfied. మాకు అన్యాయం జరిగిన విషయం వారి దృష్టికి తెచ్చినప్పుడు It is obligatory on his part to give a specific reply. యీ రోడ్డు విషయం యేమి చర్య తీసికోబోతున్నారు? ఈ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా యివ్వబోతున్నారా?

చైర్మన్ :— He will go through these cut motions. వాటిని డిపార్టు మెంట్‌కు పంపించి సభ్యులకు ఆన్సర్స్ తెప్పిస్తారు.

శ్రీ కె. జానారెడ్డి :— తమరు ఆదేశించినట్లుగా యీ కట్ మోషన్స్ ఎగ్జామిన్ చేసి అంతకు ముందు నేను వివరించినట్లు యీ పనులు చేపట్టడానికి పరిశీలిస్తాను.

Chairman :— Send replies to all the Members.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— కనీసం నేను అడిగింది....

Chairman :— I have directed the Minister to take action on all the cut motions.

శ్రీ కె. జానారెడ్డి :— కట్ మోషన్సు విషయములో అవి డిపార్టుమెంట్సుకు పంపి వాటి రిప్లయ్సు డైరెక్టుగా మెంబర్సుకు పంపించే యేర్పాటు చేస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— నేను మంత్రిగారిని వనపర్తి - కొలాహాపురం రోడ్డు గురించి అడిగాను. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయినది. దాని విషయంలో మంత్రిగారి దగ్గర నుంచి సమాధానం రాలేదు.

చైర్మెన్:—కట్ మోషన్సు విషయములో విడి విడిగా మంత్రిగారు సమాధానం యివ్వడం జరుగలేదు. మీ కట్ మోషన్సుకు డైరెక్టుగా మంత్రిగారు మీకు సమాధానం పంపుతారు.

Demand No. XI Transport Department Rs. 17,76,43,000/-

Chairman : The question is :

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

(a) For not providing sufficient number of buses to rural areas.

(b) For not running the APSRTC efficiently.

(c) For unnecessarily splitting the Corporation into various Corporations.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

మిర్యాలగూడ, నియోజకవర్గం కల్మలచెర్వు గ్రామానికి పక్కా రోడ్డు ఏర్పడినా, ప్రజలు అనేక సందర్భాల్లో విన్నవించుకున్నప్పటికి ప్రభుత్వము వారు ఈనాటి వరకు బస్సును ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

రాష్ట్రములో గత ప్రభుత్వాలు ఊరూరా ఇచ్చిన బస్సు నినాదాన్ని ప్రక్కకు నెట్టి ఉన్న బస్సులనే తగ్గించిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా హెడ్ క్వార్టర్‌కు హైదరాబాదు నుంచి ఎక్స్‌ప్రెస్ బస్సు నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా రాజోలి గ్రామానికి వయా రాయచూర్ ఎక్స్ రోడ్లు ద్వారా హైదరాబాదు నుండి ఎక్స్‌ప్రెస్ బస్సు నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకాలో అలంపూర్ పట్టణంలో శాంతి నగర్‌లో మరియు రాజోలిలో రాయచూరు ఎక్స్‌రోడ్డులో బస్సు స్టేషన్స్ నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకాలో నేషనల్ హై వే "7" మీద వున్న అన్ని బస్సు స్టాపులలో బస్సు షెల్టరు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్‌లో ఆర్.టి.సి. ప్రాంతీయ కార్యాలయాన్ని స్థాపించుట ప్రస్తావన లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

సత్తెనపల్లి టూ ఫిరంగిపురం బస్సు రూట్లలో రెండు బస్సులకు గాను ఒక్క బస్సునే త్రిప్పుతున్నందున నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Irregular movement of R.T.C. Buses from Mahaboobnagar to Kollapur - callous attitude of the R.T.C. Management to pay attention to the representatives of Public.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Irregular movement of R.T.C. Buses from Dilsukhnagar Bus Depot to Kollapur.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Failure of the R.T.C. Management to start R.T.C. Buses from Achampet to Kollapur via Lingal, Ambatpally, Yapatla.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Failure of the R.T.C. Management to restore buses on V.L.T. Routes in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Failure of the R.T.C Management to ply buses on the route from Wanaparthy to Kollapur via Toomkunta and Yemmenbetla.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Failure of the R.T.C. Management to start buses from Hyderabad to Kollapur via Gopalpet, Kemoddula, Singaipally, Turkadinne, Nagulpally, Menthireddipally, Yettaram, Singotam, inspite of pucca road.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Callous attitude of R.T.C. Management in paying attention to the request of Kollapur Samithi President and the concerned M.L.A. for plying buses on new routes. D.V.M. Mahaboobnagar has failed to move in the matter.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

Failure of the R.T.C. Management to acquire the site and take up construction of bus station at Kollapur.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

హైదరాబాదులో ముఖ్యముగా హార్వాన్ నియోజకవర్గములో బస్సులను తగినన్ని యేర్పాటు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధికల్పనకు నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి ఆటో డ్రైవర్స్‌లకు ఆటోలను బ్యాంకు ద్వారా అప్పులను ఇప్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 17,76,43,000/- for Transport Department by Rs. 100/-

1. ఖమ్మం జిల్లా మధిర నుంచి భీమవరం నడుస్తున్న ఆర్.టి.సి. బస్‌లను బాగా ట్రాఫిక్ వున్నప్పటికిని నిల్పివేసినందుకు నిరసనగా.

2. ఖమ్మం నుండి వల్లభి వరకు నడుస్తున్న ఆర్.టి.సి. బస్‌లను, ప్రయివేటు ఆపరేటర్స్‌ను ప్రోత్సహించుటకుగాను నిల్పివేసినందుకు నిరసనగా.

Demand No. XVI PUBLIC WORKS Rs. 45,77,66,000/-

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

(a) For not doing quality and durable work in constructing the Roads and Buildings.

(b) For not avoiding the middle man contractor in execute the works.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ నియోజక వర్గములో రాయచూరు రోడ్స్‌లో ఒక ట్రావెలర్సు బంగ్లా నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 45,77,66.000/- for Public Works by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ నియోజక వర్గములో శాంతినగర్; మానవ పాడు, ఇటిక్యాల, రాజోలి, బీచుపల్లి; కోదండపురము దగ్గర ట్రావెలర్సు బంగ్లా నిర్మాణము కానందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

పరకాల నియోజక వర్గములోని నార్లాపూరు గ్రామం వద్ద కాజ్ వే ను నిర్మాణ ప్రస్తావన లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

హైదరాబాదులోని చార్మినారు బస్సు డిపోను కట్టాలాబ్కు మార్చనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

Delay in taking up improvements on the road from Wanaparthy to Kollapur via Pangal.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

Failure to take up construction of bridge across Tellarallapally vagu on the road from Wanaparthy to Kollapur.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

హుస్నాబాదులో గెస్టు హౌస్ నిర్మాణం చేపట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 45,77,66,000/- for Public Works by Rs. 100/-

మల్లనూరులో గల గెస్టు హౌస్‌ను పూర్తి రిపేరు చేయనందుకు నిరసనగా.

Demand No. XLVII Minor Port Development Rs. 2,86,67,000/-

To reduce the allotment of Rs. 2,86,67,000/- for Minor Port Development by Rs. 100/-

For not giving adequate attention to improve the Port Development Schemes.

Demand No. XLVIII Road Development Rs. 136,95,11,000/-

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

(a) For not keeping roads in proper condition.

(b) For executing the works through department agencies instead of contractors.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

మిర్యాలగూడ నియోజక వర్గంలో ముఖ్యమైన రహదారి, రోడ్డు బాదలాపురం, బందము కలవారిగూడెం రోడ్డు బ్రిడ్జి, రాయినిగూడెం రోడ్డు, బ్రిడ్జీలను యింతవరకు చేపట్టక ప్రతి సంవత్సరము ప్రాణ నష్టాలు, వర్షాకాలంలో వారాల తరబడి రస్తా బందు కావటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

హుజూరునగరు తాలూకా, చేతవోలు నుండి కొండాపురం, మధ్యలో రోడ్డు బ్రిడ్జి లేక చాలా యిబ్బంది పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

పరకాల నియోజక వర్గములోని పరకాల నుండి బిట్వాల వరకు గల జడ్. పి. రోడ్డును పి.డబ్ల్యూ.డి. కి మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Department by Rs. 100/-

పరకాల నియోజక వర్గములోని రాఘవరెడ్డిపేట వద్ద కాజ్ వే నిర్మాణం లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

హైదరాబాదులో ఫతేనగర్ రైల్వే గేటును ఇంతవరకు ఓవర్ బ్రిడ్జిగా నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

హైదరాబాదులోని సనత్‌నగర్ రైల్వేగేటును ఇంతవరకు ఓవర్ బ్రిడ్జిగా నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

కృష్ణా జిల్లా, ఘంటసాల మండలం, ఎండకుదురు గ్రామం వద్ద అయినంపూడి డ్రైన్ మీద నిర్మిస్తున్న పక్కా వంతెన పని ఆపిన ఫలితంగా, ఆ గ్రామం మరియు చుట్టు ప్రక్క గ్రామాల్లోని పొలాలు డ్రైన్‌కు యేర్పడు గండ్ల ద్వారా పాడగుటయేగాక ఆర్థికంగా మరమ్మత్తులకై రైతులు పెచ్చించవలసిన విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఆపిన పనిని పునరుద్ధరించమని డిమాండ్ చేయుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

Failure of the Government to take up diversion road from Kollapur to Malachintapally as the original road has sum breeding Srisailam Project.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

Failure of the Government to accord administrative scheme for plan scheme ............ to improve the road from Wanaparthy to Kollapur via Pargat.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Department by Rs. 100/-

ముల్లనూరు నుండి వయా ఇందుర్తి కొహెడ వరకు రోడ్ రిపేరింగులో నిజాప్యం హుస్నాబాదు నుండి అక్కన్న ప్లాటు రోడ్ రిపేరు చేయుటలో విఫలత అక్కన్న ప్యాటు నుండి కుందెనవానిపల్లెకు రోడ్ వేయలేక పోయినందుకు జనగాను వాగ్రైపై పారువల్ల వాగ్రెపై వంతెనల నిర్మాణము చేయుటలో విఫలత చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 136,95,11,000/- for Road Development by Rs. 100/-

The roads in the city which are P.W.D. roads are badly neglected.

(Pause)

The cut motions were negatived.

The question is :

1. "That the Government be granted a sum not exceeding Rs. 17,76,43,000 under Demand No. XI- Transport Department."

2. "That the Government be granted a sum not exceeding Rs. 45,77,66,000 under Demand No. XVI - Public Works."

3. "That the Government be granted a sum not exceeding Rs. 136,95,11,000 under Demand No. XLVIII- Road Development."

4. "That the Government be granted a sum not exceeding Rs. 2,86,67,000 under Demand No. XLVII - Minor Port Development."

(Pause)

The motions were adopted and the Demands granted.

## DEMAND NO. XX — EDUCATION.

Minister for Education (Sri G. Muddu Krishnama Naidu) :— Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 578,59,30,500 under Demand No. XX - Education."

Chairman :— Motion moved.

The Members will now move their cut motions.

Demand No. XX. EDUCATION Rs. 578,59,30,500/-

Sri M. Baga Reddy : Sir, I beg to move :

Sri M. Adinarayana Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

(a) For not providing seats in Colleges & Uuiversities allot those who apply.

(b) For not constructing school buildings in Urban and Town Municipal areas.

Dr. R. Ravindra Nath Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూరు తాలూకా, శాంతినగరులో డిగ్రీ కాలేజీల యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/:

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూరు తాలూకా, మానవపాడు గ్రామంలో జూనియర్ కాలేజీ యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూరు తాలూకాలో ఇటిక్యాల మండల హెడ్ క్వార్టర్సులో యు.పి.యస్. నుంచి హైస్కూలుకు అప్‌గ్రేడేషను కానందుకు నిరసనగా.

Sri Baddam Bal Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములో పాలిటెక్నిక్ కాలేజ్‌ను జేవాబాగ్‌లో ఇంతవరకు ల్యాండ్ అక్వైర్ చేసి కట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్‌లో మునక్షింపురా హైస్కూలును జూనియరు కాలేజీగా ఇంతవరకు మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

పరకాల నియోజక వర్గములోని అనగా పరకాల డివిజన్‌లో డిగ్రీ కళాశాల ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Sri P. Venkata Pathi : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 578,59.30,500/- for Education by Rs. 100/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని ప్రభుత్వ జూనియరు కళాశాలకు భవనములు నిర్మించనందుకు నిరసనగా.

Sri K. Venkateswara Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

Failure of the Government to start new Primary Schools in school less centres of Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

Failure of the Government to open a Degree College in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

Failure of the Government to open an I.T.I. at Kollapur.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

Failure of the Government to fill up vacant posts of Lecturers in Junior College at Kollapur.

Sri Deshineni Chinamallaiah : Sir, I beg to move :
To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

అన్ని పాఠశాలలకు భవనములు సరిగా మరియు ప్రభుత్వ ఆదేశానుసారం 40 బాలురకు, ఒక ఉపాధ్యాయుడు వుండాలనే దాని క్రమం ఉపాధ్యాయులు సరిగా లేనందున, శాస్త్రీయ విద్యా విధానం రానందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

యం.యల్.ఏ. ల మరియు మంత్రుల మరియు రైతు, కూలీల బిడ్డలకు హైస్కూళ్ళలలో, కాలేజీలలో సీట్లు దొరకలేనటువంటి స్థితిని నిరసించుతూ నిరసనగా.

To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

హైస్కూలులో ఫర్నిచరు, సైన్సు పరికరాలు సరిగా లేనందున విద్యార్థినులకు మూత్రశాలలు నిర్మించలేనందులకు నిరసనగా.

Sri B. Venkateswara Rao : Sir, I beg to move :
To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

1985, FAPCTA తో గవర్నమెంటు చేసుకున్న అగ్రిమెంటును అమలు జరుపుటకు అవసరమైన జి.వో. లు జారీ చేయకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా.

Sri Ibrahim Masqati : Sir, I beg to move :
To reduce the allotment of Rs. 578,59,30,500/- for Education by Rs. 100/-

Despite the fact that Charminar Mandal Area is Backward educationally, this is not, identified for upliftment and no school buildings are being constructed.

Chairman :— Cut motions moved.

The House stand adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 2-13 p.m. till 8-30 a.m. on Tuesday, the 10th September, 1985).

— — —